ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

7-2-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 7, పేజీలు : 12 వెల : 6.50


మోడీ బడ్జెట్ పేదలపై నిశ్శబ్ద దాడి: సోనియా 9లో

ఇంధన రంగంలో భారత్ అవకాశాలు పుష్కలం: ప్రధాని

# భూ విలయం!



## టర్కీ, సిరియాలో 2000 మందిపైనే మృతి



టర్కీలో భూకంపం ధాటికి చీలిపోయిన రోడ్లు

- రెండు వేలు పైగా ఇళ్లు నేలమట్టం
- రిక్టర్ స్కేలుపై 7.8గా భూకంపం నమోదు
- ఏ క్షణంలో ఏ భవనం కూలుతుందోనని కాలి సత్తువ కొద్దీ పరిగెడుతున్న ప్రజలు
- వరుస భూకంపాలతో వణికిపోతున్న జనం

**అంకారా, ఫిబ్రవరి 6:** టర్కీతోపాటు సిరియాలో ప్రకృతి బీభత్సం సృష్టించింది. సోమవారం తెల్లవారుజామున భారీ భూకంపం సంభవించి పలు నగరాల్లో వందలాది భవనాలు కుప్పకూలాయి. ఈ విలయం కారణంగా రెండు దేశాల్లో ఇప్పటి వరకు కనీసం 2300 మంది మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. వరుసగా సంభవించిన భారీ ప్రకంపనలతో మరికొన్ని వేలమంది గాయపడ్డారు. స్థానిక కాలమానం ప్రకారం సోమవారం తెల్లవారుజామున 4.17 గంటలకు ఈ భూకంపం సంభవించింది. భూకంప లేఖినిపై దీని తీవ్రత 7.8గా నమోదైనట్లు యుఎస్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. టర్కీలోని గాజియాన్‌తెప్ ప్రాంతానికి 33 కిలోమీటర్ల దూరంలో 18 కిలోమీటర్లలోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు. భూకంపం సంభవించిన పావుగంట ≫2



భవనాలు కూలి క్షతగాత్రులైన ప్రజలు

మూడోరోజూ పార్లమెంటు వాయిదా

## అదానీ అంశంపై చర్చకు పట్టు 9లో

# పంట కాల్వగట్ల ఆధునీకరణ

### పర్యాటకులను ఆకర్షించేట్లుగా అభివృద్ధి

### విశాఖ, విజయవాడ నగరాల్లో కాల్వల సుందరీకరణ

### ఉమ్మడి గోదావరి, కృష్ణా, గుంటూరు, పులివెందుల, విశాఖలో కాలుష్యరహిత కెనాల్స్ : సిఎం జగన్



**విజయవాడ.ఫి బ్రవరి6,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని పంట కాల్వలన్నింటిని పూడికతీతలు, కరకట్టల అభివృద్ధి చేసేదిశలో ప్రభుత్వం చర్యలను చేపట్టింది. ఇదే సందర్భంలో ప్రతి కాల్వకట్టను విస్తరించి, వాటిపై బాటలను నిర్మించి ఉద్యానవనాలను అభివృద్ధిచేసే దిశలో చర్యలు తీసుకుంటుంది. కాల్వలపై నుంచి నడక దారులతో పాటు,ఆ సందర్భంలో ఆహ్లాదకర, ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. కాల్వలున్న నగరాలు, పట్టణాల్లో కరకట్టలతో పాటు,అవి పర్యాటక ఆకర్షితంగా ఉండాలని సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకున్నారు.కాలుష్య రహితంగా కాల్వలు ఉండటంతో పాటు,వాటి నీటిని శుద్ధికరించే దిశలో చర్యలు చేపట్టాలన్నారు. విద్యా సంస్థలను,ఆస్పత్రులను నాడు,నేడు కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి చేస్తున్నట్లుగానే కాల్వలను తీర్చిదిద్దాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు.ఇప్పటికే ఈ మేరకు రూపొందించిన కార్యచరణను సత్వరం అమలు చేయాలన్నారు. కాల్వల కాలుష్యంపై అధికారులకు ఖచ్చితమైన దృష్టిని అధికారులు పెట్టాలన్నారు. 10 వేల కిలో మీటర్లు గోదావరి డెల్టా పరిధిలోని కాలువలు,9800ల కృష్ణా డెల్టా పరిధిలోని కాలువలున్నాయన్నారు. ముందుగా 1344 కిలో మీటర్లు, 36 మేజరు కెనాల్స్‌లో పనులు చేపడతున్నట్లు అధికారులు సిఎంకు వివరించారు.కాల్వల సుందరీకరణ విషయంలో లైనింగ్ లేని చోట గ్రీనింగ్ చేయాలన్నారు. కాల్వల కట్టలపై సిమెంట్ కాంక్రీటును వినియోగించకుండా పాత్ వేలు రాళ్లతో ఏర్పాటు చేయాలన్నారు. అన్ని మున్సిపాలిటీలు ఈ కార్యక్రమంలో కాల్వకట్ల అభివృద్ధి, సుందరీకరణ భాగస్వామ్యం కావాలన్నారు. టాస్క్‌ఫోర్సు ఏర్పాటు చేసి ఇరిగేషన్, పొల్యూషన్ కంట్రోలు బోర్డు, పంచాయతీరాజ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఎన్‌జీవోలను భాగస్వామ్యం చేస్తూ కాల్వగట్ల ఆధునీకరణ జరుగాల్సి వుందన్నారు.ఒక్కో కాలువతో ఎంత మురికి నీరువస్తుంది.దాన్ని నివారించేందుకు ఎంత ఖర్చు అవుతుందన్నారు. ఎస్టీపీల నిర్మాణం వివరాలు, మెయిటెనెన్స్ వివరాలను అధికారులు నుంచి సిఎం జగన్ తెలుసుకున్నారు. ఔట్‌లెట్ పాయింట్లు వద్ద అకౌంటబులిటీ ఉండాలన్నారు. అందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు.ఎస్టీపీ ప్లాంటు నడిపేందుకు సొంత నిధులు సిద్ధం చేసుకోవాలన్నారు,సాలిడ్ వేస్ట్ మేనేజిమెంట్ వివరాలు,సుందరీకరణ ≫2

## 23న 'సుప్రీం'లో రాజధాని విచారణ

**విజయవాడ,ఫిబ్రవరి6,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి రాజధాని అమరావతిపై దాఖలైన పిటిషన్ల విచారణం అంశం సుప్రీం కోర్టులో సోమవారం ప్రస్తావనకు వచ్చింది. పిటిషన్లను త్వరగా విచారించాలని ఇప్పటికే ఏపీ ప్రభుత్వం తరపున సుప్రీం కోర్టు రిజిస్ట్రార్‌కు లేఖ పంపించారు. విచారణ ఈ నెల 7న జరుగుతుందనుకుంటున్న నేపథ్యంలో ప్రభుత్వ న్యాయవాది నిరంజన్‌రెడ్డి సుప్రీం కోర్టు ధర్మాసనం ఎదుట ఈ కేసును తొందరగా విచారించే అంశాన్ని ప్రస్తావించారు. దీనిపై అమరావతి ప్రాంత రైతులు, ఇతర ప్రతివాదుల న్యాయవాదులు ఈ కేసులో న్యాయస్థానం ఇచ్చిన నోటీసులు జనవరి27న అందినట్లు ధర్మాసనానికి తెలిపారు.ఆ రోజే తాము ఈ విషయాన్ని ప్రస్తావించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికి విచారణ జరుగనందున తమకు ఇప్పటి నుంచి రెండు వారాల సమయం ఇస్తే కౌంటర్ దాఖలు చేస్తామన్నారు. రైతుల తరపు న్యాయవాదులకే ఇతర ప్రతివాదుల తరపు న్యాయవాదులు సమర్థించారు. ఇరు పక్షాల ప్రస్తావించిన అంశాలపై చర్చించిన అనంతరం ఈ కేసు తదపరి విచారణను ఫిబ్రవరి 23కు వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ కె.ఎం జోసెఫ్,జస్టిస్ నాగరత్న ధర్మాసనం స్పష్టం చేసింది.ఆ లోపు ప్రతివాదులు కౌంటర్ దాఖలు చేయాలన్నారు. మరో వైపు ప్రభుత్వం కుడా ఆలోపుగా సమాధానం ఇవ్వాలని ఆదేశించింది.

ప్రభుత్వం కళ్లు తెరిపించడానికే

## 'యువగళం' పాదయాత్ర

### దళితులతో ముఖాముఖిలో లోకేష్



ఎస్సీ, ఎస్టీలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్న నారా లోకేష్

**చిత్తూరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** రాష్ట్రంలో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దళిత ద్రోహిగా పేరు ప్రఖ్యాతులు గడిస్తున్నారని జాతీయ తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు. చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణలో సోమవారం 11వ రోజు యువగళం పాదయాత్రలో భాగంగా జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ తెలుగుదేశం ఎస్సీ,ఎస్టీ నాయకులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సోషల్ ఇంజనీరింగ్ పేరిట మంత్రి వర్గంలో దళితులకు సముచిత స్థానం కల్పిస్తున్నామని చెప్తున్నారని, అయితే దళితులకు మంత్రి పదవులు ఇచ్చిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వారిని బహిరంగంగా అవమాన పరుస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో దళిత మహిళలపై అరాచకాలు జరుగుతున్నా హోమ్ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న తానేటి వనిత నోరు మెదపడం లేదని ఆరోపించారు.

అలాగే చిత్తూరు జిల్లా నుండి డిప్యూటీ సిఎంగా నారాయణస్వామిని ఎంపిక చేశారని అయితే ఆయనను సైతం బహిరంగ వేదికల్లోనే సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలు అవమానం చేసిన దృశ్యాలు కన్పిస్తుంటాయన్నారు. ఓ వేదికపై సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రక్కన కూర్చొని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతుంటే డిప్యూటీ సిఎం నారాయణస్వామి నిల్చుని వున్నారని ఇదేనా డిప్యూటీ సిఎంకు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చే మర్యాద అని ఆయన నిలదీశారు. తనపై, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలపై పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేస్తున్నారని తమపై ఒత్తిడి పెరదడంతో ఆ మేరకు కేసులు నమోదు చేస్తున్నామని పోలీసులే తమకు చెప్తున్నారన్నారు. పోలీసులకు సైతం టిఎ, డిఎ, మెడికల్ చెకప్ బిల్లులు ఇవ్వని పరిస్థితిలో ప్రభుత్వం వుండి వారితోవూడిగం చేసుకొంటుందని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రంలో 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓడిపోతే ≫2







భూకంపాలకు గురైన టర్కీ, సిరియాలోని పలు ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సిబ్బంది

# భూ విలయం!

≫ తర్వాత 6.7 తీవ్రతతో మరోసారి శక్తిమంతమైన ప్రకంపనలు చోటు చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఆ తర్వాత కూడా దాదాపు 20 సార్లు భూమి కంపించినట్లు తెలిపారు.
తెల్లవారుజామున ప్రజలంతా గాఢ నిద్రలో ఉన్న సమయంలో ఈ విలయం చోటు చేసుకోవడంతో మృతుల సంఖ్య భారీగా పెరుగుతోంది. ఇప్పటివరకు టర్కీలో 1500 మందికిపైగా మృతి చెందగా, మరో 8500 మందికి పైగా గాయపడినట్లు అధికారులు తెలిపారు. టర్కీలో కనీసం 3000 భవనాలు నేలమట్టమయ్యాయి. శిథిలాల కింద అనేక మంది చిక్కుకుపోయినట్లు తెలిపారు. ఇక సిరియాలోని ప్రభుత్వ అధీన ప్రాంతాలతోపాటు రెబెల్స్ అధీనంలో ఉన్న ప్రాంతాల్లో కలిపి మొత్తం 810 మరణాలు సంభవించినట్లు ఆ దేశ అధికారులు వెల్లడించారు. మరికొన్ని వందలమంది గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నది.
టర్కీలోని మొత్తం 10 ప్రావిన్సుల్లో భూకంపం విలయం సృష్టించింది. మలత్యా, ఉర్ఫా, ఒస్మానియో, దియర్‌బకీర్ ప్రాంతాల్లో భూకంప ప్రభావం అధికంగా ఉంది. సిరియాలోని అలెప్పో, హామా,లటాకియాలో అనేక భవనాలు నేలమట్టమయ్యాయి. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇళ్లు నేలమట్టమైన ఫోటోలు భూకంప తీవ్రతను తెలియచేస్తున్నాయి. టర్కీలోని దియర్‌బకీర్ ప్రాంతంలో ఓ భవనం పేకమేడలా కుప్పకూలిన దృశ్యాలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక హతయ్ ప్రాంతంలో భూకంప తీవ్రతకు సహజవాయువు గ్యాస్ పైప్‌లైన్ పేలడంతో భారీగా మంటలు చెలరేగాయి. టర్కీలో తరచూ భూకంపాలు సంభవిస్తుంటాయి. 2020 జనవరిలో ఎలాజిగ్ ప్రాంతంలో 6.8 తీవ్రతతో భూకంపం సంభవించి 40 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. అదే యేడాది అక్టోబరులో 7.0 తీవ్రతతో సంభవించిన భూకంప విలయంలో 114 మంది మృత్యువాత పడ్డారు. ఇక 1999లో టర్కీ చరిత్రలోనే అత్యంత భీకర ప్రకృతి భీభత్సాన్ని చవిచూసింది. ఆ యేడాది 7.4 తీవ్రతతో భూకంపం సంభవించి 17వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.

**ప్రధాని మోదీ దిగ్భ్రాంతి..**

భూకంప విలయంపై భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విపత్కరపరిస్థితుల్లో ఆయాదేశాలకు అండగా ఉంటామని తెలిపారు. ఆ దేశాలకు అవసరమైన సాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతితెలిపిన మోదీ, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. అటు భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ కూడా విచారం వ్యక్తం చేశారు.

## అఫిడవిట్ సమర్పించాలని
# భారతీ సిమెంట్సుకు 'సుప్రీం' ఆదేశం

**విజయవాడ,ఫిబ్రవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీ సిమెంట్ ఆస్తులను అటాచ్‌మెంట్ వ్యవహారంపై భారత అత్యున్నత న్యాయ స్థానంలో సోమవారం విచారణ జరిగింది. బ్యాంకు గ్యారెంటీలు, ఎఫ్‌డీ విడుదల విషయంలో భారతీయ సిమెంట్స్ అనుకూలంగా తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును నిలిపివేయాలంటూ ఈడీ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ రామ సుబ్రమణ్యం, జస్టిస్ పంకజ్ మిట్టల్ నేతృత్వంలోని ధర్మాసనం అఫిడవిట్ దాఖలు చేయాల్సిందిగా భారతీ సిమెంట్స్‌ను ఆదేశించింది. దాని తరువాతనే తదుపరి విచారణ చేపడతామని స్పష్టం చేసింది.
భారతీ సిమెంట్స్ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. బ్యాంకు గారెంటీ తీసుకుని ఆస్తులు,ఎఫ్‌డీలను విడుదల చేయాలని హైకోర్టు తీర్పునిచ్చిందని ధర్మాసనం దృష్టికి తీసుకుని వెళ్లారు బ్యాంకు గ్యారెంటీ తీసుకుని ఆస్తులు,ఎఫ్‌డీలను విడుదల చేయాలని హైకోర్టు తీర్పు నిచ్చిందని తెలిపారు. బ్యాంకు హామీ తీసుకున్న తరువాత కూడా రూ.150 కోట్ల విలువైన ఎఫ్‌డీలను ఈడీ జప్తు చేసుకుందని కోర్టుకు వివరించారు.ఎఫ్‌డీలను జప్తు చేసుకోవడాన్ని ఈడీ తరఫు వాదించిన అదనపు సొలిసిటర్ జనరల్ సంజయ్ జైన్ కోర్టుకు తెలిపారు.
దీనిపై సమగ్ర అఫిడవిట్‌ను భారతీ సిమెంట్స్ ఇవ్వాలని భారతీ సిమెంట్సును సుప్రీం కోర్టు ఆదేశించింది.
ప్రతివాదిగా ఉన్న భారతీ సిమెంట్స్ అఫిడవిట్‌ను సమర్పించిన తరువాతే తదుపరి విచారణ చేపడతామని ధర్మాసనం స్పష్టం చేసింది.



జాతీయ క్రీడా కారిణి ఆశా మాలవ్యతో సిఎం జగన్

# జాతీయ క్రీడా కారిణి ఆశా మాలవ్యకు సిఎం జగన్ రూ.10లక్షల నగదు ప్రోత్సాహం

**విజయవాడ,ఫిబ్రవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ క్రీడాకారిణి, పర్వతారోహకురాలు ఆశా మాలవ్యను సిఎం జగన్ సోమవారం కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమెను సిఎం జగన్మోహనరెడ్డి ఘనంగా సన్మానించారు.ఆమెకు రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.10లక్షల నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు.మహిళా భద్రత,సాధికారత జాతీయ సమగ్రత,పర్యావరణ పరిరక్షణ.సాంస్కృతి,చారిత్రక అవగాహన కోసం ఆశా మాలవ్య తన స్వరాష్ట్రం మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గఢ్‌జిల్లాలోని నతారామ్ గ్రామం నుంచి సైకిల్‌పై దేశ పర్యటన ప్రారంభించారు, ఈ పర్యటనలో ఆమె లక్ష్యం 26 రాష్ట్రాల్లోని 25వేల కిలో మీటర్లు,అందులో భాగంగా ఇప్పటికి ఏపీతో సహా 8 రాష్ట్రాల్లో 8,555 కిలో మీటర్లు సైకిల్ పర్యటన పూర్తి చేశారు.ఈ పర్యటనలో భాగంగా సిఎం జగన్‌ను ఆశా మాలవ్య కలుసుకున్నారు.ఆమె పర్వతారోహకురాలిగా సాధించిన విజయాలు గురించి వివరించారు.దేశ వ్యాప్తంగా మహిళల్లో భద్రతా భావం, సాధికారత, సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా మహిళల్లో ఆత్మ నిబ్బరమును కల్పించేందుకు సైకిల్ యాత్రను నిర్వహిస్తున్నట్లు సిఎం జగన్కు వివరించారు. జగన్ ఆమెను మాటలు విని ఆనంద పడ్డారు. యువతలు, విద్యార్థినీలు ధైర్యంగా ముందుకు సాగాలన్నారు.రాష్ట్రంలో యువతుల్లో నిర్భయతను కలిగించేందుకు తీసుకుని వచ్చిన కార్యక్రమాలను వివరించారు. దిశ చట్టాల గురించి వివరించారు. వీటిపై ఆశా తన సైకిల్ యాత్రలో ఈ విషయాలను వివరించాలని కోరారు.తమ రాష్ట్రానికి చెందిన పీవి సింధుతో సహా అనేక మంది యువతులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని తెలిపారు. వారికి తమ ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.సదాశయంతో ముందు సాగే క్రీడాకారిణులకు సహకారం అందిస్తామన్నారు. ఆమె లక్ష్యం నేరవేరాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. సిఎంకు ఆశామాలవ్య ధన్యవాదాలు తెలిపారు.

# జగన్ ప్రభుత్వం కంటే బిజెపి సంక్షేమ పథకాలు ఎక్కువ: సోము వీర్రాజు



సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సోము వీర్రాజు

**ఆదోనిటౌన్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** జగన్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు కంటే దేశంలో బిజెపి ప్రభుత్వం ఎక్కువ సంక్షేమ పథకాలు చేపడుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం అసెంబ్లీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి విచ్చేసిన ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగన్ ప్రభుత్వంలో నవరత్నాలు అందజేసినట్లే అందించి తొలగించే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. బిజెపి ప్రభుత్వం మాత్రం ప్రజలకు ఎక్కువగా సంక్షేమ పథకాలు అందిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పరిస్థితులు క్షీణించి పోయాయన్నారు. అందులో భాగంగా ఉద్యోగులకు జీతాలు తదితర వాటిని సక్రమంగా ఇవ్వడంలేదన్నారు. కర్నూలు జిల్లాలో బిజెపి ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేస్తోందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో విశాఖపట్నం, నెల్లూరు, కర్నూలు ఈ మూడు ప్రాంతాల్లో బిజెపి కైవశం చేసుకుంటుందన్నారు. బిజెపి తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాఘవేంద్రను ఎంపిక చేసినట్లు, ప్రస్తుతం ఆదోని, ఆలూరులో ఇంటింటికి వెళ్లి బీజేపీ చేస్తున్న అభివృద్ధి పథకాలను వివరించి బీజేపీకి ఓటు వేయాలని కోరడం జరిగిందన్నారు. మంగళవారం పత్తికొండ, ఎమ్మిగనూరు, 8, 9వ తేదీన నంద్యాలకు వెళ్తున్నట్లు తెలిపారు. పట్టణంలో జగనన్న కాలనీల్లో ఇల్లు కట్టుకోవడానికి బీజేపీ ప్రభుత్వం రూ.1.80 లక్షలు ఇస్తోందన్నారు. భూమి విషయంలో పట్టణంలో ఒక ఎకరా రూ.6 లక్షలు ఉండేదానిని రూ.30 లక్షలకు తీసుకున్నట్లు దోపిడీ చేశారని ఆరోపించారు.

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:06/02/23

DAY - SINGAM SERIES Dr No:173
1st Prize Rs.100000/- 348462
2nd Prize Rs.7000/- 63082
3rd Prize Rs.3500/-
01283 28568 38177 42409 56778
58364 75459 87009 87428 87511
4th Prize Rs.200/-
1954 2530 2768 3388 3422 4134 5389
5906 6380 8204
5th Prize Rs.100/-
0096 0409 1068 3962 4103 5481 6043
9213 9595 9738
6th Prize Rs.50/-
0043 1216 2575 3921 5155 7068 9559
0048 1253 2946 4336 5179 7192 9600
0345 1407 2971 4390 5332 7251 9662
0438 1428 2990 4412 5360 7282 9770
0507 1528 3064 4437 5373 8142 9810
0572 1681 3120 4488 5511 8202 9852
0663 1950 3139 4524 5618 8291 9865
0813 1967 3141 4564 5778 8506 9885
0898 1993 3272 4606 5996 8737 9930
0972 2020 3582 4806 6254 8812 9969
0987 2299 3641 4924 6419 9010
1018 2372 3671 4934 6429 9039
1056 2386 3678 4999 6668 9053
1124 2506 3800 5003 6828 9084
1146 2547 3855 5146 6888 9347

DAY - KUIL SERIES Dr No:173
1st Prize Rs.100000/- 826249
2nd Prize Rs.7000/- 73427
3rd Prize Rs.3500/-
13438 24064 54205 54429 59201
61433 69128 77214 91314 98016
4th Prize Rs.200/-
0111 0462 1074 1958 2317 5441 5668
5986 6150 8399
5th Prize Rs.100/-
0755 2134 2363 2453 3302 4490 7050
7397 9378 9582
6th Prize Rs.50/-
0015 1465 2991 4592 6009 7768 9035
0163 1623 3027 4768 6069 7865 9075
0236 1657 3294 5073 6122 8119 9275
0386 1992 3305 5153 6176 8225 9330
0410 2157 3372 5187 6359 8246 9597
0739 2292 3463 5248 6401 8263 9750
0747 2407 3654 5255 6435 8315 9760
1069 2442 3662 5285 6507 8355 9796
1071 2594 3720 5326 6650 8367 9836
1091 2639 3762 5349 6860 8397 9944
1248 2780 3768 5446 6884 8498
1272 2785 3899 5455 6935 8600
1300 2822 4097 5579 6969 8752
1332 2832 4534 5726 7003 8945
1364 2891 4554 5967 7718 9018

### ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:06/02/23

DAY - ROSA SERIES Dr No:173
1st Prize Rs.100000/- 269126
2nd Prize Rs.7000/- 96629
3rd Prize Rs.3500/-
03936 05133 08456 28196 31822
50359 59027 75376 85647 93822
4th Prize Rs.200/-
2106 3346 4320 5377 6118 6129 6210
6610 7036 9916
5th Prize Rs.100/-
1880 1981 2334 2441 3451 3584 5589
6260 8877 9151
6th Prize Rs.50/-
0089 1559 3010 5224 6614 8167 9123
0128 1578 3199 5228 6670 8259 9159
0332 1615 3271 5260 6765 8268 9196
0343 1657 3358 5300 6834 8394 9201
0438 1673 3576 5359 7262 8403 9293
0468 1800 3688 5390 7306 8405 9544
0622 2199 3923 5437 7388 8485 9568
0654 2219 4167 5503 7596 8498 9718
0748 2434 4365 5602 7668 8503 9912
0925 2459 4466 5837 7857 8622 9919
1110 2471 4547 5985 7878 8628
1164 2531 4937 6016 7952 8756
1274 2614 4992 6343 7999 8763
1493 2872 5021 6427 8075 8780
1533 2987 5122 6489 8097 8843

DAY - DEAR SERIES Dr No:173
1st Prize Rs.100000/- 472975
2nd Prize Rs.7000/- 48395
3rd Prize Rs.3500/-
02065 18235 21841 29354 48777
57299 59487 61000 68657 86937
4th Prize Rs.200/-
1216 2295 3409 5386 5741 7461 7543
8236 8289 9241
5th Prize Rs.100/-
0015 0491 1360 1612 3419 5573 6469
8209 9554 9667
6th Prize Rs.50/-
0006 1796 3251 5235 6383 7529 8789
0045 1845 3345 5287 6472 7587 8926
0101 2057 3422 5351 6479 7691 9012
0237 2072 3620 5391 6510 7761 9019
0472 2123 3836 5438 6628 7785 9139
0647 2166 3862 5646 6662 7879 9493
0721 2429 3905 5707 6748 8239 9595
1065 2447 4070 5853 6767 8280 9669
1156 2555 4113 5862 6836 8343 9747
1316 2723 4124 5864 7067 8389 9845
1371 2816 4197 6051 7225 8464
1482 2997 4213 6099 7281 8489
1621 3123 4433 6231 7313 8496
1663 3124 4630 6307 7330 8546
1752 3214 4753 6351 7359 8728

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:06/02/23

DAY - THANGAM SERIES Dr No:173
1st Prize Rs.100000/- 693764
2nd Prize Rs.7000/- 94516
3rd Prize Rs.3500/-
14274 30548 31668 50535 51323
67347 71418 89259 97427 97706
4th Prize Rs.200/-
0703 1731 2495 3583 4344 4446 7228
7575 8923 9788
5th Prize Rs.100/-
0077 1234 4564 4909 5286 6563 8021
8149 8211 8414
6th Prize Rs.50/-
0037 1923 3029 4641 5747 7159 8722
0188 1924 3077 4683 5763 7198 8818
0252 2011 3100 4855 5783 7280 8894
0294 2019 3228 4934 5914 7310 8896
0297 2121 3244 4967 5985 7369 8975
0375 2182 3720 4974 6012 7382 9500
0569 2297 3786 4986 6093 7406 9514
0605 2526 3891 5155 6235 7443 9723
0694 2584 4018 5567 6249 7606 9727
1140 2709 4188 5572 6378 7823 9918
1199 2723 4254 5597 6472 7883
1241 2726 4377 5626 6544 8090
1348 2810 4386 5673 6566 8249
1519 2855 4561 5691 6668 8453
1528 2889 4569 5701 6918 8512

DAY - VAIRAM SERIES Dr No:32
1st Prize Rs.50000/- 571638
2nd Prize Rs.7000/- 10746
3rd Prize Rs.3500/-
00619 29449 37154 48654 51867
52333 60734 63862 68424 84607
4th Prize Rs.200/-
1917 2036 2943 4973 5532 6179 7333
8356 8701 9988
5th Prize Rs.100/-
0673 0785 1398 2366 3938 4164 4824
4907 5318 7561
6th Prize Rs.50/-
0057 1687 3026 4644 6061 7459 9080
0081 1700 3071 4705 6086 7657 9140
0086 1828 3085 4763 6096 7663 9311
0157 1883 3295 4783 6185 7785 9451
0325 1936 3311 4835 6339 7807 9500
0381 1987 3315 4848 6363 7873 9509
0396 2051 3386 4865 6474 7876 9627
0468 2096 3393 4880 6504 7894 9628
0659 2208 3455 5229 6541 7956 9852
0789 2279 3639 5252 6614 8003 9900
0883 2420 3869 5330 6648 8148
1087 2486 4076 5605 6957 8239
1120 2487 4180 5779 7069 8550
1219 2632 4407 5900 7110 8680
1572 2777 4478 6023 7278 8960

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:06/02/23

DAY - NALLANERAM SERIES Dr No:173
1st Prize Rs.50000/- 384360
2nd Prize Rs.7000/- 80745
3rd Prize Rs.3500/-
05415 27608 31833 60759 61334
66061 83262 86479 92789 92877
4th Prize Rs.200/-
0451 0465 2407 2702 3199 3672 4432
5266 7752 9045
5th Prize Rs.100/-
0123 0532 1039 3125 4730 6119 6728
7250 8247 8379
6th Prize Rs.50/-
0245 2055 3416 4347 6126 7792 9195
0456 2345 3515 4460 6220 7808 9231
0495 2507 3521 4786 6964 7886 9284
0504 2526 3579 4807 6995 7998 9342
0537 2561 3593 4855 7122 8114 9458
0622 2653 3651 4860 7158 8125 9653
0828 2692 3657 4994 7317 8148 9692
0875 2849 3699 5148 7396 8234 9979
0889 2976 3702 5483 7485 8444 9982
0949 2985 3726 5520 7522 8477 9990
0974 3006 3828 5688 7531 8505
1000 3074 3920 5691 7615 8659
1354 3097 4046 5959 7650 9015
1392 3126 4110 6024 7766 9051
2013 3338 4125 6103 7787 9132

DAY - MANI SERIES Dr No:32
1st Prize Rs.50000/- 591875
2nd Prize Rs.7000/- 45965
3rd Prize Rs.3500/-
02281 13843 17317 26885 29679
30271 31299 51223 58674 89445
4th Prize Rs.200/-
0076 0603 0855 0914 2019 3026 5154
8180 8295 8961
5th Prize Rs.100/-
1571 1799 2337 2779 3572 3821 3883
4307 6230 9313
6th Prize Rs.50/-
0026 1526 2810 4550 5786 7104 9105
0111 1543 2832 4562 5820 7112 9135
0178 1617 2875 4669 5849 7149 9140
0353 1822 2938 4696 5853 7150 9187
0426 1965 3040 4795 5891 7298 9193
0575 2011 3304 4807 6137 7623 9392
0648 2204 3453 4878 6245 7741 9632
0718 2301 3621 5048 6256 7849 9649
0751 2354 3702 5340 6577 8105 9657
0917 2366 3733 5371 6618 8262 9967
0962 2466 4079 5467 6622 8303
0990 2472 4169 5572 6744 8890
1162 2489 4335 5625 6843 8932
1178 2534 4392 5691 6929 8940
1415 2583 4456 5716 6957 8974

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:06/02/23

DAY - KUMARAN SERIES Dr No:173
1st Prize Rs.50000/- 833714
2nd Prize Rs.7000/- 24991
3rd Prize Rs.3500/-
02479 09265 21857 36772 42084
43445 50731 58932 78560 88561
4th Prize Rs.200/-
1363 2525 3037 4211 5433 5692 5879
6482 8214 8260
5th Prize Rs.100/-
0805 3186 4105 4730 4962 6008 7307
9790 9797 9859
6th Prize Rs.50/-
0226 2669 4129 5682 6407 7481 8974
0304 2680 4265 5744 6430 7710 9037
0590 2692 4328 5863 6490 7731 9221
0779 2919 4413 5886 6633 7792 9329
0850 3159 4419 5937 6667 7871 9618
1492 3216 4556 5939 6686 7938 9717
1597 3282 4667 5997 6816 8269 9752
1599 3371 4714 6065 6824 8288 9926
1885 3503 4856 6107 6878 8404 9934
2022 3587 4921 6150 6983 8512 9986
2113 3709 5014 6174 7060 8632
2208 3720 5184 6226 7121 8653
2333 3864 5378 6305 7268 8665
2516 3867 5609 6336 7420 8742
2640 3954 5660 6359 7428 8753

DAY - VISHNU SERIES Dr No:173
1st Prize Rs.50000/- 732609
2nd Prize Rs.7000/- 43201
3rd Prize Rs.3500/-
10927 19348 29658 34152 59383
68915 79573 82100 93783 97361
4th Prize Rs.200/-
0551 1960 2106 3187 4356 5753 5846
7337 7687 9335
5th Prize Rs.100/-
1732 1835 2666 3113 3934 5451 5567
6853 8190 8230
6th Prize Rs.50/-
0047 1431 3272 4725 6575 7365 9366
0111 1563 3296 4850 6583 7643 9406
0145 1589 3298 4956 6643 7784 9533
0209 1621 3486 5008 6811 8066 9581
0236 1915 3511 5029 6858 8505 9698
0269 2163 3530 5249 6903 8525 9722
0274 2185 3676 5398 7064 8584 9788
0281 2244 3729 5445 7085 8693 9813
0662 2288 3869 5491 7089 8764 9816
0678 2369 4091 5773 7158 8771 9918
0789 2474 4168 5962 7177 8948
0922 2525 4328 5990 7208 8949
0940 2915 4406 6223 7242 8962
0976 2970 4475 6299 7319 8970
1239 3148 4545 6532 7330 9045

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:06/02/23

DAY - SWARNALAXMI SERIES Dr No:173
1st Prize Rs.50000/- 347812
2nd Prize Rs.7000/- 69412
3rd Prize Rs.3500/-
14114 25236 36438 47313 58536
69630 71137 71730 82917 93927
4th Prize Rs.200/-
0316 0700 0788 2454 3586 6173 6250
8760 9111 9233
5th Prize Rs.100/-
0030 0798 1108 1198 2231 3068 4043
5505 5942 9735
6th Prize Rs.50/-
0089 1677 3342 5175 6287 7622 9345
0126 1973 3421 5736 6646 7671 9453
0230 1988 3466 5792 6674 7686 9476
0268 2124 3481 5840 6756 7743 9539
0344 2161 3492 5845 6915 7841 9617
0415 2162 3498 5937 6946 8091 9657
0506 2277 3611 5955 7008 8134 9727
0670 2407 3949 6003 7143 8253 9775
0838 2550 3985 6018 7153 8633 9821
0983 2613 4443 6029 7226 8929 9887
0987 2640 4610 6038 7359 9096
1022 2665 4741 6103 7383 9105
1025 3021 4913 6109 7422 9181
1082 3100 4914 6159 7455 9267
1259 3193 5071 6241 7599 9333

DAY - LION SERIES Dr No:32
1st Prize Rs.50000/- 513943
2nd Prize Rs.7000/- 68826
3rd Prize Rs.3500/-
13719 24684 35527 46141 57160
68468 79535 79723 81577 92340
4th Prize Rs.200/-
0122 2986 3370 4290 4531 5432 6968
6979 7334 8087
5th Prize Rs.100/-
2272 2706 5824 6220 6500 6548 7130
7279 9104 9179
6th Prize Rs.50/-
0071 1644 2886 4543 6211 7798 8863
0104 1846 2974 4784 6320 7944 9325
0117 1908 3013 4906 6370 7957 9403
0273 1962 3087 4936 6411 8243 9431
0387 2003 3145 5020 6475 8291 9472
0433 2128 3378 5087 6502 8380 9598
0437 2136 3592 5145 6743 8442 9662
0526 2150 3650 5223 6770 8461 9851
0847 2345 3732 5266 6865 8469 9923
0926 2419 3870 5597 6929 8488 9937
1047 2432 3886 5920 6983 8501
1123 2474 3931 5952 7173 8581
1156 2671 3977 6042 7249 8699
1470 2773 4087 6131 7305 8711
1637 2825 4466 6176 7495 8755

# 'యువగళం' పాదయాత్ర

≫ దని, రాష్ట్రం ఓడిపోయిందని ఆయన వాఖ్యానించారు. యువగళం పాదయాత్రలో మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు ఫోటోను ఇచ్చిన తనతో షేక్‌హ్యాండ్ తీసుకొన్న ఓ ఆర్టీసీ డ్రైవర్‌ను ప్రభుత్వం విధుల నుండి అప్పటి కప్పుడే తొలగించిందని ఆరోపించారు. దళితులపై దాడులు జరుగుతున్నప్పటికీ హోమ్ మంత్రి తానేటి వనిత నోరుమెదపడం లేదన్నారు. నారా లోకేష్ పాదయాత్ర చేస్తే తమకు భయం లేదని చెప్పిన ఆమె మరుసటి రోజే తమపై రెండవ కేసు నమోదు చేశారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రశ్నిస్తే పోలీసులు ఎంత మందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేస్తారో చూద్దామని ఆయన సవాల్ విసిరారు. దళితుల ముఖాముఖి కార్య క్రమంలో ఓ దళిత మహిళ మాట్లాడుతూ తనకు ఈ ప్రభుత్వం వస్తున్న పెన్షన్‌ను నిలుపుదల చేసిందని పెన్షన్ పునరుద్దరణ కోసం అధికార పార్టీ నాయకులు, అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా ఫలితం లేదని ఫిర్యాదు చేశారు. తనకు వెయ్యి అడుగుల ఇంటి స్థలంవుందని చెప్పి పెన్షన్‌ను నిలుపదల చేశారని, తనకు వెయ్యి అడుగుల స్థలం వుంటే ఎందుకు పెన్షన్ కోసం కాళ్ల అరిగేలా తిరుగుతానని, తనపై ఎవరు కరుణించడం లేదని ఆమె వాపోయింది. దీనిపై నారా లోకేష్ స్పందిస్తూ రాష్ట్రంలో ఈ ప్రభుత్వం 6 లక్షల పెన్షన్లను కుంటి సాకులు చెప్పి నిలుపుదల చేసిందన్నారు. పెన్షన్ మొత్తంను 3 వేల రూపాయలకు పెంచుతామని చెప్పిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇప్పటి వరకు ఆ పని చేయలేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వం అధికారులకు టార్గెట్‌లు ఫిక్స్‌చేసి ఒక ఏడాదిలో 6లక్షల పెన్షన్లను నిలుపుదల చేసేలా చేయాలని ఆదేశించడంతో అధికారులు ఆ మేరకు కుంటి సాకులు చెప్పి అర్హులైన వారి పెన్షన్లను సైతం తొలగిస్తున్నారన్నారు.
గుడిపాల మండల దేశం ఎస్సీ నాయకుడు మాట్లాడుతూ దళితులకు ఈ ప్రభుత్వంలో ఎలాంటి ఆర్థిక ప్రయోజనం అందడం లేదని ఫిర్యాదు చేశారు. తెలుగుదేశం ప్రభుత్వంలో దళితులకు సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తే వారికి ఆర్థిక అండ లభించేదని ప్రస్తుత ప్రభుత్వంలో సబ్సిడీ రుణాల పేరునే దళితులు మరచిపోయారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులకు చెందాల్సిన 32 వేల కోట్ల రూపాయల నిధులను ప్రక్కదారి మళ్ళించిందని ఆయన ఆరోపించారు. ఈ ముఖా ముఖి కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పులివర్తినాని, ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, మాజీ మేయర్ కఠారి హేమలత, జిల్లా దేశం ఉపాధ్యక్షుడు కాజూరు బాలాజీ, తెలుగు యువత నాయకులు వసంత్‌కుమార్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సప్తగిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పంట కాల్వగట్ల ఆధునీకరణ

≫ కయ్యే వ్యయం తదితరంశాలపై సిఎం జగన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్, మెయింటైనెన్స్‌పై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. 18 మున్సిపాలిటీల్లో, కార్పొరేషన్‌ల పరిధిలో కార్య క్రమం చేపట్టాలన్నారు. ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు నాలుగు ఉమ్మడి జిల్లాలతో పాటుగా, పులివెందుల, విశాఖపట్టణంలను కాలుష్యరహిత కాల్వల అభివృద్ధి పరిధిలో చేర్చాలన్నారు. సెల్ఫ్ సస్టైయినబిలిటీ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.కాలవ కట్టలనుఆధునీకరించే సందర్భంలో వాటిపై తాత్కలిక నిర్మాణాల్లో నివాశముంటున్న వారికి ప్రత్యామ్నయ స్థలాలు కేటాయించాలన్నారు. అంతేకాకుండా వారు ఇళ్లు కట్టుకోవడానికి వీలు కల్పించాలన్నారు.ఇళ్లను ఖాళీ చేయించి కాల్వగట్ల ఆక్రమితులకు ప్రత్యామ్నయ స్థలాలు నివాసయోగ్యంగా ఉండాలన్నారు.వారికి ఇళ్ల నిర్మాణం జరిగి అక్కడకు వెళ్లేంతవరకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు ఎస్టీపీలు ఎక్కడ పనిచేయకపోయినా తెలుసుకునే విధంగా కంట్రోలు రూమ్ ఉండాలన్నారు. అవసరమైతే కాలువల మెయింటెనెన్స్ డివిజన్ ఏర్పాటుచేసి వాటికి అవసరమైన విద్యార్థులకు తగిన శిక్షణను ఇవ్వాలన్నారు. ఎక్కడ ప్లాంటు ఫెయిల్ అయినా వెంటనే తెలిసే విధంగా చర్యలుండాలన్నారు. జిల్లా ఉన్నతాధికారులను కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలన్నారు, కృష్ణాజిల్లాలో రైవస్ కెనాల్, గుంటూరు జిల్లాలో వెస్ట్రన్ కెనాల్, పశ్చిమ గోదావరి జిల్లాలో ఏలూరు కెనాల్, తూర్పుగోదావరి జిల్లాలో జీఈ మెయిన్ కెనాల్, పులివెందుల, విశాఖపట్టణం పైలెట్ ప్రాజెక్ట్‌లుగా చేయాలన్నారు. ఈ కార్యక్రమాలన్ని నాడు,నేడు కార్యక్రమాల పరిధిలో నిర్వహిస్తున్నందున ప్రస్తుత స్థితిలో ఫోటోలు తీయాలన్నారు. కాల్వలపై పారు క్లు,పార్కింగ్ నిర్మాణానికి ముందుకు వచ్చే దాతల పేర్లలతో వాటిని ఏర్పాటు చేయాలన్నారు.మిషన్ కార్యక్రమాలను ముఖ్యమంత్రి కార్యాల అధికారి ఒకరు నిరంతరం పర్యవేక్షిస్తారన్నారు.అవసరాన్ని బట్టి ఈ అధికారి కావాల్సిన సహకారం అందజేస్తారన్నారున.సాలిడ్ వేస్ట్ కలెక్షన్, డిస్పోజల్‌పై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు,ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై ఇందుకు అవసరమైన కార్య చరణ ప్రణాళికను అధికారులు రూపొందించాల న్నారు. జకాల్వలను ఆధునీకరించడం వలన ఆయా ప్రాంతాలు ఆకర్షణీయంగా మారడానికి వీలు చేకూరుతుందని స్పష్టం చేసారు.ఆయా కాల్వలు అభివృద్ధికి జరుగుతున్న చర్యలు,పనులు ఏ దశలో ఉన్నాయనే అంశంపై సీఎం జగన్ తన కార్యాలయం నుంచే సీఎంవో అధికారుల ద్వారా సంబంధిత శాఖల అధికారులనుంచి సమాచారాన్ని తెలుసుకున్నారు. విశాఖ,విజయవాడ నగరాల్లో కాల్వల సుందరీకరణ,అభివృద్ధి పనులను తక్షణం చేపట్టాలన్నారు.కాల్వలను కాలుష్యరహితంగా ఉండే విధంగా నీటిశుద్ధిని చేయాలన్నారు.కాలుష్యానికి గురైన పంట కాల్వలన్నింటి కాలుష్య రహితంగా తీర్చిదిద్దే కీలక ఉద్దేశంలో మిషన్ ఫర్ క్లీన్ కృష్ణా, గోదావరి కెనాల్స్ కార్యక్రమాన్ని అమలు చేస్తామన్నారు.మంచినీటి అవసరాలను తీర్చిదిద్దే విధంగానే కాల్వలను వినియోగించుకోవాలన్నారు. మిషన్ ఫర్ క్లీన్ కృష్ణా, గోదావరి కెనాల్స్ కార్యక్రమంపై ముఖ్యమంత్రి జగన్ అధికారులకు పలు అంశాలపైకీలక ఆదేశాలు జారీ చేసారు. సాగుకు, మంచినీటికి స్వచ్చమైన నీటిని అందించడంతో పాటు కృష్ణా,గోదావరి నదులపై ఉన్న అన్ని నగర, గ్రామీణ ప్రాంతాల్లోని కాలువలను శుద్ధి చేయడమే లక్ష్యంగా వున్నయన్నారు,కాలవల గట్టుపై ప్రజలకు ఉపయోగపడే రీతిలో వాకింగ్ ట్రాక్‌లు,పార్కులుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు అవసరమైన మిషన్ ఏర్పాటు చేయాల న్నారు. ఇందులో వివిధ ప్రభుత్వ సంస్థలను భాగస్వామ్యం చేసే విధంగా మిషన్ రూపుదిద్దుకోవాలన్నారు. ఈ మిషన్‌కు చెందిన వెబ్‌సైట్‌ను పనితీరును పరిశీలించారు.

# కాపు సామాజిక వర్గానికి 5శాతం రిజర్వేషన్‌పై హైకోర్టులో పిటిషన్

**విజయవాడ,ఫిబ్రవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** ఈడబ్ల్యూఎస్ కోట కింద కాపు సామాజిక వర్గాని చెందిన వారికి 5శాతం రిజర్వేషన్ ఇవ్వాలంటూ మాజీ మంత్రి, కాపు సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు చేగొండి హరిరామ జోగయ్య ఎపి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. కాపులు నేటికి ఆర్ధికంగా ఎంతో వెనుకబడి ఉన్నారని ఆయన పిటిషన్‌లో వివరించారు.అనేక ఇబ్బందులను ఆర్ధిక కాపులకు ఉన్నందున వారు బాధలు పడుతున్నారని తెలిపారు.కాపుల ఇబ్బందులు విద్యా,సామాజిక,ఆర్ధికంగా విస్తరించి వున్నాయని తెలిపారు.ఈ పరిస్థితుల్లో కాపులకు ఈడబ్ల్యుఎస్ కోటా కింద రిజర్వేషన్ కల్పించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని తన పిటిషన్‌లో హైకోర్టును హరిరామజోగయ్య కోరారు. జోగయ్య పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిగే అవకాశం ఉంది.కాపులకు ఈ ఈడబ్లూఎస్ కోటా కింద ప్రత్యేక రిజర్వేషన్ కోసం హరిరామ జోగయ్య ఆందోళనచేస్తున్నారు.ఇటీవల ఆయన నిరాహార దీక్షకు దిగారు. ప్రస్తుతం న్యాయపోరాటం చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

**7-2-2023 మంగళవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తి ధనిష్ఠ
విదియ రా.02-55; మఖ సా.04-45
వర్జ్యం రా.01-26 ల 03-10
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ఆకస్మిక ప్రయాణ సూచనలున్నాయి. వృథా ఖర్చులను నియంత్రిస్తారు.

**వృషభం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. కుటుంబంలో మనస్పర్థలుంటాయి.

**మిథునం:** చిరు వ్యాపారులకు సామాన్యం. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

**కర్కాటకం:** అకారణంగా మానసిక వేదనకు లోనవుతారు. ధన లాభం.

**సింహం:** ప్రభుత్వ సంబంధమైన పనులు వాయిదా. ప్రముఖులతో పరిచయం.

**కన్య:** ఆరోగ్య సమస్యలుంటాయి. శుభ వార్తలు వింటారు. కళాకారులకు సన్మానం.

**తుల:** ఆలోచనలు ఫలించే సూచనలున్నాయి. ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు.

**వృశ్చికం:** వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది.దేశాంతర ప్రయాణ సూచన.

**ధనుస్సు:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. హోల్ సేల్ వ్యాపారులకు సామాన్యం.

**మకరం:** క్రీడాకారులకు సన్మానం. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

**కుంభం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. ఆదాయానికి తగిన ఖర్చులు.

**మీనం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ప్రయాణ సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### జనబాహుళ్యంలోకి

# అన్నమయ్య సంకీర్తనలు

### - కొత్తగా బాణీలు కట్టిన సంకీర్తనలు నాదనీరాజనంపై గానం



**తిరుమల,ఫిబ్రవరి 6ప్రభాతవార్తప్రతినిధి:** అన్నమాచార్య సంకీర్తనలు అందరికీ అర్థమయ్యేలా జనబాహుళ్యంలోకి తీసుకెళ్ళేందుకు టిటిడి చేస్తున్న కృషికి సహకారం అందించాలని టిటిడి ఇ.ఏ.వి ధర్మారెడ్డి కోరారు. కొత్తగా 270 అన్నమయ్య సంకీర్తనలను స్వరపరిచిన గాయకుల చేత తిరుమల నాదనీరాజనం వేదికపై ఆ సంకీర్తనలను గానం చేయించేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ సంకీర్తనలన్నీ టిటిడి వెబ్‌సైట్‌తో బాటు అన్ని సామాజిక మాధ్యమాలు,యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. జనంనోట అన్నమయ్యసంకీర్తనలు అనే అంశంపై కొత్తగా బాణీలు కట్టిన సంకీర్తనలు నాదనీరాజనంపై గానంచేయించే విషయంగా సోమవారం పద్మావతి విశ్రాంతిభవనంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ శ్రీవేంకటేశ్వరస్వామిపై తాళ్ళపాక అన్నమాచార్యులు రచించిన వేల సంకీర్తనల్లో జనబాహుళ్యంలో లేనివాటిని జనంనోట పలికించేందుకు విస్తృత ప్రచారం కల్పిస్తామన్నారు. సంకీర్తన ప్రసారంతోపాటు టెక్స్ట్‌కూడాదనిస్తే ఆయ్యే ఏర్పాటుచేస్తామని ఇఒ తెలిపారు. రెండవ విడతగా 340 సంకీర్తనలను స్వరపరిచే ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ సమీక్షలో ఎస్వీబిసి ఛైర్మన్ సాయికృష్ణయాచేంద్ర, జెఈఒ సదాభార్గవి, అన్నమాచార్యప్రాజెక్టు సంచాలకుడు విభీషణశర్మ, పలువురు గాయకులు,స్వరకర్తలు పాల్గొన్నారు.

# స్మగ్లర్ల నుంచి స్వాధీనం చేసుకొన్న ఎర్రచందనం దుంగల వేలానికి గ్లోబల్ టెండర్లు

### ఎర్రబంగారంతో ఖజానాకు వందల కోట్ల ఆదాయం

### ఫిబ్రవరి 23న ఇ-టెండర్ కం ఇ-వేలం



**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా స్మగ్లర్ల నుంచి స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలను విక్రయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు అంతర్జాతీయ బిడింగ్‌ను ఆహ్వానించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో ఏపి ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సోమవారం టెండర్ ఉత్తర్వులను జారీ చేసింది. ఎపిఎఫ్‌డిసిఎల్ వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎ.రేవతి ఎర్రచందనం విక్రయానికి సంబంధించి టెండర్ ప్రక్రియ ఆదేశాలను వెలువరించింది. ఈ ఉత్తర్వుల ప్రకారం మొదటి విడత 417.851 మెట్రిక్ టన్నుల ఎర్రచందనం దుంగలను ఈ-ఆక్షన్ ఈ-టెండర్ ద్వారా విక్రయించే ప్రక్రియ ప్రారంభమైంది. ఈ వేలం పాట ద్వారా ఫిబ్రవరి 23న మొదటి విడత ఎర్రచందనం విక్రయించనున్నారు. మరలా రెండో విడత మార్చి 2న నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎపిఎఫ్‌డిసిఎల్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా గతంలో రాష్ట్రం నుంచి ఎర్రచందనం దుంగలు కొనుగోలు చేసిన ఆయా దేశాల్లోని వ్యాపార సంస్థలకు తెలిసేలా అంతర్జాతీయ బిడింగ్ చేపట్టింది. వివిధ ఏజెన్సీల ద్వారా ఎర్రచందనం వేలం విక్రయ ప్రచారాన్ని చేపట్టింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఎర్రచందనంకు విపరీతమైన గిరాకీ ఉంది. ప్రధానంగా చైనా, జపాన్ దేశాలతో పాటు ఇంకా పలు దేశాల్లో ఎర్రచందనంకు భలే గిరాకీ ఉంది. రాష్ట్రంలోని తిరుపతి, రాజంపేట, పీలేరు, బాకరాపేట, కడప గోడౌన్‌లలో నిల్వ ఉన్న ఎర్రచందనం దుంగలను ఇప్పటికే తిరుపతికి తరలించారు. గ్లోబల్ టెండర్లు పిలిచిన నేపథ్యంలో ఇప్పటికే ఎర్రచందనం దుంగల గ్రేడింగ్ చేస్తున్నారు. ఏ గ్రేడ్ ఎర్రచందనం దుంగలు అంతర్జాతీయ మార్కెట్‌లో కోట్ల విలువ పలుకుతుంది. అటవీశాఖ అధికారులు టన్ను ఏ గ్రేడ్ ఎర్రచందనం దుంగల విలువ 6 నుంచి 10 కోట్లు పలుకుతుందని చెబుతున్నారు. దీన్నిబట్టి చూస్తే రాష్ట్రంలో అందుబాటులో ఉన్న 417 మెట్రిక్ టన్నుల ఎర్రచందనం దుంగల విక్రయంతో రాష్ట్ర ఖజానాకు వందల కోట్ల ఆదాయం లభించే అవకాశం ఉంది.

అసలే రాష్ట్ర ఖజానా నిధులలేమితో నిండుకుని ఉంది. ప్రపంచంలోనే అరుదైన ఎర్రచందనం వృక్ష సంపద కడప, చిత్తూరు, అన్నమయ్య, నెల్లూరు, కర్నూలు జిల్లాల పరిధిలో విస్తరించి ఉంది.

ఏగ్రేడ్‌తో పాటు బి, సి గ్రేడ్‌ల ఎర్రచందనాన్ని కూడ అధికారులు విక్రయించనున్నారు. మార్చి నెలాఖరు నాటికి రాష్ట్ర ప్రభుత్వం అన్నీ అనుకున్నట్లు జరిగి బయ్యర్లు తరలివచ్చినట్లయితే వచ్చే నెలాఖరు నాటికి టెండర్ల ప్రక్రియ పూర్తి కానుంది.

# దేశం ముందుకు వెళ్లడానికి ప్రతి విద్యార్థి ఒక శాస్త్రవేత్తగా ఎదగాలి

### రాష్ట్రస్థాయి పోటీలకు పది ఎంపిక

### - తిరుపతి జిల్లా కలెక్టర్



సైన్సు ప్రదర్శనలో మాట్లాడుతున్న తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** భారతదేశం ముందుకు వెళ్లాలంటే ప్రతి విద్యార్థి శాస్త్రవేత్తలుగా ఎదగాలిని అప్పుడే దేశ ప్రతిష్ట పెరుగుతుందని తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి పిలపునిచ్చారు. సోమవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో తిరుపతి జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమంకు ఆయన విచ్చేశారు. ముఖ్యఅతిధులుగా ఎంఎల్ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి, ఎంఎల్‌సి విఠపుబాలసుబ్రమణ్యం, శ్రీకాళహస్తి ఆర్డీవో కెఎస్.రామారావు, డిఈవో డాక్టర్ వి.శేఖర్‌లు విచ్చేశారు. ఈసందర్భంగా జ్యోతివెలిగించి అతిధులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నేడు విద్య, వైద్యరంగాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని వాటిలో అనేక పథకాలను నిబద్ధతగా అమలుచేస్తోందన్నారు. ఎంతో మంది రక్తహీనతతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి వారికి మంచి నాణ్యమైన రుచికరమైన పౌష్ఠికాహారం అందిస్తోందని రోజుకొక మెనుతో జగనన్న గోరుముద్ద పథకాన్ని ఖచ్చితంగా అమలుచేయాలని లేకంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాలికల్లో రక్తహీనతపై ముఖ్యమంత్రి జగన్ రెండువారాలకోసారి రివ్యూ చేస్తున్నారని ఇది గమనించదగ్గ విషయం అన్నారు. భవిష్యత్తులో ఏమవుతారని కలెక్టర్ ప్రశ్నించగా ఐఎఎస్, ఐపిఎస్, ఇంజనీర్, టీచర్‌లు చెప్తారని అయితే శాస్త్రవేత్తలవుతామని చెప్పడం ఎంతో అరుదుగా ఉంటుందన్నారు. శాస్త్రవేత్తలు వివిధ రంగాల్లో వినూత్నమైన వాటని భవిష్యత్తు ప్రయోజనాలకు అందించే గొప్పవారన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పధాన్ని పెంపొందించుకోవాలంటే యువశాస్త్రవేత్తలను తయారుచేయాల్సిన అవసరం ఎంతో ఉందని, పర్యావరణ పరిరక్షణకు అవసరమయ్యే ప్రదర్శనలపై పరిశోధనలుచేయాలని పిలుపునిచ్చారు. దేశంలోఎక్కడా లేని విధంగా అన్ని విద్యా ప్రమాణాలతో కూడిన విద్యనుఅందిస్తున్నది ప్రభుత్వం ఒక్కటే అన్నారు. సైన్సును మొక్కుబడిగా కాకుండా ఇష్టంతో చదివితే ఎంతో మంచిదని అభిప్రాయపడ్డారు. గత డిసెంబర్ నెలలో 14,15తేదీల్లో మండలస్థాయిలో అన్ని పాఠశాలల నుంచి మండల స్థాయి ఎగ్జిబిట్లను ఎంపికచేయడం జరిగిందన్నారు. వీటిలో ఐదు సబ్‌థీమ్స్ నుంచి ఎంపిక చేసిన వాటిని 34 మండలాల నుంచి మొత్తం 170 ప్రదర్శనలు ఉంచడం జరిగిందన్నారు. ఎంఎల్ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యతోనే ఉన్నతమైన పదవులు పొందవచ్చని విద్యతోనే ఏదైనా సాధ్యం అని రాష్ట్ర ప్రభుత్వం రూ.6వేలకోట్లుపైగా ఖర్చుసి విద్యావ్యవస్థకు మౌళిక వసతులు, ఆంగ్ల విద్యాబోధన బైజూస్ ట్యాబ్‌లు అందించి ధనవంతులకు అందుబాటులో ఉండే నాణ్యమైన విద్యను పేద విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చిన ఘనత సిఎం జగన్‌దే అన్నారు. ఎంఎల్‌సి విఠపుబాలసుబ్రమణ్యం మాట్లాడుతూ తాను కూడా ఏర్పేడు మండలంలోని వ్యాసాశ్రమ పాఠశాలలో చదివానని తెలిపారు. నిజజీవితంలో వాతావరణ, పంటలలో జరుగుతునన మార్పులను గమనించి నూతన గోధుమ, వరి వంగడాలకు నాంది పలికి కోట్లమంది ఆకలితీర్చారన్నారు. సైన్సును బోధించడం విద్యార్థులకు హృదయానికి హత్తుకునేలా ఉండాలని విద్యార్థులో ఆలోచనలు పెంచేలా ఉండఆలని అన్నారు.ఆర్డీవో రామారావు మాట్లాడుతూ నేడు పోటీ ప్రపంచంలో విద్యార్థులు ప్రతి ఒక్కరు పోటీతత్వాన్ని అలవరచుకుని ముందుకెళ్ళాలని సైన్సులేకపోతే ప్రపంచం లేదన్నది గుర్తించుకోవాలన్నారు. విద్యార్థి తన మేధస్సుకు పదును పెడితే వారే శాస్త్రవేత్తలుగా తయారవుతారన్నారు. అనంతరం ఎంఎల్‌సి, డిఈవోలతో కలసి వైజ్ఞానిక ప్రదర్శనలను ప్రారంభించి పరిశీలించారు. ఇందులో పర్యావరణ అనుకూల సంబందిత ప్రదర్శనలు 34, ఆరోగ్యం మరియు పరిశుభ్రత ప్రదర్శనలు 34, సాఫ్ట్‌వేర్ అండ్ యాప్స్ ప్రదర్శనలు 34, పర్యావరణ మరియు వాతావరణ మార్పులు ప్రదర్శనలు 34, గణితనమూనా ప్రదర్శనలు34 కలిపి మొత్తం 170 ప్రదర్శలు ఏర్పాటుచేయగా వీటి నుంచి 10 అత్యుత్తమ నమూనాలను ఎంపికచేసి రాష్ట్ర స్థాయి ప్రదర్శనలకు ఎంపికచేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఈవో రఘురామయ్య, జిల్లా సైన్సు అధికారి భాను, ఎంఈవో భువనేశ్వరి, ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, పిఈటిలు కిషోర్, హేమకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# పెద్దారెడ్డికి పార్టీ పెద్దల సంఘీభావం

### మెజారిటీ మరింత మెరుగుపడనుందన్న మంత్రి పెద్దిరెడ్డి



**తాడిపత్రి, ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే పరమావధిగా తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పెద్దవడుగూరు మండలంలో చేపట్టిన ప్రజా సంక్షేమ యాత్రకు మంత్రులు, ఎమ్మెల్యేలు, పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ పెద్దలు సోమవారం తమ సంఘీభావాన్ని ప్రకటించారు. పెద్దవడుగూరు మండలంలోని వీరన్నపల్లి గ్రామం వద్ద యాత్ర సాగుతుండగా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అయిన గనులు,అటవీ, విద్యుత్తు శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, అనంతపురం, రాయదుర్గం ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, కాపు రామచంద్రారెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ గిరిజమ్మ, వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య,అహుడా ఛైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్ తదితరులు చేరుకొని ఎమ్మెల్యే పెద్దారెడ్డితో కలిసి ముందుకు సాగారు. నిత్యం ప్రజలతో మమేకమవుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయాలనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పెద్దారెడ్డి ప్రజా సంక్షేమ యాత్ర చేపట్టడం అభినందనీయమని మంత్రి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా మండలాల వారీగా ఎమ్మెల్యే పెద్దారెడ్డి చేపట్టిన పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందని, ఇది పార్టీ ప్రయోజనాలను, ఎమ్మెల్యే ప్రతిష్టను పెంచే విధంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలో వైసీపీ గెలుపు ఖాయమని ప్రజల స్పందన చెబుతోందని, ఈ పాదయాత్ర మరింత మెరుగైన మెజారిటీ సాధనకు ఉపయోగపడుతుందని భావిస్తున్నట్లు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా శాసన సభ్యులు ప్రజల్లో తిరుగుతూ కష్టపడుతున్న తీరు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజల కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలు మా పార్టీ గెలుపును సునాయాసం చేస్తాయని నమ్ముతున్నట్లు ఆయన అన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆరోపిస్తున్నట్లు ఫోన్ ట్యాపింగ్ అనేది ఏదీ జరగలేదని, ఓ పథకం ప్రకారం పార్టీని వీడాలనే ఉద్దేశంతోనే అతను ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా పేర్కొన్నారు. పాదయాత్ర 9వ రోజులో భాగంగా చిట్టూరు, గంజికుంట పల్లి, నాగలాపురం, వీరన్నపల్లి వరకు కొనసాగింది. పెద్దారెడ్డి పాదయాత్రకు జగన్ ప్రజా సంక్షేమ సంఘం(జేపీఎస్ఎస్) సభ్యులు తమ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్దారెడ్డి వెంట తాడిపత్రి మార్కెట్‌యార్డు ఛైర్మన్ హరినాథరెడ్డి, ఏడీసీసీ ఛైర్మన్ వీరాంజినేయులు, నాయకులు శరభారెడ్డి, చిదంబరరెడ్డి, భోగాతి బ్రహ్మానందరెడ్డి, సజ్జలదిన్నె రాజు, వెంకటస్వామి గౌడ్,రంగస్వామి యాదవ్, దేవునుప్పలపాడు రవి తదితరులు పాల్గొన్నారు.

# విభజన హామీలపై పార్లమెంట్‌లో నిలదీస్తాం

### వైఎస్సార్సీ ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు

**సచివాలయం. ఫిబ్రవరి 6. ప్రభాతవార్త.** రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్ర రాష్ట్రానికి ఇస్తామని ప్రకటించిన హామీలను నెరవేర్చాలని పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో గట్టిగా ప్రశ్నిస్తామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. న్యూఢిల్లీలోని ఏపీ భవన్‌లో ఉన్న గురజాడ హాలులో ఎంపి శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ రైల్వే పరంగా బడ్జెట్‌లో రాష్ట్రానికి ఈ సారి రూ.8500 కోట్లు కేటాయించామని గణాంకాల్లో చెబుతున్నా వాటిని ఏ విధంగా ఖర్చు చేయబోతుందో రైల్వే శాఖ సవివరంగా చెప్పాలని కోరుతున్నామని తెలిపారు. రాష్ట్రం వైపు నుంచి భూసేకరణకు మేము డబ్బులివ్వడం లేదని రైల్వే సాకులు చెబుతుందన్నారు. అయితే ఇవన్నీ 2014కు ముందు మంజూరయిన వాటి గురించి కేంద్రం చెబుతుంది తప్ప రాష్ట్ర విభజన తరువాత వచ్చిన మార్పులు, రాష్ట్ర ఆర్థిక స్థితిని దృష్టిలో ఉంచుకుని మాట్లాడడం లేదన్నారు. తిరిగి చర్చలు జరిపి, రాష్ట్ర వాటా విషయంలో మార్పులు చేయాలని కోరారు. రానున్న రెండు మూడు రోజుల్లో దీనిపై పార్లమెంటులో గట్టిగానే ప్రశ్నిస్తామన్నారు. జాతీయ రహదారుల విషయంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జాతీయ రహదారిపైకి అరగంటలో చేరుకునేలా ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సూచించారన్నారు. దీని కనుగుణంగానే ఎక్కువ జాతీయ రహదారులను మంజూరు చేయించుకోగలిగామన్నారు. సీఎం జగన్ ఆశయసాధన కోసం త్వరితంగా ఈ పనులు పూర్తి చేయిస్తామని స్పష్టం చేశారు. నడికుడి- శ్రీకాళహస్తీ ప్రాధాన్యమైన రైల్వే లైను కేంద్ర రాష్ట్రాల మధ్య 2014 కు ముందు కుదిరిన ఒప్పందాన్నే ఇప్పుడూ కొనసాగించాలనడం సరికాదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అప్పటి ఆర్థిక స్థితి వేరు, విభజన తరువాత రాష్ట్ర పరిస్థితి వేరుగా ఉందన్నారు. బీహార్, జార్ఖండ్ వంటి రాష్ట్రాల్లోనే ఇలాంటి ఒప్పందాలు మార్చుకున్న ఉదాహరణలు ఉన్నాయన్నారు. మన రాష్ట్ర వాటా విషయంలో తగ్గించాలన్నది మా విన్నపమని, దీనిపై పార్లమెంటు సమావేశాల్లో గట్టిగా పట్టుబడతామని ఎంపి శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు.



# శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం భక్తుల నిరీక్షణ

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది. ఆదివారం వ్యాస పౌర్ణమి పక్కనే సోమవారం కావటంతో కావటంతో పూజలు చేయించుకోవటానికి భక్తులు కిట కిట లాడారు. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్ట దైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది.అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు ఓ వైపు శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాటు మరో వైపు ఉత్సవాలు ఇంకోవైపు భక్తుల సదుపాయాల్ని పర్యవేక్షించారు.అలాగే తన సిబ్బందిని సమాయత్త పరచారు.తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కడలి తరంగాల్లా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. ఆదివారం ఉదయం నుంచి శ్రీకాళహస్తి పట్టణంలోని ఎటు చూసినా జనం జనం. ఆలయాధికారుల అంచనాల మేరకు 40వేల మంది దర్శనం చేసుకున్నారు. సోమవారాల్లో సుమారు 30 వేల మంది భక్తులు దర్శనం చేసుకొని ఉండవచ్చునని అంచనా. ఏ లాడ్జిలో చూసినా ఏ హోటల్‌లో పరిశీలించినా, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో చూసినా జనమే జనం. సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజుగా భక్తులు భావిస్తారు.పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం. శ్రీకాళహస్తీశ్వరాలయంతో పాటు పరిసర దేవాలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపధ్యంలో తమిళనాడు, కర్నాటకల సరిహద్దుల్లో ఉన్న దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం భక్త జనంతో కిటకిట లాడింది'. కలియుగ దైవమైన వెంకటేశ్వరస్వామిని దర్శించుకునే భక్తులు సమీపంలోని శాంతి సౌఖ్యాల్ని అందించే ముక్కంటీశుని దర్శనానికి తరలి వస్తున్నారు. తిరుమలేశుని సన్నిధికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం కావటంతో సమీపంలోని ముక్కంటీశుని దర్శనానికి విచ్చేస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఓ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, వెంకటముని వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వస్తున్న భక్తులను స్థానికంగా ఓ వైపు ఆటోలు, మరోవైపు లాడ్జిల యజమానులు, ఇంకోవైపు దుకాణం దారులు విచ్చల విడిగా దోపిడి చేస్తున్నారు. ఇక్కడ విధి విధానాలు లేదు. పోలీసుల అదుపు లేదు. ఎవరికి తోచిన విధంగా వారు దోచుకోవటమే లక్ష్యంగా మారింది. బస్సు దిగిన యాత్రికుల్ని ఆటోల డ్రైవర్లు ఇష్టం వచ్చినట్లు మభ్యపెడుతున్నారు. దేవస్థానంకు సంబంధించిన బస సదుపాయాలకు సంబంధించి విస్తృత ప్రచారం నిర్వహించాల్సి ఉంది.లేకుంటే ఇంకా భక్తులు దోపిడికి గురౌతూ దేవస్థానం అభాసు పాలయ్యే ప్రమాదం ఉంది. ఆలయానికి సంబం ధించి దళారుల రాజ్యమనే విమర్శలు వచ్చినపుడు పరిశీలించి పరిష్కరించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. దాంతో ఇక్కడకు వచ్చిన భక్తులు నిలువు దోపిడికి గురౌతున్నారు. స్పీడ్ యుగంలో త్వర త్వరగా దర్శనం చేసుకొని వెళ్ళాలనే తపనతో దళారులను ఆశ్రయిస్తూ జేబులు ఖాళీ చేయించుకుంటున్నారు. అధికారుల పర్యవేక్షణేమో సూపర్ కానీ ఫలితం మాత్రం శూన్యం .

### ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో

# అభివృద్ధి పనులు చేపట్టిన ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణాన్ని జిల్లాలో మేటి పట్టణంగా అభివృద్ధి పనులు నిర్వహించి తీర్చిదిద్దుతున్నట్లు ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను ప్రకటించారు. సోమవారం పట్టణంలోని చెర్వుబజార్‌లో అల్ట్రాటెక్ సిమెంట్స్ వారు ఏర్పాటుచేసిన ఆరో వాటర్‌ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ప్రసంగిస్తూ అభివృద్ధి పనులను నియోజకవర్గంలో నిర్వహించటంలో ఎక్కడా రాజీపడే ప్రసక్తేలేదన్నారు. అభివృద్ధి-సంక్షేమం రెండు కళ్ళుగా ప్రగతిపథంలో ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. రూ.5 కోట్లతో హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ మాదిరిగా ఖమ్మంలోని లకారం పార్కువలే పట్టణంలోని చెరువును కేంద్రంగా సుందరీకరిస్తున్నామన్నారు. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, గ్రీనరీ, బోటు షికారు, విద్యుదీకరణ తదితర హంగులతో సుందర వనంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీవారు సిఎస్ఆర్ నిధుల నుండి చెరువు అభివృద్ధికి రూ.1 కోటి, అలాగే ఆర్వో వాటర్‌ప్లాంట్ ఏర్పాటుకు రూ.7 లక్షలు అందించటం అభినందనీయమన్నారు. అలాగే స్థానిక జెడ్‌పి బాలుర హైస్కూలులో రూ.17 లక్షలు వ్యయంచేసి భోజనశాల ఏర్పాటుచేవారని, తొర్రగుంటపాలెంలో రూ.6 లక్షలతో మరొక ఆర్వో వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటుచేశారని ప్రశంసించారు. కాగా కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్లు తుమ్మల ప్రభాకరరావు, పఠాన్ హాఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, వార్డు కౌన్సిలర్ తన్నీరు నాగమణి నగేంద్ర, అల్ట్రాసిమెంట్స్ యూనిట్ హెడ్ డాక్టర్ కె శ్రీధర్, హెచ్‌ఆర్‌హెడ్ ఏవిఎస్ సతీష్‌కుమార్, సిఎస్ఆర్ ఇన్‌ఛార్జి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ మంచి జరగాలని దేవుడ్ని ప్రార్థించా

### తిరుమలలో మంత్రి బొత్స



**తిరుమల,ఫిబ్రవరి 6ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలం దరికీ మంచి జరగాలని దేవుడ్ని ప్రార్ధించినట్లు రాష్ట్ర విద్యా శాఖమంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. కుటుంబ సభ్యులతో కలసి ఆయన తిరుమలకుచేరుకుని విఐపి బ్రేక్ దర్శన సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన పది సైన్స్ ప్రదర్శనలు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** తిరుపతిజిల్లా స్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శనలు సోమవారం శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో నిర్వహించారు. ఈ ప్రదర్శనలకు 170 ప్రదర్శనలు ఏర్పాటు చేయగా పదింటిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయబడినట్లు నిర్వాహకులు వివరించారు.ఇక్కడ ఏర్పాటు చేసిన పలు ప్రాజెక్టులు అధికారులు, పాలకులు,సందర్భకులను ఆకట్టుకున్నాయి. కొన్ని ప్రదర్శనలను నిత్యం మనం ఉపయోగించి పడేసిన వేస్ట్‌తో తయారు చేసినారు విద్యార్థులు,ఎకో ఫ్రెండ్లీ మెటీరియల్స్‌లో భాగంగా నీటిపై తేలియాడు వ్యర్థాలను శాస్త్ర సాంకేతికతతో తొలగించే విధానాన్ని గార్బేజి క్లీనింగ్‌రోబోట్ అనే ప్రయోగ నమూనా సందర్భకులను బాగా ఆకర్షించింది. ఇందులోనే సోలార్ రూఫింగ్ అనే తార్ రోడ్స్ అనే ప్రాజెక్టు, ఆటోమేటిక్ సర్వీసింగ్‌రోబోట్, ఆటో సెలైన్ ఇండికేటర్, స్మార్ట్ హైజీన్ టాయిలెట్ మొదలగునవి ఆకట్టుకున్నాయి.ఈ ప్రదర్శనల్లో శ్రీకాళహస్తి పట్టణంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు విద్యార్థులు సందర్శించారు. ఈ నెల 28న జరిగే రాష్ట్ర స్థాయిప్రదర్శనలకు పది ప్రదర్శనలు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు.మినరల్ వాటర్ క్యాన్ క్లీనింగ్ మిషన్ (జిల్లా పరిషత్ పాఠశాల తడుకు. విద్యార్థి ఆర్ఎస్ విద్యార్థి ప్రియాంక, టీచర్ గజరాజన్. ఏకో ఫ్రెండ్లి కంటైనర్ పర్ సీడ్ లింక్, జిల్లా పరిషత్ పాఠశాల ముచ్చివోలు విద్యార్థి ధర్మతేజ టీచర్ డాక్టర్ సుబ్రమణ్యం శర్మ. రేణిగుంట జిల్లా పరిషత్ విద్యార్థి యోగేంద్ర టీచర్ మోహన్‌బాబు పర్యవేక్షణలో రూపొందించిన హైజిన్ టాయిలెట్, భాను ప్రసాద్ ఉపాధ్యాయుడు తన విద్యార్థి పార్థవవర్మచే రూపొందించబడిన షోల్డర్ పెయిన్ (తడుకు) మెట్టు పాఠశాల ఉపాధ్యాయుడు రవి సారధ్యంలో విద్యార్థి చక్రధర్ రూపొందించిన స్మార్ట్ బ్లేండ్ స్టిక్,నారాయణ వనం జిల్లా పరిషత్ ఉపాధ్యాయుడు శ్యామలత తన విద్యార్థిజ్యోత్సచే రూపొందించిన స్మార్ట్ డస్ట్‌బిన్, బుచ్చినాయుడు కండ్రిగ ఉపాధ్యాయుడు గౌరి సారథ్యంలో తన విద్యార్థి పుష్కల్ సారథ్యంలో రూపొందించిన సిఒ 2 క్యాప్చరింగ్ మిషన్, ఎస్ వెంకటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు షకీనా తన విద్యార్థి భార్గవిచే రూపొందించిన ఎఫెక్టివ్ గ్లోబల్ వార్మి,నెల్లూరు జిల్లా పరిషత్ ఆధ్యాపకుడు రమేష్ సారధ్యంలో విద్యార్థి హారిక రూపొందించిన క్లినోమీటర్ విత్ లేజర్ లైట్, ఎస్ ఆర్ ఎస్ జి హెచ్ టీచర్ లత పర్యవేక్షణలో విద్యార్థి గౌతమ్ రూపొందించిన త్రీడిహోలో గ్రామ్‌లను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసారు. విజయవాడలో ఈ నెల 28న జరిగే ప్రదర్శనలకు ఎంపిక చేసారు. కార్యక్రమాల్లో ఎంఎల్ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి, ఎంఎల్‌సి విఠపుబాలసుబ్రమణ్యం, ఆర్డీవో రామారావు, డిఈవో డాక్టర్ వి.శేఖర్, ఎంఈవో భువనేశ్వరి పలుపాఠశాలల ప్రధానోపాధా యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ రుణయాప్‌లను రద్దు చేయడంపై

### హర్షం వ్యక్తం చేసిన బిజెపి ఒబిసి మోర్చా పట్టణాధ్యక్షుడు వడ్డే రమేష్

**గుంతకల్లు టౌన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** 232 చైనా యాప్‌ల్లో 94 ఆన్‌లైన్ రుణయాప్‌లను కేంద్ర హోంశాఖామంత్రి రద్దు చేయడంపై బిజెపి ఒబిసి మోర్చా పట్టణాధ్యక్షులు వడ్డె రమేష్ సోమవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణయాప్‌ల ద్వారా ప్రధానంగా విద్యార్థులు, అమాయకప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొని ప్రాణాలు తీసుకున్న సంఘటనలు వున్నాయన్నారు. ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుని రుణ యాప్‌ల నిర్వాహకులు తీవ్ర మానసికవత్తిడికి గురిచేసేవారన్నారు. దీంతో యువత యాప్ నిర్వాహకుల వత్తిళ్లను తట్టులేక చాలా మంది బలయ్యారన్నారు.ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం స్పందించి ఆన్‌లైన్ రుణయాప్‌లను రద్దు చేయడం హర్షనీయమని ఆయన పేర్కొన్నారు.

వార్త

మూర్ఖత్వానికి వ్యతిరేకంగా దేవుళ్లు చేసిన పోరాటం కూడా విఫలమయింది.

-స్కిల్లర్

# ఎన్నికల బడ్జెట్!

భారత రాష్ట్రసమితిగా అవతరించిన తర్వాత తొలిసారిగా ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో సంక్షేమ పథకాలకు పెద్దపీటవేశారు. ఈ ప్రభుత్వానికి ఇది చివరి బడ్జెట్ కావడంతో సంక్షేమ పథకాలు, నిర్మాణాత్మక కార్యక్రమాలకు అని వర్గాలను ఆకర్షించేవిధంగా ఆచితూచి కేటాయింపులు చేశారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సంక్షేమ పథకాలకు ప్రాధాన్యత ఇచ్చారనే చెప్పొచ్చు. అలాగే వ్యవసాయరంగానికి, పంచాయతీరాజ్ శాఖకు, విద్య వైద్య రంగాలకు భారిగానే ప్రతిపాదించారు.. బడ్జెట్ ప్రసంగంలో విత్తమంత్రి కేటాయింపుల గూర్చి, తమ ప్రభుత్వ ప్రాధాన్యతల గూర్చి వివరిస్తూనే అవకాశం దొరికనప్పుడు కేంద్రప్రభుత్వంపై తీవ్రంగా విమర్శలు గుప్పించారు. ప్రగతిపథంలో దూసుకుపోతూ దేశంలోనే ప్రత్యేకస్థానం సంపాదించుకున్న తెలంగాణ పట్ల కేంద్రం వివక్షతో వ్యవహరిస్తున్నదని ఆరోపణాస్త్రాలు సంధించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ పథకానికి 19వేల2800కోట్లు, మిషన్ కాకతీయ పథకానికి ఐదువేల కోట్లు ఇవ్వాలని నీతి ఆయోగ్ కేంద్రప్రభుత్వానికి సిఫారసు చేసినా ఒక్కపైసా కూడా ఇవ్వలేదని మంత్రి విమర్శలు చేసారు. అలాగే పదేళ్లపాటు సుస్థిర అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని, పునర్వ్యవస్థీకరణ చట్టంలోని 13వ షెడ్యూల్ కేంద్ర ప్రభుత్వాన్ని నిర్దేశించింది. కానీ అందులో చాలా అంశాలను పరిష్కరించకుండా జాప్యం చేస్తున్నారని అన్నారు. అలాగే రాష్ట్రంలో కాజీపేట రైల్వే కోచ్‌ఫ్యాక్టరీ, బయ్యారం స్టీల్ ప్లాంట్, గిరిజన యూనివర్సిటీ స్థాపించాలని పునర్వ్యవస్థీకరణ చట్టం స్పష్టంగా పేర్కొన్నా హామీలు ఇప్పటివరకు నెరవేరలేదు. అంతేకాదు మంజూరైన ఐటిఐఆర్ ప్రాజెక్టును రాష్ట్రానికి రాకుండా మోకాలొడ్డిందని విమర్శించారు. కేంద్రం సహకరించకపోయినా తెలంగాణరాష్ట్రంలో వివిధ రంగాల్లో దూసుకుపోతున్నదని మంత్రి వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు దశాబ్దకాలంలో వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు అప్పటి ప్రభుత్వం కేవలం ఎనిమిదివేల కోట్ల రూపాయలు కూడా ఖర్చుచేయలేకపోగా, రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత మొన్న జనవరి వరకు తెలంగాణ ప్రభుత్వం లక్షా91వేల 612 కోట్ల రూపాయలు కేటాయించినట్లు వెల్లడించారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారత చరిత్రలో 65లక్షల మంది రైతులకు అరవైఐదువేల కోట్ల రూపాయల భారీ మొత్తాన్ని పంట పెట్టుబడి సహాయం కింద అందించిన ఒకేఒక ప్రభుత్వమన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను వివరిస్తూ 2023–24 ఆర్థిక సంవత్సరంలో మొత్తం వ్యయం రూ.2లక్షల 90వేల 396 కోట్లు కాగా రెవెన్యూ వ్యయం రూ.2లక్షల 11వేల 685 కోట్లు, మూలధనవ్యయం రూ.37వేల 525 కోట్లుగా ప్రతిపాదించారు. పంచాయతీరాజ్ పాతరోడ్ల మరమ్మత్తుల నిర్వహణకు బడ్జెట్లో రెండువేల కోట్ల రూపాయలను ప్రతిపాదించారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఈసారి బడ్జెట్‌లో పంచాయతీరాజ్ శాఖకు రూ.31వేల426 కోట్లు ప్రతిపాదించారు. ఇక విద్యా శాఖకు రూ.19వేల93కోట్లు ప్రతిపాదించారు. అలాగే పోలీసుశాఖకు ఈ బడ్జెట్‌లో రూ.9వేల599 కోట్లు ప్రతిపాదించారు. వైద్యఆరోగ్య రంగానికి రూ.12వేల161 కోట్లు కేటాయించారు. కంటిపరీక్షలు, కళ్లద్దాల పంపిణీ లాంటి కార్యక్రమాలకు కూడా ఈ బడ్జెట్లో ప్రాధాన్యత ఇచ్చారనే చెప్పొచ్చు. ఇక కళ్యాణలక్ష్మీ లాంటి పథకాలకు రూ.3వేల 210 కోట్లు కేటాయించారు. ఈ పథకం కింద తెలంగాణ ప్రభుత్వం దాదాపు లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేస్తున్నది. మాతాశిశు సంక్షేమానికి రూ.2వేల 130 కోట్లు, బిసి సంక్షేమానికి రూ.6వేల 229 కోట్లు ప్రతిపాదించారు. ఇక ప్రభుత్వం ప్రతిష్టాకరంగా చెపట్టిన దళితబంధు కోసం రూ.17వేల 700 కోట్లు, ఆసరా పింఛన్ల కోసం రూ.12వేల కోట్లు ప్రతిపాదించారు. అయితే ప్రజాపంపిణీ వ్యవస్థకు రూ.3వేల 117 కోట్లు మాత్రమే కేటాయించారు. 24గంటలపాటు నిరంతరాయంగా వ్యవసాయానికి ఉచితంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్న రాష్ట్రం ఒక్క తెలంగాణ మాత్రమేనంటూ విద్యుత్ శాఖకు ఈ బడ్జెట్‌లో రూ.12వేల 727 కోట్లు కేటాయించారు. అయితే సాధించిన దానికి సంతృప్తిచెందకుండా సరికొత్త లక్ష్యాలను నిర్దేశించు కుంటూ ముందడుగు వేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆర్థిక మంత్రి ప్రకటించారు. దళితులు, గిరిజనులు, మైనార్టీలు బడుగు, బలహీనవర్గాల ప్రజలు అగ్రవర్ణాల పేదలు అందరి జీవితాల్లో సంపూర్ణమైన వికాసానికి సాధించేవరకు పరిశ్రమిస్తుంటామని ప్రగతిప్రస్థానాన్ని కొనసాగిస్తుంటామని మంత్రి ప్రకటించారు. మొత్తం మీద అన్ని వర్గాలను సంతృప్తిపరిచే విధంగా బడ్జెట్ రూప కల్పనలో పెద్ద ఎత్తున కసరత్తు చేశారనే చెప్పొచ్చు. అయితే నిరుద్యోగ భృతి గురించి మాత్రం మంత్రి ప్రసంగంలో ప్రస్తావించకపోవడం నిరుద్యోగుల్లో కొంత నిరాశ కలిగిస్తుండగా రుణ మాఫీ విషయంలో ఆర్థికమంత్రి స్పష్టత ఇవ్వక పోవడం రైతుల్లో కొంత అసంతృప్తి వ్యక్తమవుతున్నది. అయిత గత బడ్జెట్‌లో కేటాయించిన నిధుల్లో ఏమేరకు ఖర్చుపెట్టారో చెప్పకపోవడం లోపంగా కనిపిస్తుంది. ఇక ఇపుడేమో నిధులేమో భారీ ఎత్తునే ప్రతిపాదించారు. ఇప్పటికే అప్పుల ఊబిలోఉన్నరాష్ట్రం ఆ స్థాయిలో నిధులు సమకూర్చుకోవడం కోసం మరింత అప్పులు చేయడమో లేక పన్నులు వేయడమో జరపక తప్పదేమో! కేటాయింపుల లెక్కలు కాగితాలకే పరిమితం కాకుండా చూడాల్సి ఉంది.

మానవ మేధ స్వేచ్ఛగా ఉన్నప్పుడే సమాజ సంక్షేమానికి నిజమైన భద్రత లభిస్తుంది.



లాస్కీ

అనివార్య యుద్ధం అంటూ ఉండదు. యుద్ధం వచ్చింది అంటే మానవ మేధస్సు విఫలమైందన్నమాట.



బోనార్ లా

## ప్రజావాక్కు



### రాష్ట్రంలో పెండింగ్ కేసుల మాటేమిటి?

అమరావతి కేసును త్వరగా చేపట్టాలని, అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును కోరింది. అయితే అసలు రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిస్థితి ఏమిటి? కోర్టు తీర్పుల ఉల్లంఘన కేసులే నాలుగువేల పై చిలుకు ఉన్నాయి. రాష్ట్ర హైకోర్టులో అత్యధికంగా రెండు లక్షల నలభై వేల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. సబార్డినేట్ కోర్టులలో పరిస్థితి మరింతదయనీయంగా ఉంది. ప్రభుత్వమే ప్రతి అంశాన్ని వివాదాస్పదం చేయడం వలనే కోర్టులపై మరింత భారం పెరుగుతుంది. న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కోర్టు తలుపు తట్టడం పాలకులకు సిగ్గుచేటు. రాష్ట్రంలో హైకోర్టు నుంచి కింది కోర్టుల వరకు న్యాయమూర్తులు, సిబ్బంది ఖాళీలను అత్యవసరంగా భర్తీ చేయాల్సి ఉంది. రాష్ట్ర పాలకులు ఈ దిశగా చర్యలు తీసుకోవాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### జంట గ్రామాలను అభివృద్ధి చేయాలి

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ముఖ్యపట్టణాలు, నగరాలు, జిల్లా కేంద్రాలు కొన్ని మున్సిపాలిటీలు జంట నగరాలుగా ఉన్న వాటిని సకల సౌకర్యాలతో అభివృద్ధి చేయడం జరుగుతుంది. అదే తరహాలో రాష్ట్రంలో ఉన్న 12.769 గ్రామ పంచాయతీలలో కొన్నిగ్రామాలు జంట గ్రామాలుగా ఉన్న వాటిని కూడా ఆయా పరిధిలోని సర్పంచులు, ఎంపిటిసీలు, జెడ్పిటిసీలు సహకారంతో సంయుక్తంగా ఐక్యతతోజంట గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి. రవాణా సౌకర్యాలు, రోడ్లు,డ్రైనేజీ, విద్యుత్ సౌకర్యం, విద్యాసౌకర్యం, వైద్య సౌకర్యం పారిశుద్ధ కార్యక్రమాలు, ఇతరసంక్షేమ పథకాలలో జంటగ్రామాల అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం కొన్ని నిధులు కేటాయించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

### పేపర్ల పద్ధతే మేలు

ఇటీవల రాష్ట్రంలో పదవతరగతి పబ్లిక్ పరీక్షల్లో ఆరుపేపర్ల పద్ధతి ప్రవేశపెట్టారు. అందువలన విద్యార్థులకు పరీక్షా సమయం సరిపోదు.చదువుకోవడానికి సమయం సరిపోదు. అందువలన పూర్వ పద్ధతే మంచిది. 11 పేపర్ల పద్ధతే మంచిది. పదకొండు పేపర్లు పెట్టినప్పుడే విద్యార్థుల ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉండేది. ఇప్పుడు ఆరు పేపర్ల పద్ధతి ప్రవేశపెడితే ఉత్తీర్ణత శాతం మరింత తగ్గుతుంది. అంతేకాక ఏడవ తరగతి పబ్లిక్ పరీక్షగా తిరిగిమార్చాలి. బోర్డు పరీక్షలు రాసే అనుభవం విద్యార్థిని, విద్యార్థులకు కలు గుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాలను గమనించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### చట్టాలు అమలవుతున్నాయా?

ఉద్యోగుల వేతనాల చెల్లింపులకు చట్టం చేయాలని ఉద్యోగ సంఘాల నేతలు కోరుతున్నారు.అయితే అసలు చట్టాలు సరిగా అమలు అవుతున్నాయా? న్యాయస్థానం తీర్పులే అమలు కాని దుస్థితిఉంది.గతంలోలేని సమస్య ఇప్పుడు ఎందుకు వచ్చింది? వేలకోట్లరూపాయల అప్పుతీసుకువస్తున్నా వేతనాల చెల్లింపులు సక్రమంగా జరగడం లేదంటే అది పాలకుల లోపం కానీ చట్టాలలోపంకాదు. బాధ్యతాయుతమైన ప్రభుత్వాన్ని ఎన్నుకుంటేనే పాలన సజావుగా సాగుతుంది. రెండు చేతులతో ఓట్లు వేసి అధికారంలోకి తీసుకువచ్చామని నర్మగర్భంగా చెప్పిన ఉద్యోగ నేతలు ఓసారి ఆత్మవిమర్శ చేసుకోవాలి. దురాశ దుఃఖానికి చేటు అనేది ఉద్యోగుల విషయంలో మరోసారి రుజువైంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### వారసత్వం లేనిదెక్కడ?

తమ తండ్రుల ద్వారా పరిచయమైన హీరోలు సినిమా రంగంలో చాలా మంది ఉన్నారు. ఆ రకంగా వచ్చిన హీరోలు తెలుగు సినిమా రంగంలో నిన్నమొన్నటి వరకు నటించారు. ఇప్పటికి అడపాదడప నటిస్తూ ప్రేక్షకులను మెప్పిస్తూనే ఉన్నారు. అలానే రాజకీయ రంగంలో నెహ్రూ కుటుంబానికి చెందిన వారుదేశాన్ని చాలా సంవత్సరాల పాటు పాలించారు. ఇప్పటికికూడా నెహ్రూకుటుంబానికి చెందిన వారు రాజకీయాలలో ఉన్నారు. వారిలానే ఇప్పుడు తెలుగు రాష్ట్రాలలో కెటిఆర్, జగన్, ఒడిశాలో నవీన్ పట్నాయక్‌లు మరికొన్ని రాష్ట్రాలలో ఇలాంటి వారు ఉన్నారు. అయితే వీరంతా తండ్రుల ద్వారా ఆయా రంగాలకు పరిచయమయ్యారు. కాని మంచి పేరు సంపాదించుకున్నది ప్రజల అభిమానాన్ని చూరగొన్నది మాత్రం తమ ప్రతిభ సమర్థతలతోనే.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### తాగునీటి ఎద్దడి పట్టని పాలకులు!

రాష్ట్రంలో వేసవి రాకముందే పల్లెల్లో, నగరాల్లో తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. చాలా ప్రాంతాల్లో బోరుబావులు పనిచేయడం లేదు. చేతిపంపులు మరమ్మత్తులకు నోచుకోలేదు. గ్రామ పంచాయతీల్లో చిల్లిగవ్వ లేని పరిస్థితి. ప్రభుత్వ అధికారులు వెంటనే చర్యలు చేపట్టి తాగునీటి ఎద్దడి సమస్యను తీర్చాలి.ప్రభుత్వం ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా ఉన్న కొద్దిమంది గ్రామాలను వదిలిపోవాల్సిందే.వలసల ప్రభావం పట్టణాలపైఎక్కువగా చూపుతుంది.పట్టణాలు, నగరాల్లో కూడా తాగునీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కనుక ఈ సమస్యను వేసవి రాకముందే పరిష్కరించాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఓటర్లపై ప్రలోభాలను నిరోధించలేమా?

**సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారమైన ఓటర్ల ప్రలోభాలకు సంబంధించిన వార్తలు, వీడియోలు న్యాయవ్యవస్థ సుమోటోగా స్పందించి తగు ఆదేశాలివ్వడానికి సరిపోవా?వందలకోట్లపై చిలుకు ఖర్చుచేసి ఎవరికివారు ఎంతో వ్యూహాత్మకంగా సదరు మొత్తాన్ని రూ.30 లక్షల లోపుకి కుదించి ఎన్నికల యంత్రాంగానికి సమర్పించిన వైనం సామాన్యుడి చేతిలో బ్రహ్మాస్త్రంగా మారిన సమాచార హక్కు చట్టం ద్వారా వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రజాస్వామ్య వ్యవస్థ విజయానికి, సామాజిక న్యాయానికి అవరోధంగా మారుతున్న రాజకీయ అవినీతిని కూకటివేళ్లతో పెకిలించాల్సిందే.**



నీలం సంపత్

ప్రపంచంలో అతిగొప్ప పాలనావ్యవస్థగా పేరుగాంచిన మనదేశ ప్రజాస్వామ్య ఫలాలు ప్రజలకు అందుబాటులోకి రావాలంటే ఎన్నికల నిర్వహణకు సంబంధించిన తొలి విధియైనటువంటి ఓటర్ల జాబితాల తయారీ నుండి చివరిదైన పోలైన ఓట్ల లెక్కింపు వరకు తన విధులను ఎన్నికల కమిషన్ ఏ రాజకీయ ఒత్తిళ్లకు లోనుగాకుండా పూర్తి స్వతంత్ర ప్రతిపత్తి గలిగిన రాజ్యాంగసంస్థగా, త్రికరణశుద్ధిగా నిర్వర్తించాల్సిందే. కానీ ఆచరణలో ఎలక్ట్రోరల్ ఫొటో ఐడెంటిటీతో కూడిన ఓటర్లజాబితాల తయారీ అమలులోకి వచ్చిన తర్వాత సైతం ఆయా రాష్ట్రాలలో వివిధ అసెంబ్లీ సెగ్మెంట్ల ఎన్నికల సమయంలో వేలాది మంది ఓటర్లు తమ పేర్లు ఓటర్ల జాబితాలో కనపడడం లేదని ఆవేదన వెళ్లగక్కుతున్న వైనమే ఓటర్ల జాబితాల తయారీలోని లోపాలకు నిదర్శనంగా భావించకతప్పదు. ఆతర్వాత ఎన్నికల నిర్వహణలో ప్రతి దశలో ఎన్నికల నియమాలలో లొసుగులను ఆధారంగా చేసుకొని అనేక అవకతవకలకు ఆస్కారమిస్తూ చివరకు ఓట్ల లెక్కింపులో కూడా పక్షపాత ధోరణిని ప్రదర్శిస్తూ గెలుపు ఓటములను ప్రభావితం చేస్తున్నారనే ఆరోపణతో ఎన్నికల అధికారులపై వ్యాజ్యాలతో న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నవైనంగమనార్హం. సాధారణంగా ఉపఎన్నికల నోటిఫికేషన్ రాకముందే ఆ నియోజకవర్గం ఏజిల్లా పరిధిలో ఉంటుందో ఆ జిల్లాలోని సివిల్, రెవెన్యూ, పోలీసు యంత్రాంగాన్ని ఎన్నికల నియమాల ప్రకారమే ఈ బదలీ చేస్తున్నామని ప్రవచిస్తూ అధికారంలో ఉన్నవారు తమకు అనుకూలమైన అధికారులతో భర్తీ చేసుకుంటున్నారని ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తుండడం గమనార్హం. ఈ క్రమంలో వారే ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తర్వాత వివిధ ఎన్నికల అధికారుల హోదాలో ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో నిష్పక్షపాతంగా తమతమ ఎన్నికల విధులను నిర్వర్తించాల్సి ఉంటుంది. ఈ అధికారుల బృందం నుండే ఎన్నికల నిర్వహణకు సంబంధించి రూట్ఆఫీసర్లు, జోనల్ ఆఫీసర్లు, మాడల్ కోడ్ మానిటరింగ్ ఆఫీసర్లు, స్ట్రాటజిక్ సర్వేయలెన్స్ అధికారులు, ప్రిసైడింగ్ ఆఫీసర్లు, పోలింగ్ సిబ్బందితో పాటు పోలీసులూ, రెవెన్యూ అధికారుల సమన్వయంతో కెమెరా కళ్లను జతచేసి మొబైల్‌టీమ్‌ల ఏర్పాట్లు ఎన్నికల నియమావళినను సరించి అనివార్యంగా జరుగుతాయి. వీటికి అదనంగా ఎన్నికల ఖర్చులను అంచనా వేయడానికి ఏర్పాటు చేసి షాడో టీమ్‌లూ, ఫ్లైయింగ్ స్క్వాడ్‌లతోపాటు ఎక్కడికక్కడ చెక్‌పోస్టుల ఏర్పాటుతో పాటు ప్రజాస్వామ్యానికి నాలుగో మూలస్తంభమైన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలు తమ మీడియా సంస్థల తరపున ప్రత్యేక నిఘా కమిటీలు వేసి రేయింబవళ్లూ తమ కెమెరాల డేగ కళ్లతో ఉప ఎన్నికల నిర్వహణ ప్రక్రియను పరిశీలిస్తుంటాయి. ఫ్రీ అండ్ ఫేర్ పోల్ కోసం ఎన్నికల కమిషన్ తీసుకునే ఇన్ని పకడ్బందీ చర్యల తర్వాత కూడా ఎన్నికల నిర్వహణలో అనేక అవకతవకలు తలెత్తుతున్నాయని, డబ్బు రూపంలో ప్రలోభాలు వరదలా ముంచెత్తుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతుండడం పట్ల స్వతంత్ర ప్రతిపత్తిగలిగిన ఎన్నికల కమిషన్ తన పనితీరుని పునఃపరిశీలించుకోవాల్సిందేనన్నే మేధావుల అభిప్రాయం ప్రాధాన్యతను సంతరించుకుంటోంది. సాధారణ ఎన్నికల నిర్వహణలో అక్కడక్కడ కొద్దోగొప్పో ఎన్నికల అవకతవకలు జరిగితే సర్దుకుపోవచ్చేమోకానీ కేవలం రాష్ట్రంలో జరిగే ఒకేఒక ఉప ఎన్నికను ఎన్నికల కమిషన్ ఎలాంటి ఎన్నికల ప్రలోభాలకు, అవకతవకలకు తావులేకుండా నిర్వహించలేకపోవడం దాని చిత్తశుద్ధిని ప్రశ్నార్థకంగా మార్చేదేనని బుద్ధిజీవులనుకుంటున్నారు. నిజానికి మెజార్టీ ఉప ఎన్నికలు పార్టీల రాజకీయ ప్రయోజనాల పరిరక్షణకోసం అనివార్యంగా ప్రజలపై బలవంతంగా రుద్దబడుతున్నవే.సదరు ఉప ఎన్నికల్లో గెలుపుకోసం వందలకోట్ల రూపాయల విలువైన ప్రలోభాల వరదలో ఓటర్లను ముంచెత్తుతున్న వైనాన్ని పత్రికలూ,



ప్రసార మాధ్యమాలు చివరకు సోషల్ మీడియా కోడై కూయడం ద్వారా తేటతెల్లమవుతూనే ఉంది. ఎన్నికల ప్రచార సమయంలో పార్టీల జెండాలు, కండువాలతోసహా కొన్ని రాజకీయపార్టీల సొమ్మును పెద్దమొత్తంలో నిఘాసంస్థలు సీజ్ చేసినా, సాక్షాత్తూ ఓటర్లే ఏయే రాజకీయపార్టీల దగ్గర ఎంత నగదు తీసుకొని ఓట్లు వేశామో వివిధ ఎలక్ట్రానిక్ మీడియా ఛానెళ్ల ద్వారా బహిరంగ పరచడమే కాదు మాప్రాంతానికి ఇంకా డబ్బులు రాలేదని, డబ్బులిచ్చాకే తమ ఓట్లు వేస్తామని ధర్నాలకు దిగడాన్ని ప్రలోభాల రూపంలో డబ్బుల పంపిణీ ఎంతపెద్ద మొత్తంలో జరిగిందో సులభంగానే ఊహించవచ్చు. ఈ వార్తలకు బలంచేకూర్చే విధంగా ప్రధాన రాజకీయ పార్టీలు మీరు వందల కోట్లు ఖర్చు చేస్తున్నారంటే మీరే వందలకోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని ఆరోపణలూ, ప్రత్యారోపణలతో మీడియా ముందు అక్కసు వెళ్లబోసుకున్నప్పటికీ నిజాయితీగా తమ ఆరోపణలను సాక్ష్యాధారాలతో ఎన్నికల కమిషన్ దృష్టిలోకి తీసుకోకపోవడానికి కారణం వారూ,వీరూ ఒకే తాను ముక్కలుగా కోట్ల రూపాయల ఖర్చుతో ఎన్నికల్లో గెలవడానికి ప్రయత్నం చేస్తుండడమేననే భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది. ఫలితంగా హుజురాబాద్, మునుగోడు ఉపఎన్నికలు ఖర్చులపరంగా దేశంలోనే అత్యంత ఖరీదైన ఉప ఎన్నికలుగా అపఖ్యాతిని మూటగట్టుకోవడం దురదృష్టకరంగా అభివర్ణించకతప్పదు. ఉప ఎన్నిక సమయంలో మంత్రులూ, శాసన సభ్యులూ నెలరోజుల పాటు అక్కడే తిష్టవేసి పసందైన విందులతో ఓటర్లను అలరించినా, వందలాది వాహనాలతో ఊరేగింపులు జరిపినా, వేల మందితో బహిరంగ సభలు నిర్వహించినా, రెండు నెలల పాటు మూడు వందల కోట్ల రూపాయల విలువైన మద్యాన్ని సదరు నియోజకవర్గాల్లో విక్రయించారని సర్కార్ లెక్కలే తేల్చి చెప్పినా, మటన్, చికెన్, భోజనాల రూపంలో కోట్ల రూపాయలు ధారబోసిన దృశ్యాలు టీవీల్లో, సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడమే కాకుండా పౌల్ట్రీ ఇండస్ట్రీ రెండు నెలల కాలంలో కోట్ల రూపాయలు చికెన్‌అమ్మకాల లెక్కలు విప్పిచెప్పినా, మటన్ మార్కెట్‌లో డిమాండ్ ఆల్‌టైమ్ రికార్డులను చెరపేసిన వైనంతోపాటు ఓవరు ఆల్‌గా ఉప ఎన్నిక సమయంలో ఆ నియోజకవర్గం ప్రజల జీవన ప్రమాణాల స్థాయి పెరుగుదలతో కూడిన ఈ పెనుమార్పు విస్తుగొలుపేదేనని అంగీకరించక తప్పదు. మరీ ఆశ్చర్యకరమైన అంశమేమిటంటే ఇన్ని కోట్ల రూపాయలను స్వచ్ఛందంగా నియోజకవర్గ ప్రజలే ఖర్చుపెట్టారా? కానప్పుడు ఆ అజ్ఞాత దాతలెవరో తేల్చాల్సిన బాధ్యతెవరిది? సదరు ఉపఎన్నికల వ్యయం బ్రిటన్ లాంటి ఓ దేశ సాధారణ ఎన్నికల నిర్వహణ ఖర్చు కన్న ఎక్కువ కావడం బాధాకరమే. ఎన్నికల సంస్కరణల నిపుణుల అభిప్రాయం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంటోంది.ఈనేపథ్యంలో ప్రధానరాజకీయ పార్టీలు అధికార బలంతో కోట్ల రూపాయల ఎన్నికల నిధులను వసూలు చేస్తున్నాయి.సదరు దాతల వివరాలు రహస్యంగా ఉంచడం అభ్యంతరకరమే.ఆ రాజకీయ పార్టీలే తాయిలాల పేరుతో కోట్ల రూపాయలను మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేసి ఓటర్లను ప్రలోభాల వరదలో ముంచెత్తి రాజకీయ అధికారాన్ని చేజిక్కించుకోవడానికి ప్రయత్నిస్తున్న వైనం తోఫ్రీ అండ్ ఫేర్ పోల్ నేతిబీరకాయలో నెయ్యిచందంగా మారుతోంది. ఇకపోతే ఏతావాతా సదరు లెక్కలకు సహకరిస్తూ అవి సక్రమమైనవేనని ధృవీకరించి ఎన్నికల రికార్డుల్లో నిక్షిప్తంచేసిన ఎన్నికల అధికారుల తీరు బుద్ధిజీవులనే కాదు చైతన్యవంతులైన సామాన్య ప్రజలను సైతం ఆశ్చర్యచకితులను చేస్తోంది. ఒకవేళ అదే నిజమైతే ఉప ఎన్నికలలో భాగంగా చేసిన వందలకోట్ల ఖర్చులు ఎవరు చేసినట్లు? సదరు ఎన్నికల ఖర్చులను నిజాయితీగా రికార్డుచేయాల్సిన ఎన్నికల అధికారయంత్రాంగం నిమ్మకు నీరెత్తడానికి కారణమెవరు? తెలంగాణ బుద్ధిజీవులు, చైతన్యవంతులైన ప్రజలను ఉద్దేశించి ప్రశ్నించే మీ గొంతుకలకేమైంది? ప్రశ్నించండనే రాజకీయపార్టీల నేతలు ఈ ప్రశ్నలకు జవాబు చెప్పాల్సిన అవసరం లేదా? సాక్ష్యాలు, ఆధారాలు లేకుండా చర్యలుతీసుకోవడం అసాధ్యమని చెప్పే న్యాయస్థానాలకు సాక్ష్యాలు సమర్పించాల్సిన బాధ్యతెవరిది? సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారమైన ఓటర్ల ప్రలోభాలకు సంబంధించిన వార్తలు, వీడియోలు న్యాయవ్యవస్థ సుమోటోగా స్పందించి తగు ఆదేశాలివ్వడానికి సరిపోవా?వందలకోట్లపై చిలుకు ఖర్చుచేసి ఎవరికివారు ఎంతో వ్యూహాత్మకంగా సదరు మొత్తాన్ని రూ.30 లక్షల లోపుకి కుదించి ఎన్నికల యంత్రాంగానికి సమర్పించిన వైనం సామాన్యుడి చేతిలో బ్రహ్మాస్త్రంగా మారిన సమాచార హక్కు చట్టం ద్వారా వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రజాస్వామ్య వ్యవస్థ విజయానికి, సామాజిక న్యాయానికి అవరోధంగా మారుతున్న రాజకీయ అవినీతిని కూకటివేళ్లతో పెకిలించాల్సిందే. ●

# నకిలీ మినరల్ వాటర్ ప్లాంట్లతో హైటెక్ మోసం!

సి.హెచ్.ప్రతాప్

ప్రపంచంలో ఎక్కడ చూసినా మినరల్ వాటర్ హవా నడుస్తోంది. మినరల్ వాటర్, ప్యాకేజ్డ్ వాటర్, ఆల్కలైన్ వాటర్ అంటూ వివిధ కంపెనీలు ఆకర్షణీయమైన ప్యాకేజీలలో నీరు అమ్ముతూ అధిక లాభాలు గడిస్తున్నారు. ఇక అనేక కంపెనీలు వాడవాడలా నీటిశుద్ధిప్లాంట్లు ఏర్పాటు చేసి ఇరవై లీటర్లక్యాన్ నలభై నుంచి అరవై రూపాయలకు అమ్ముతున్నారు.ఆల్కలైన్ వాటర్ అయితే క్యానుధర నూరు నుండి నూట ఇరవై రూపాయలు పలుకుతోంది.మినరల్ వాటర్‌ప్లాంట్లు ఏర్పాటు చేయాలంటే బ్యూరోఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ వారి అనుమతి తప్పనిసరి. అలాగే క్యాన్‌పై వారి బ్రాండ్ పేరుతోపాటు బిఐఎస్ వారి సర్టిఫికెట్ వివరాలను తప్పనిసరిగా ముద్రించాల్సి ఉంటుంది. బిఐఎస్ వారి నాణ్యతా ప్రమాణాలు కఠినతరంగా ఉంటాయి.పైగా ప్రతీ ఆరునెలలకు ఒకసారి బిఎస్ఐ వారి ఆమోదం పొందినా పరీక్షాశాలలో నీటినాణ్యత పరీక్షలు చేయించి ఆ వివరాలు బిఐఎస్‌కు సమర్పించాల్సి ఉంటుంది.ప్లాంట్‌లో మైక్రో బయాలజీ, కెమిస్ట్రీ నిపుణులు పరీక్షలు చేసిన తర్వాత ప్రజలకు నీటినిసరఫరా చేయాలి.పిహెచ్‌స్థాయి పదికంటేతగ్గకుండా చూడాలి. ప్రతిరోజూ నీటిని సరఫరా చేసిన డబ్బాలను పొటాషియం ఫార్మాంగనేట్‌తో శుభ్రంచేయాలి. నీటిలో లవణ ఖనిజాలు వంటి మినరల్స్ ఎంత ఉన్నాయో పరీక్షించిన తరువాత నీటిని విక్రయించాలి. వాటర్ ప్లాంట్‌లలో ప్రతి పదివేల లీటర్ల నీటిని ఒకసారి ఫిల్టర్లు మర్చాలని ప్రభుత్వ నిబంధనల ఉంది. కాని సింహభాగం మినరల్ వాటర్‌ప్లాంట్లు ఈ ప్రమాణాలను,నియమ నిబంధనలు గాలికొదిలేసి, ఎలాంటి అనుమతులు లేకుండా మినరల్ వాటర్‌ప్లాంట్లను నడుపుతున్నాయి. వీరు సరఫరా చేసే నీటి నాణ్యత అధమంగా ఉండి తాగడానికి కూడా పనికిరాదు. శరీరానికి మంచిచేసే ఖనిజాలను నీటిశుద్ధి ప్రక్రియద్వారా తీసివేయబడటం వలన ఈ నీటిని సేవించేవారికి పలు అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. కాల్షియం, మెగ్నీషియం లోపం వలన ఎముకలు గుల్లబారిపోవడం,జాయింట్ నొప్పులు వంటి అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. ఒకప్పుడు చేదబావి నీటిని తాగి వందేళ్లు నిండైన ఆరోగ్యంతో బతికిన ప్రజలు ఈనకిలీ మినరల్ నీటిని సేవించాక ముప్పైఏళ్లకే వివిధ రోగాల పాలవుతున్నారు. క్యాన్‌లను శుభ్రం చేయకుండానే నాణ్యత లేకుండా తయారు చేసిన నీటిని ప్రజలకు చేరవేస్తున్నారు. నిబంధనలు పాటించని ప్లాంట్లపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. పలువాటర్ ప్లాంట్ల నిర్వాహకులు నీటిని నామమాత్రంగా శుద్ధిచేసి ప్రజలకు సరఫరా చేస్తున్నారు.ప్రజలు కూడా మినరల్ వాటర్‌కు అలవాటుపడడంతో మోసం చేయడం వ్యాపారుల వంతు అయింది.ఐఎస్ఐ ముద్ర ఉన్న కంపెనీ బాటిల్స్ లీటర్ రూ.20అమ్ముతుంటే ఎలాంటి నాణ్యత లేని ప్రమాణాలు పాటించని కంపెనీల వాటర్ బాటిల్స్‌ను రూ.20కు విక్రయిస్తున్నారు.ఇంత జరుగుతున్నా ఆయా మున్సిపల్ కమిషనర్లు, ఆరోగ్యశాఖ అధికారులు చర్యలుతీసుకోవడం లేదు. నీటిని ఎలాంటి ప్రోసెసింగ్ చేయకుండానే నేరుగా తయారైన వాటర్ బాటిల్స్‌పై అధికమొత్తంలో మార్జిన్ ఇస్తున్నారు. దీంతో దుకాణాదారులు కూడా నాసిరకం నీటి ఉత్పత్తులపైనే ఆసక్తి చూపుతున్నారు.ఫిర్యాదులు వచ్చినప్పుడుఅధికారులు తూతూ మంత్రంగా విచారణచేసి చేతులు దులుపుకుంటున్నారు. తర్వాత యధావిధిగా వ్యవహారం కొనసాగుతోంది.ప్రమాణాలు పాటించకుండా తయారైన నీటిని తాగితే కిడ్నీల్లో రాళ్లుఏర్పడుతాయని వైద్యులంటున్నారు. జీర్ణవ్యవస్థ దెబ్బతిని ఆహారనాళంపై పొక్కులు ఏర్పడుతాయంటున్నారు.తక్కువ పిహెచ్ ఉన్ననీటినితాగితే రక్తపోటుపై ప్రభావం చూపుతుందని, ఫ్లోరైడ్ అవశేషాలు ఉన్నట్లయితే జుట్టు,నాడీమండలం, కంటిచూపుపై ప్రభావంచూపే అవకాశముంటుందని డాక్టర్లు చెబుతున్నారు. ప్రజారోగ్యం దృష్ట్యా ఈ మినరల్ వాటర్ ప్లాంట్ల పనితీరుపై నిఘా, నియంత్రణా వ్యవస్థను ఏర్పాటు చేసి నిబంధనలు నాణ్యత ప్రమాణాలను గాలికొదిలేసిన సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి. ●

# విపక్షాలకి అందివచ్చిన అదానీ అస్త్రం

శ్రీరామ్

ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో మార్కెట్ ఆర్థికవ్యవస్థలలో అమలుచేస్తున్న సరళీకరణ ఆర్థిక విధానాలతో కార్పొరేట్ సంస్థలు కార్పొరేట్ బిజినెస్ టైకూన్లు రాత్రికిరాత్రే బిలియనీర్ల జాబితాలో చేరిపోయి వేలకోట్ల రూపాయల సంపదను పోగేసుకుంటున్నారు. భారతదేశంలో కూడా సరళీకరణ ఆర్థికసంస్కరణలు ప్రారంభమైన తర్వాత ఎంఆర్‌టిపి ఫెరా లాంటి నియంత్రణ చట్టాలు రద్దుచేసిన తర్వాత భారతదేశం అమెరికా,చైనాల తర్వాత ప్రపంచంలో మూడవ అతి పెద్ద కుబేరులు ఉన్నదేశంగా ఎదిగింది అనేది గణాంకాలు చెప్తున్నాయి.2020లో భారతదేశంలో102మంది కుబేరులు ఉంటే 2022 నాటికి వారిసంఖ్య 166 పెరగడమే కాదు టాప్ 100మంది కుబేరుల సంపద 54.12 లక్షల కోట్లకి పెరిగింది. ఇది భారతదేశ బడ్జెట్ కంటే ఎక్కువఅని ఆక్స్‌ఫామ్ నివేదిక ఇటీవల వెల్లడించింది. 2022 మధ్యకాలంలో భారతదేశంలోని కుబేరుల ఒకరోజు సంపద 3608 కోట్లుగా ఉంది. అంటే వారి సంపద ఏస్థాయిలో వృద్ధి చెందిందో అర్థం అవుతుంది. ప్రపంచంతోపాటు భారతదేశం కూడా కొవిడ్ కష్టకాలంలో సామాన్య ప్రజలు ఉపాధి ఉద్యోగాలు ఆదాయాలు కోల్పోతే గౌతమ్ అదానీ మాత్రం ఈ మూడు సంవత్సరాల కాలంలో తన సంపదని 25 బిలియన్ డాలర్ల నుండి 125 బిలియన్ డాలర్లకి పెంచుకోవడమే కాదు ప్రతిరోజూ ఈ గుజరాతీ కార్పొరేట్ దిగ్గజం సంపద 1612 కోట్ల రూపాయలకు చేరటానికి ప్రపంచంలోనే మూడో కుబేరుడుగా ఎదగటానికి మోడీ ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహకాలు రాయితీలు ప్రభుత్వ ద్రవ్యసంస్థలు ఇచ్చిన రుణాలే అనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ రెండు కలిసి లక్ష కోట్ల రూపాయలకుపైగా అదానీగ్రూప్ ఆఫ్ కంపెనీస్‌కి అప్పులుగా ఇచ్చాయని చెబుతున్నారు. పోర్టులు, ఎయిర్‌పోర్టులు ఎనర్జీ ప్రాజెక్టులు, బొగ్గు గనులు, విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు అదానీకి కట్టబెట్టడం వలన ప్రపంచ కుబేరుల జాబితాలో చేరిపోయాడు. టాటా, బిర్లా, అంబానీ, కిర్లోస్కర్, జిందాల్ హిందూజాల కుటుంబానికి బిలియనీర్ల జాబితాలో చేరటానికి దశాబ్దాల కాలంపడితే అనతికాలంలోనే గౌతమ్ అదానీ బిలియనీర్ల జాబితాలో చేరటమే కాదు ప్రపంచంలో మూడో అతిపెద్ద కుబేరుడుగా ఎదిగిన క్రమాన్ని అమెరికాకి చెందిన పెట్టుబడుల పరిశోధక సంస్థ హిండెన్‌బర్గ్ రెండు సంవత్సరాల తన అధ్యయనం తర్వాత 88 ప్రశ్నలతో తన నివేదికను బయటపెట్టింది. గౌతమ్ అదానీ కంపెనీలో కీలక భాగస్వామి అయిన తన సోదరుడు వినోద్ అదానీ సహకారంతో 38 డొల్ల కంపెనీలు ఏర్పాటుచేసి అకౌంటింగ్‌లో మోసాలకు




పాల్పడడం ద్వారా వేల కోట్ల రూపాయలు ఆర్జించాడని హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆరోపిస్తుంది. మారిషస్ సైప్రస్ లాంటి దేశాలలో డొల్లకంపెనీలు ఏర్పాటు చేసి మోసాలకు పాల్పడినవారు అనే ఆరోపణలను అదానీ గ్రూప్ ఎదుర్కొంటుంది. 1992లో హర్షద్ మెహతా హవాలా కుంభకోణం 2001లో కేతన్ ఫరేక్ మోసాలు లాగే అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీలు మోసాలకు పాల్పడుతున్నాయని హిండెన్‌బర్గ్ సంస్థ ఆరోపణల నేపథ్యంలో లక్షల కోట్ల రూపాయల అదానీ సంపద ఆవిరవటమే కాదు ఆ ప్రభావం భారతీయ స్టాక్ మార్కెట్లపై కూడా పడింది. హిండెన్‌బర్గ్ అదానీ గ్రూప్ సంస్థలకి సంధించిన 88ప్రశ్నలకు 413 పేజీలతో సమాధానం ఇస్తూ అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ సంస్థ భారతదేశంపై చేసినదాడిగా అభివర్ణించింది. కానీ జాతీయవాదం ముసుగులో తమ తప్పిదాలను మోసాలను కప్పిపుచ్చుకోలేరని ఘాటైన స్పందన హిండెన్‌బర్గ్ ఇవ్వటం విశేషం. యూపిఏ పరిపాలనా కాలంలో 2జి స్పెక్ట్రమ్ బొగ్గు కుంభకోణాలతో అప్పటి ప్రభుత్వం తన ప్రతిష్టను కోల్పోయి అధికారానికి దూరమైంది. 2014లో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిపక్షాలు రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలులో కుంభకోణం జరిగింది అనే ఆరోపణలతోపాటు మరికొన్ని ఆరోపణలు చేసినా అదానీ లాంటి కార్పొరేట్ సంస్థలు వేలాది కోట్లరూపాయలు ఆర్జిస్తున్నా అనేక ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్ సంస్థలకు, కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తున్నా దేశంలో మోడీప్రభ మసకబారలేదు. తాము అవినీతి రహిత పాలన అందిస్తున్నామని మోడీ గర్వంగా అనేక సందర్భాలలో ప్రకటించారు. కానీ శీతాకాల బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో అదానీ గ్రూప్ కంపెనీలు అక్రమాలకు పాల్పడటానికి మోడీ సహాయసహకారాలు అందించారనే ఆరోపణలను పార్లమెంటు సాక్షిగా ఎదుర్కోవల్సి ఉంటుంది. ప్రతిపక్షాలు అదానీ అస్త్రాన్ని ఉపయోగించి ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెడుతూ నిజాలని నిగ్గుతేల్చడానికి జెపిసి( జాయింట్ పార్లమెంటరీ కమిటీ)ని వేయాలని డిమాండ్ చేస్తున్నాయి. తొమ్మిది రాష్ట్రాలకు ఎన్నికలు 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు ఈ ఆరోపణలు ప్రభుత్వాన్ని ఆత్మరక్షణలో పడేసి ఇరుకునపెట్టే అవకాశం ఉంది కాబట్టి అదానీ వ్యవహారం దేశ ఆర్థికవ్యవస్థను దెబ్బతీయంగా చర్యలు తీసుకోవడంతోపాటు ఈవ్యవహారం ప్రభుత్వ విశ్వసనీయతను దెబ్బతీయకుండా మోడీప్రభుత్వం చర్యలుచేపట్టాలి. ప్రతిక్షాలు అడుగుతున్నాయని కాదు ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా అదానీ వ్యవహారంపై పూర్తి పారదర్శకంగా వ్యవహరించాలి. అదేవిధంగా కార్పొరేట్ శక్తుల సంపదను లాభాలను కూడా ప్రజాప్రభుత్వాలు నియంత్రించాలి.చైనా జాతీయతను సవాల్ చేసేస్థాయికి ఎదిగిన యాంట్ అధినేత జాక్‌మాని చైనా తన నియంత్రణలోకి తీసుకుంది. భారత ప్రభుత్వం కూడా విశాల దేశ ప్రయోజనాల దృష్ట్యా కొన్నిసార్లు కఠిన నిర్ణయాలు తీసుకున్నప్పుడే వారు చెబుతున్న జాతీయ వాదాన్ని వారి దేశభక్తిని ప్రజలు విశ్వసిస్తారు. ●

# పల్లె రాజకీయ ముఖచిత్రంలో కన్వీనర్లే కీలకం

**- రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు**

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :**
గృహసారథులు, కన్వీనర్ల శిక్షణ కార్యక్రమాల్లో సత్తెనపల్లి నియోజకవర్గం రాష్ట్రంలోనే ముందు వరుసలో ఉందని,పల్లె రాజకీయ ముఖ చిత్రంలో గృహసారథులు, కన్వీనర్లే కీలకమని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. సోమవారం నియోజకవర్గ కార్యాలయంలో నకరికల్లు మండల గృహసారథులు, కన్వీనర్ల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని



మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు

ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వారసుడికి తెలుగులో మాట్లాడటమే రావటం లేదన్నారు. ప్రశాంతత అనే పదాన్ని ప్రశాంతి అత్తని మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎంత మంది ఎన్ని పార్టీల వారు నన్ను టార్గెట్ చేసినా ఐ డోంట్ కేర్ అన్నారు. మహానేత వై.ఎస్.రాజశేఖరరెడ్డి వెంట 1600 కిలో మీటర్లు నడిచానని, జన్‌మోహన్‌రెడ్డి పార్టీ పెట్టినప్పటి నుంచి ఆయన వెన్నంటే ఉన్నానని స్పష్టం చేశారు. పార్టీ ఆదేశించిన, సామాజిక ప్రజా చైతన్య కార్యక్రమాల్లోనూ నియోజకవర్గం జిల్లాలో అగ్రస్థానంలో ఉందన్నారు. ఏ పార్టీకి లేనంత పటిష్టమైన వ్యవస్థ మనకు ఉందన్నారు. మీరందరూ కష్టపడి పని చేస్తే రానున్న ఎన్నికల్లో మనకు అధికారం సునాయాసమేనన్నారు. వైఎస్సార్‌సీపీది సుదీర్ఘమైన ప్రయాణం అన్నారు. పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇంత పారదర్శకంగా, ఇంత పెద్ద స్థాయిలో సంక్షేమం ఏ ప్రభుత్వం అమలు చేయలేదని వివరించారు. ఏ పార్టీకి, ఏ గుర్తుకు ఓటు వేసినా వివక్షత లేకుండా సంక్షేమం, పారదర్శకంగా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గీతాహసంతి మాట్లాడుతూ మహిళా సాధికారతకు ఈ ప్రభుత్వం నిదర్శనమన్నారు. నియామక పదవుల్లోనూ అత్యధిక శాతం మంది మహిళలు ఉండటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ భవనం రాఘవరెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు జె.హరీష్, మండల ఇన్‌చార్జి మేడం ప్రవీణ్‌రెడ్డి, దూదేకుల ఆదం భాష, పలు గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### బాలల అధార్‌కార్డులు అధునీకరించే ప్రక్రియ

# జిల్లా వ్యాప్తంగా చేపట్టాలి

**- ఆధార్‌కేంద్రాలను భాధ్యతతో సమర్ధవంతంగా నిర్వహించాలి**

**బాపట్ల, ఫిబ్రవరి6, ప్రభాతవార్త :**
అధార్‌కార్డులలో పుట్టినరోజు, చిరునామాలకు దృవీకరణ లేకుండా సవరించే ప్రక్రియను అధికారులు అరికట్టాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. అధార్ అదునీకరణ మార్గదర్శకాలపై రూపొందించిన గోడప్రతులను సోమవారం జిల్లా కలెక్టర్ అవిష్కరించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ బాలల అదార్‌కార్డులు అధునీకరించే ప్రక్రియ జిల్లా వ్యాప్తంగా చేపట్టాన్నారు. ముఖ్యంగా ప్రాధమిక పాఠశాలలోని విద్యార్ధుల అధార్ అదునీకరించాలన్నారు. ఇందుకోసం ప్రత్యేక శిభిరాలను ఏర్పాటు చేయాలని అమే తెలిపారు. 36శాతం జిల్లాలో ఐదేళ్ళలోపు





గోడప్రతులనుఅ విష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

చిన్నారులకు అధార్ నమోదు కాలేదన్నారు. జిల్లాలో పుట్టిన ప్రతి ఒక్కరికి అధార్ కార్డు ఉండాలన్నారు. ఐదేళ్ళలోపు ఒకసారి 15 సంవత్సరాలకు ఒకసారి చిన్నారుల అధార్ కార్డులను విధిగా అధునీకరణ చేయాలన్నారు. పాఠశాలల్లో విద్యార్ధుల కోసం ఏ ప్రాంతంలో శిభిరాలు నిర్వహిస్తారో సంబంధిత పాఠశాలల వివరాల జాబితాను అధికారికంగా ప్రకటించాలన్నారు. అధార్ అధునీకరణ కోసం తప్పని సరిగా వేలిముద్రలతో పాటు ప్రభుత్వం జారీ చేసినదృవీకరణ పత్రాలను వెంట తెచ్చుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 477 సచివాలయాలు ఉండగా 5.1 నిష్పత్తి ప్రకారం అధార్ కేంద్రాలు జిల్లాలో నడపాలన్నారు. ప్రస్తుతం 57 వార్డు సచివాలయాల్లో అధార్ కేంద్రాలు నడుస్తున్నాయన్నారు. మరో 39 సచివాలయాల్లో అధార్ కేంద్రాలను మూడు రోజుల్లో ప్రారంబించాలన్నారు. పోస్టాఫీసుల్లో మరో 12 అధార్ కేంద్రాలు నడుస్తున్నాయన్నారు. రూ.100లకు మించి వసూలు చేస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అధార్ కేంద్రాలను బాధ్యతతో సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. బాపట్ల జిల్లాలో ఐదు నుంచి 15 సంవత్సరాల లోపు బాలలు తమ వేలిముద్రలను అధునీకరించాల్సి ఉందన్నారు. ఈ ప్రక్రియ వేగంగా జరగడానికి అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. అధార్ కార్డుల నమోదులో అవకతవకలకు అక్రమాలు జరుగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ముఖ్యంగా ప్రతి వ్యక్తి పేరు.పుట్టినరోజు, చిరునామ పలుమార్లు సవరించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అసుపత్రులలో గర్భిణీలు ప్రసూతి సమయంలో శిశువులకు అధార్ నమోదు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అధార్‌కేంద్రాల నిర్వహణలో ప్రభుత్వ నిభందనలు,మార్గదర్శకాలు పక్కాగా అమలయ్యేలా అధికారులు చూడాలన్నారు. జిల్లాస్థాయి కమిటీలో సభ్యులుగా ఉన్న అధికారులు కేంద్రాలను తనీఖీ చేయాలని, అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో కమిటి కన్వీనర్ డిఆర్ఓ కె.లక్ష్మిశివజ్యోతి, కమిటి సభ్యులు అదనపు ఎస్పీ పి.మహేష్, అధార్ రీజనల్ అఫీసర్ సుశీల్‌కుమార్, అధార్ జిల్లా కోఆర్డినేటర్ అశోక్‌బాబు, శిశు అధార్ కో ఆర్డినేటర్ వందనం, డిసిఓ వై.జ శంకర్‌నాయక్, డిఆర్‌డిఏ పిడి బి.అర్జునరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఫార్మసీ కళాశాలలో ఉత్సాహంగా ప్రెషర్స్ డే

**గుంటూరు విద్య, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :**
స్థానిక అమరావతిరోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో ఉత్సాహంగా బి.ఫార్మశీ,ఫార్మా డి మరియు డి.ఫార్మసీ కోర్సుల్లో చేరిన విద్యార్ధులకు ప్రెషర్స్ డే వేడుకలు జరిగాయని కళాశాల




ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. నాగభూషణం తెలిపారు. కార్యక్రమానికి కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు అధ్యక్షత వహించి ప్రముఖ దర్శకుడు కళాతపస్వీ కె.విశ్వనాద్ చిత్రపటానికి పుష్పాలతో అంజలి ఘటించారు. ఫ్రెషర్స్ డే సందర్భంగా సీనియర్ విద్యార్థులు తమ జూనియర్ విద్యార్ధులకు నిర్వహించిన ఆటలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థులకు కళాశాల చైర్మన్ బహుమతి ప్రధానం చేశారు. ఫార్మసీ విద్యార్థులు కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజును దుశ్శాలువ, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవికుమార్, ఫార్మాడి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, అధ్యాపకులు సిహెచ్ ప్రసాదరావు, పి.జవహర్‌బాబు, విజయభాస్కర్, విద్యార్ధులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# విజయవాడ వార్త

## స్పందన..కు 67 ఫిర్యాదులు

**విజయవాడ కార్పొరేషన్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**
సోమవారం సిటీ పోలీస్ కమీషనర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో సిపి క్రాంతి రాణా టాటా ప్రజల నుండి 67 ఫిర్యాదులను అందుకున్నారు. వీటిలో నగదు లావాదేవీలకు సంబంధించి-17, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించి-6, సివిల్ వివాదాలకు సంబంధించి-6, వివిధ మోసాలకు సంబంధించి-10, ఇంటి అద్దెకు సంబంధించి-1, త్వరగా విచారణ పూర్తి చేయాలని కోరుతూ-1, చోరీకి సంబంధించి-2, ఇతర చిన్న చిన్న వివాదాలు, సమస్యలు, సంఘటనలకు సంబంధించి 24 ఫిర్యాదులను స్వీకరించారు. వీటిని త్వరగా పరిష్కరించాలని జూం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత స్టేషన్ అధికారులను ఆయన ఆదేశించారు.



## స్పందన..కు 18 అర్జీలు

**మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**విజయవాడ కార్పొరేషన్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**
ప్రతి సోమవారం విజయవాడ మున్సిపల్ కమీషనర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ 18 ఫిర్యాదులను స్వీకరించారు.




వీటిలో పట్టణ ప్రణాళికకు సంబంధించి-14, ఇంజనీరింగ్-2, రెవిన్యూ-2 అర్జీలను స్వీకరించారు. జోనల్ కమీషనర్లు నిర్వహించిన స్పందనలో సర్కిల్-3 కార్యాలయంలో ఇంజనీరింగ్-1, సర్కిల్-1లో ఇంజనీరింగ్-1లను స్వీకరించారు. కార్యక్రమంలో అదనపు కమీషనర్(జనరల్)యం.శ్యామల, అదనపు కమీషనర్(ప్రాజెక్ట్స్)కెవి సత్యవతి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి, డిప్యూటీ కమీషనర్(రెవిన్యూ) డి.వెంకటలక్ష్మి, జాయింట్ డైరెక్టర్ (అమృత్) డాక్టర్ కెబిఎస్ఎస్ లత, సిటీ ప్లానర్ జివిజిఎస్‌వి ప్రసాద్, ఎస్ఇ నర్సింహమూర్తి, మేనేజర్ బి.శ్రీనివాసరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పేదల అభివృద్ధే నవసమాజ్ పార్టీ ధ్యేయం

**విజయవాడ, జనవరి 6, ప్రభాతవార్త :**
బహుజనుల రాజ్యాధికారం, కుల నిర్మూలన, పేదవర్గాల ఆర్థిక వెసులుబాటు, అభివృద్ధే లక్ష్యంగా నవసమాజ్ పార్టీ ఏర్పడిందని పార్టీ వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు ఊదరగొండి చంద్రమౌళి పేర్కొన్నారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో తెలుగు రాష్ట్రాల్లో పోటీ చేసి, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కావాలంటూ రాష్ట్రంలో అనేక ఉద్యమాలు సాగించామన్నారు. తెలుగుదేశం పార్టీ హింసా ప్రవృత్తిని రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తూ, పాదయాత్రలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వేలాది మంది క్రిక్కిరిసిన జన సందోహాల మధ్య సాగుతోందని, పలువురి



మరణాలకు కారణమవుతోందని రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు లేఖ ద్వారా తెలియచేశామన్నారు. వైఎస్సార్సీపి ప్రభుత్వ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేస్తునన అభివృద్ధి లక్షణాలు తమ పార్టీ ఆశయాలకు అనుగుణంగా ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ డీజిల్, వంటగ్యాస్‌పై పెంచిన అదనపు సుంకం ఎత్తివేయాలని తమ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. ఎస్సీల సంక్షేమానికి గతంలో అమలవుతున్న 27 పదకాలు ఎత్తివేసినందున, ప్రత్యమ్నాయంగా మరికొన్ని పథకాలు అమలు చేయాలని కోరామన్నారు. తమ పార్టీ 2024లో అధికారంలోకి వస్తే తమ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తామని, జగన్ ప్రభుత్వాన్ని మరోసారి బలపరచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదన్నారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ అభివృద్ధిలో అనుబంద కళాశాలల పాత్ర కీలకం

**- ప్రిన్సిపాల్స్‌తో సమావేశంలో వీసి ఆచార్య రాజశేఖర్**


**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి6, ప్రభాతవార్త:** యూనివర్సిటీ అభివృద్ధికి ఆయా అనుబంద కళాశాలల పాత్ర కీలకంగా ఉందని వీసి ఆచార్య రాజశేఖర్ అన్నారు. సోమవారం వర్సిటీలో పరిధిలో ఉన్న అనుబంద కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి యూజి పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య సంధ్యాకోల్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న వీసి మాట్లాడుతూ అనుబంద కళాశాలలపై ప్రభుత్వం దృష్టిసారించిందని ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ వారి విధుల నిర్వహణలో ప్రత్యేక చర్యలు



తీసుకోవాలన్నారు. విద్యార్థుల ప్రవేశాలు, బోధన, పరీక్షలు నిర్వహణ ప్రశాంతంగా జరిగేలా కళాశాలలు చొరవ చూపాలన్నారు. స్పాట్ వాల్యుయేషన్ సెంటర్‌లు, మూల్యాంకనం వంటి విషయాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, సిడిసి డీన్ ఆచార్య మధుబాబు, సిఇ బి.నర్సారెడ్డి, ఏసిఇ రెడ్డి ప్రకాశరావు, డిగ్రీ పరీక్షల సిటిఏ ఆచార్య బి.సత్యన్నారాయణ, కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్‌లో ప్రతిభచాటిన గ్రామీణాభివృద్ధి శాఖ విద్యార్థి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి6, ప్రభాతవార్త:** వర్సిటీలోని గ్రామీణాభివృద్ధి శాఖ విద్యార్థి వి.భాస్కరరావు విశాఖపట్నంలో జరిగిన 5వ రాష్ట్ర సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్-2023లో బంగారుపతకం సాధించాడు. లాంగ్‌జంప్‌లో ప్రథమ బహుమతి సాధించడంతో పాటు



400మీటర్ల పరుగు పందెంలో రెండవ బహుమతి కైవసం చేసుకున్నాడు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నిర్వహించిన పారాఒలింపిక్ కమిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో ప్రతిభచూపిన భాస్కరరావు పూణేలో జరిగే పోటీలకు ఎంపికయ్యాడు. ఈసందర్భంగా వీసి ఆచార్య పి.రాజశేఖర్, రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆచార్య పి.జాన్సన్, గ్రామీణాభివృద్ధి శాఖ విభాగాధిపతి ఆచార్య దివ్యతేజోమూర్తి, అధ్యాపకులు డా॥కె.సోమశేఖర్ తదితరులు భాస్కరరావును అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## నాదెండ్లలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం

**నాదెండ్ల, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** మండలంలోని నాదెండ్ల గ్రామంలో సోమవారం మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పాల్గొన్నారు. సభకు ఎంపిపి తలతోటి రాణి అధ్యక్షత వహించారు. ఈ సభలో మండల పరిధిలోని అప్పాపురం, ఎండుగుంపాలెం, అమీన్‌సాహెబ్



నాదెండ్లలో జరిగిన మా నమ్మకం నువ్వేజగన్ సభలో ప్రసంగిస్తున్న మంత్రి విడదల రజిని

పాలెం, ఇర్లపాడు, సాతులూరు, నాదెండ్ల, కనపర్రు గ్రామాలపరిధిలోని సచివాలయాలకు సంబందించిన గృహసారథులు, వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మం త్రి విడదల రజిని మాట్లాడుతూ మూడున్నర సంవత్సరాలకాలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని వారిని కోరారు. రానున్న కాలంలో జగనన్న చేపట్టిన సంక్షేమకార్యక్రమాలే ఆయనకు శ్రీరామరక్షగా నిలుస్తాయని మంత్రి పేర్కొన్నారు. సహాయం పొందిన ప్రతిఒక్కరూ జగనన్నకు అండగా నిలవాలని మంత్రి విడదల రజిని కోరారు. ఈ సమావేశంలో నాదెండ్ల జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మండల వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం దుల్హాన్ పథకంలో కొత్త నిబంధనలు పేద ముస్లింలను వంచించడమే

**ఎ కొండూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల ముందు సిఎం ప్రజా సంకల్ప యాత్రలో ముస్లిం మైనార్టీ వర్గాల పేదలకు తెలుగుదేశం ప్రభుత్వం రూ.50వేలు దుల్హాన్ పథకం కింద మంజూరు చేసిందని, దాన్ని రూ.1లక్షకు పెంచి పేద ముస్లిం ఆడ పిల్లల పెళ్లిళ్ళకు ఆదుకుంటానని ఊకదంపుడు ఉపన్యాసాల్లో హామీ ఇచ్చి తీరా రూ.50వేలు కూడా మంజూరు చేయకుండా నిలిపివేసి అసలుకే ఎగనామం పెట్టి ప్రస్తుతం కొత్తగా కొన్ని నిబంధనలు పెట్టి దుల్హాన్ పథకానికి పంగనామాలు పెట్టడం పట్ల ముస్లిం మైనార్టీ వర్గాల పేదలు ఇదేనా సిఎం గారూ మాటతప్పను మడమ తిప్పను అన్న గత మీ ఉపన్యాసాలకు అర్ధమని ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం పెళ్ళి చేసుకునే వధువు 10వ తరగతి పాసై ఉండాలని, 18 ఏళ్ల నిండాలని, ఎన్నో నిబంధనలు పెట్టి పేద మైనార్టీ ముస్లిం వర్గాలను వచించడం తప్ప, ఎన్నికల మేనిఫెస్టోలో గాని, ప్రజా సంకల్ప యాత్రలో గాని ఈ నిబంధనలు పెట్టారా సిఎం గారూ అని పేద ముస్లింలు ప్రస్తుత నిబంధనలను తీవ్రంగా ఆక్షేపిస్తున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలోని తిరువూరు, ఎ కొండూరు, విసన్నపేట, గంపలగూడెం మండలాల్లో ఈ దుల్హాన్ పథకం గత మూడేళ్ల నుండి అటకెక్కడంతో పేద ముస్లింలు తమ పిల్లల పెళ్ళిళ్లకు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా ఈ దుల్హాన్ పథకంలో ప్రస్తుతం కొత్తగా పెట్టిన నిబంధనలు ముఖ్యంగా 10వ తరగతి పాసై ఉండాలనే నిబంధన తొలగించి రూ.1లక్ష చొప్పున ఈ పథకాన్ని అమలు చేసి ఆదుకోవాలని, లేని పక్షంలో రాబోయే ఎన్నికల్లో వైసిపికి తగిన గుణపాఠం చెపుతామని నియోజకవర్గంలోని 4 మండలాలకు చెందిన ముస్లిం మత పెద్దలు, ముస్లిం మైనార్టీ వర్గాల పేద ప్రజలు హెచ్చరించారు.

## వైభవోపేతంగా అతావుల్లా బాబా తేర్‌వీ షరీఫ్

**వేమూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :**
సూఫీ ఆధ్యాత్మిక శిఖరం నిరతాన్న దాత, శాంతి ప్రదాత నఖీబుల్ ఔలియా హజరత్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ బొగ్దాది బాబా (ర.అ) వారి తేర్‌వి (13) షరీఫ్‌ను సోమవారం వేమూరు మండలం జంపని గ్రామంలోని ఎఏబిఎస్‌టిఏ దర్బార్‌లో ఫౌండర్



అతామొహమ్మద్ నిజాముద్దీన్ నిజామి షాతాజ్ ఖాదరీ అత్యంత వైభవోపేతంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హజరత్ అతావుల్లా బాబా వలి అల్లా చూపిన సూఫీ మార్గదర్శకం ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలని, అతావుల్లా బాబా మార్గదర్శకం ప్రేమ, శాంతి, పరమత సహనం, లౌకికవాదం, పునాదులపై సూఫీ ప్రేమతత్వం అనుసరణీయమని 'నిజాంబ' అన్నారు. ఈ సందర్భంగా ఎఏబిఎస్‌టిఏ దర్బార్‌కు కులమతాలకతీతంగా వచ్చిన భక్తులకు లంగర్ షరీఫ్ 'నిజాంబ' అతావుల్లా బాబా దివ్య ఆశీస్సులతో పెద్ద ఎత్తున నిర్వహించి అన్నిదానాల్లో కంటే అన్నదానం మిన్న మానవసేవే మాధవ సేవ అన్న బాబా వారి స్ఫూర్తిని కొనసాగిస్తూ, బాబా వారి మిషన్ ఎద్దైతో ఉందో దాన్ని ప్రళయదినం వరకు కొనసాగిస్తామని 'నిజాంబ' తెలిపారు.

## దర్బార్‌లో భక్తులకు అన్నదానం

**ఎ కొండూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** ప్రఖ్యాత సూఫీ మహాత్ముడు, నఖీబుల్ ఔలియా సూఫీ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ బాబా ప్రతి నెల చాంద్రమాసం నెలవంక 13వ తేదీ తేర్వీ షరీఫ్ దివ్య పుణ్యతిధిని అత్యంత భక్తి శ్రద్దలతో ఆదివారం సాయంత్రం ఎన్‌టీఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఏఎంటికె దర్బార్ మరియు విజయనగరం గురు సన్నిధి అయిన



బాబా ఖాదర్ ఔలియా దర్బార్‌లలో ఘనంగా నిర్వహించారు. చీమలపాడు దర్బార్ పీఠాధిపతి ఈతర్ సమర్పించి దివ్య ఆశీస్సులు పొందారు. అనంతరం లంగర్ షరీఫ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేశ సమైక్యతకు మత సామరస్యానికి సోదరభావానికి, ప్రేమ తత్వానికి, లౌకిక వాదానికి సూఫీ మహనీయుల దర్బార్ వేదికగా నిలిచి మనిషి మానవత్వంతో నింపి మనిషిగా తయారు చేసే ఫ్యాక్టరీలు మహనీయుల దర్బార్‌లు అని పీఠాధిపతి అన్నారు. బాబా ఆధ్యాత్మిక మార్గాన్ని అనుసరించి వారి అడుగుజాడల్లో నడవాలని, బాబా చూపిన మార్గమే మనకు ఇహపర లోకాల్లో ముక్తికి సోపానాలని, ఉద్బోధించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పీర్ జాద జాఫర్ షరీఫ్, ఖాదర్ బాబు, బొగ్దాది బాబా వారి భక్తులు పాల్గొన్నారు.

## సభ్యత్వ కార్యక్రమాన్ని వేగవంతం చేయండి

**చాట్రాయి, ఫిబ్రవరి6, ప్రభాతవార్త** పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని వేగవంతం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నూజివీడు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు బొడ్డు వేణుగోపాలరావు అన్నారు. సోమవారం చాట్రాయిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయగా ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల సమయం దగ్గర పడుతున్నందున కార్యకర్తలు చురుగ్గా పనిచేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. అధికార పార్టీ ఆగడాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించి ప్రతి గ్రామంలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఆయన చెప్పారు. ఓటర్లు జాబితాను ఇప్పటికీ పూర్తి చేయని వారు వెంటనే చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి చాట్రాయి మండల ప్రధాన కార్యదర్శి పలగాని దుర్గారావు అద్యక్షత వహించగా ఏలూరు జిల్లా తెలుగురైతు ప్రధానకార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, రాయవరపు పుల్లారావు, కమ్ముల కొండలరావు, కృష్ణారావుపాలెం సర్పంచ్ చిమటబోయిన పుల్లారావు, తల్లాడ శ్రీనివాసరావు, చాగంటి బుచ్చిబాబు, మరిడి చిన అప్పారావు, మంచిన పూర్ణచంద్రరావు, తేనేటి వేణు, చింతా చెన్నారావు పాల్గొన్నారు.



**రెండో వర్గం డుమ్మా** ఇదిఇలావుండగా ఈ సమావేశానికి చాట్రాయి మండలంలోని తెలుగుదేశం పార్టీ రెండో గ్రూపు డుమ్మా కొట్టింది. మండల పార్టీ అధ్యక్షులుతో పాటు పలువురు నాయకులు ఈ సమావేశానికి హజరు కాలేదు. పార్టీని బలోపేతం చేయాలంటే పార్టీలో క్రమశిక్షణతో పాటు గ్రూపులు లేకుండా ఉండాల్సి ఉండగా దీనికి భిన్నంగా చాట్రాయి మండలంలో సమావేశాలు నిర్వహిస్తున్నారు. పార్టీ హైకమాండ్ కూడా ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నట్లుగా కనపడటం లేదు. దీనితో గ్రూపు తగాయిదాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఎన్నికలు ఏడాది అయినప్పటికీ పార్టీలో ఎటువంటి క్రమశిక్షణ లేకుండా నూజివీడు నియోజకవర్గంలో పార్టీ కొనసాగుతోంది.

# ప్రజాసంక్షేమమే వైకాపా లక్ష్యం

## -మంత్రి మేరుగ నాగార్జున

**అమృతలూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి లక్ష్యం అని, ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామని రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. సోమవారం మండలపరిధిలోని గోపయపాలెం, మాతిపాలెం గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం



కార్యక్రమానికి వచిచన మంత్రి నాగార్జునకు మండల, గ్రామస్థాయి ప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. గత 3 సంవత్సరాల కాలంలో ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలద్వారా ఎంత మేరకు లబ్ది చేకూరిందో తెలుపుతూ కరపత్రంద్వారా వివరించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయాలేదా అని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మొపర్రు గ్రామంలో రూ.40లక్షలతో నిర్మించిన సచివాలయాన్ని నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జునరావు, ఎంపిపి రాపర్ల నరేంద్రకుమార్, గ్రామసర్పంచ్ కొండపల్లి కిరణ్, అమర్తలూరు గ్రామ సర్పంచ్ దేవరకొండ రాము, బోడపాడు మాజీ సర్పంచ్ గేరా ప్రతాప్కుమార్, అజయ్కుమార్, విజయభాస్కర్, సునీల్, భాస్కర్, మోతుకూరి హరిబాబు, మండల, గ్రామ స్థాయి నాయకులు, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్పందన అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలి

## ప్రతి గురువారం జిల్లా స్థాయి అధికారులు గ్రామాల్లో పర్యటించాలి

**బాపట్ల,ఫిబ్రవరి6,ప్రభాతవార్త :** స్పందన కార్యక్రమంలో వచ్చినఅర్జీలనుక్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అదేశించారు. స్థానిక జిలా ్ల కలెక్టర్ కార్యాలయంలోనిస్పందనసమావేశపు మందిరంలో సోమవారం స్పందన కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ మాట్లాడుతూ జిల్లాలో స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను వెంటనే సంబందిత అధికారులచే విచారణ చెపట్టాలన్నారు. స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను అర్థవంతంగా పరిష్కరించాలన్నారు. జిల్లా అధికారులు తప్పనిసరిగా గురువారం గ్రామాల్లో పర్యటించాలన్నారు. శనివారం



స్పందన కార్యక్రమంలో పిర్యాదు దారుల అర్జీలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

గృహ నిర్మాణాల లే ఔట్స్ వారిగా కేటాయించిన అధికారులు జగనన్న లే ఔట్స్ పరిశీలించాలని అమె సూచించారు. జిల్లాలో అన్ని శాఖల అధికారులు ముఖ అదారిత హాజరు యాప్ ద్వారా నూరు శాతం చేయాలన్నారు.అనంతరం ఇంటింటికి మునగ మొక్కలు పంపిణి కార్యక్రమం కింద జిల్లా అధికారులకు కలెక్టర్ మునగ మొక్కలను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదికారి లక్ష్మిశివజ్యోతి,డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్ ,డ్వామా పిడి అబ్దుల్ సత్తార్,పశుసంవర్ధకశాఖ జెడి హానుమంతరావు,మత్స్యశాఖ జెడి సురేష్,. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదికారి విజయమ్మ,ఫౌర సరఫరాశాఖ డిఎం శ్రీలక్ష్మి,డిఎస్ఓ విలియమ్స్,తదితరులు పాల్గొన్నారు.

# స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## స్పందన పిర్యాదులపై చట్ట పరంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలి

**బాపట్ల,ఫిబ్రవరి6,ప్రభాతవార్త :** స్పందన పిర్యాదుల పై చట్ట పరమైన విచారణ జరిపి బాధితులకున్యాయం చేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అదికారులను అదేశించారు.స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల ప్రజలు జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి తమ సమస్యలను స్వయంగా తనకు తెలియజేయవచ్చునన్నారు. స్పందన లో వచ్చిన ప్రతి పిర్యాదు దారుల సమస్యలను అయన




స్వయంగా పరిశీలించి సంబందిత పోలీసు అధికారులతో మాట్లాడి ఫిర్యాదులపై చట్ట పరంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలన్నారు.స ్పందనలో పిర్యాదు చేసిన వ్యక్తి పదే పదే పోలీసు స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన, పరిస్థితులు ఉండకూడదని పోలీసు అధికారులో స్వయంగా బాధితుల వద్దకు వెళ్ళి అ ప్రదేశంలో విచారించి సకాలంలో చట్ట పరిదిలో పిర్యాదుల సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం చేయ్యాలన్నారు.స్పందన కార్యక్రమానికి వివిధ సమస్యలతో కూడిన 39 మంది ఫిర్యాదు దారులు అర్జీలను అందించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్,స్పందన ఇన్స్పెక్టర్ వి.మాలకొండయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సొంతబాబాయి హత్యకేసు విచారణకు మూడున్నరేళ్ళా!

## - మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, ఫిబ్రవరి 6,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి నుంచి ఎమ్మెల్యే స్థాయి వరకు రాష్ట్రంలో అభివృద్ధిని గాలికొదిలేసి అక్రమ సంపాదనే ధ్యేయంగా పనిచేయడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక 18వ వార్డులోని లిటిల్జెమ్స్ విద్యాశ్రమ్ స్కూల్లో సోమవారం రాత్రి జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో ముఖ్యమంత్రికి చెందిన వ్యక్తుల ప్రమేయం ఉందన్నారు. హత్యను గుండె పోటుగా చిత్రీకరించి సాక్ష్యాలను తారుమారు చేశారన్నారు. వివేకానందరెడ్డి హత్య కేసులో ఎన్నికల ముందు సిబిఐ విచారణ కోరిన జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చాక సిబిఐ విచారణ అవసరం లేదని పిటీషన్ను వెనక్కు తీసుకోవడంలోని ఆంతర్యమేమిటని ప్రశ్నించారు.సొంత బాబాయి హత్య కేసు విచారణ జరగడానికి మూడున్న



సంవత్సరాలు కాలం పట్టిందంటే ఈ ప్రభుత్వం ఏ విధంగా పనిచేస్తుందో అర్థమవుతుందన్నారు. సీఎం వస్తున్నారంటే చెట్లు కొట్టేయడం ఏంటో అర్థం కావడం లేదన్నారు. పట్టణంలో ఏదో ఒక ప్రైవేట్ కార్యక్రమానికి సీఎం వస్తున్నారని, ఆయన వచ్చే మార్గంలో చెట్లను కొట్టేయడం సరైన విధానం కాదన్నారు. వైజాగ్ వెళ్తున్నారంటే వైజాగ్లో కూడా అదే విధంగా చెట్లును కొట్టేశారని, ఆ చెట్లు పెరిగి పెద్దవి కావడానికి ఎన్నేళ్ళు పట్టిందో కూడా తెలుసుకోకుండా చెట్లను కొట్టేయడం ఏంటని ప్రశ్నించారు. అంటే ముఖ్యమంత్రి భయంతో జీవనం సాగిస్తున్నారని అర్థమవుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అభివృద్ధిని పక్కనపెట్టి దోపాడికే పరిమితమై పరిపాలన సాగిస్తున్నారన్నారు. నియోజకవర్గాన్ని దోపిడీలు చేసేందుకు, దౌర్జన్యాలు చేసేందుకు అభివృద్ధిలోకి తీసుకెళ్తున్నారన్నారు. గుంటూరు పట్టణానికి చెందిన నరేంద్రకుమార్ అనే వ్యాపారి కిడ్నాప్ వ్యవహారంలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ప్రమేయముందన్నారు. కిలారి వెంకట రోశయ్య పలుకుబడి, పరపతి ఉపయోగించి వసూళ్ళకు పాల్పడుతున్నాడన్నారు. మిర్చి వ్యాపారి కిడ్నాప్ వ్యవహారంలో పొన్నూరుకు సంబంధించిన ఇద్దరు వ్యక్తుల ప్రమేయం ఉన్నట్లు చెప్పారు. గతంలో బియ్యం వ్యాపారి బర్నబాస్ హత్య కేసులో కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య, మరో ఇద్దరి ప్రమేయం ఉందని చెప్పినా పోలీసులు మాత్రం నిమ్మకుండి పోవడం విచారకరమన్నారు. బర్నబాస్ హత్యకేసు, మిర్చి వ్యాపారి కిడ్నాప్ వ్యవహారంలో ప్రధానమైన వారిని వదిలేయడం పోలీసుల చర్య ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి నుంచి ఎమ్మెల్యేల వరకు అధికారం అంటే దోపిడీ కోసమే అన్న విధానాన్ని ఖండిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో జాలాది కోటేశ్వరరావు, లక్ష్మీ సుభాషిణి, బండలమూడి బాబూరావు, బొర్రు రామారావు, పఠాన్ అహ్మద్ఖాన్, షేక్ బాజిసాహెబ్, అనిశెట్టి వీరబాబు తదితరులున్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలు

## - ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు, ఫిబ్రవరి 6,ప్రభాతవార్త:** ఆధ్యాత్మికతతో మనస్సుకు ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. మండల పరిధిలోని మాచవరం గ్రామంలోని బ్రహ్మంగారి దేవాలయంలో జరుగుతున్న ఉత్సవాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయం కమిటి సభ్యులు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యకు ఘన స్వాగతం పలికారు.



తొలుత గ్రామంలోని అభయ వీరాంజనేయస్వామివారిని దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి మాట్లాడుతూ దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలన్నారు. ఎమ్మెల్యే కిలారి వెంట నాయకులు దాసరి నారాయణరావు, ఆకుల వెంకటేశ్వరరావు, భవనం వంశీరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పట్టా పొందినవారు నిర్మాణాలు చేపట్టాలి

**పొన్నూరు, ఫిబ్రవరి 6,ప్రభాతవార్త:** జగన్న కాలనీల్లో ఇంటి నివేశన స్థలం పట్టా పొందిన ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణాలను చేపట్టాలని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య కోరారు. చేబ్రోలు మండల పరిధిలోని తోట్లపాలెం గ్రామంలో విఆర్వో స్వచ్ఛంద సంస్థ సహకారంతో జగనన్న కాలనీల్లోపలు గృహాల నిర్మాణాలకు సోమవారం ఎమ్మెల్యే కిలారి శంఖుస్థాపన చేశారు. ప్రతి పేదవాడికి సొంతిల్లు ఉండాలన్నదే ఈ ప్రభుత్వం లక్ష్యమన్నారు. లబ్దిదారులకు చేయూతనిచ్చేందుకు స్వచ్ఛంద సంస్థ ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని గుర్తించాలన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఇవ్వనన్ని ఇంటి నివేశన స్థలాలను ఇచ్చిన ఘనత ఒక్క జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. ఇంటి నిర్మాణాలు చేపట్టే ప్రతి లబ్దిదారునికి ప్రభుత్వం



రూ.1.80లక్షలు అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జడ్పీ ఉపాధ్యక్షురాలు అనూరాధ, ఎంపిపి కొక్కిలిగడ్డ సాహితి, కుర్రా పాములు, ఆకుల వెంకటేశ్వరరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైఫల్యాలను ఎండగట్టేందుకే ఇదేం ఖర్మ కార్యక్రమం

## - మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, ఫిబ్రవరి 6,ప్రభాతవార్త:** ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు, ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు,ఈ రాష్ట్రాన్ని రక్షించేందుకే టిడిపి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. పట్టణంలోని 18వ వార్డులో సోమవారం ఇదేం ఖర్మ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ప్రభుత ్వం నుంచి అందే పలు పథకాల గురించి ఆరా తీశారు. అయితే కొంత మంది ప్రభుత్వం ఏదో ఒక సాకుతో పథకాలను అర్హులకు కూడా నిలిపివేస్తుందని



నరేంద్రకుమార్ వివరించారు. వార్డుల్లో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న రీతిగా ఉన్నాయని నరేంద్రకు వార్డు ప్రజలు వివరించారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో వేసిన రోడ్లే తప్ప ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ నాలుగేళ్ళలో చేసిందేమీ లేదన్నారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యను వార్డు ప్రజలు రోడ్డు వేయమని అడిగితే ప్రజలు కొంత చెల్లిస్తే, ప్రభుత్వం కొంత చెల్లించి రోడ్డు వేస్తామని చెప్పినట్లు చెప్పారన్నారు. ప్రజలు కొంత భరించే టట్లయితే ఇక ప్రభుత్వం ఎందుకని ప్రశ్నించారు. పట్టణం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత మునిసిపాలిటీది, ప్రభుత్వానిదేనన్నారు. ఇలాంటి సంస్కృతిని ఈ ప్రభుత్వ హయాంలోనే చూస్తున్నామన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైకాపాను బంగాళాఖాతంలో కలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు పఠాన్ అహమ్మద్ఖాన్, బండ్లమూడి బాబూరావు, నాయకులు మాదల వెంకటేశ్వరరావు, చెన్నుపాటి భాస్కర్, అనిశెట్టి వీరబాబు, దాసరి విజయ్కుమార్, లక్ష్మీనారాయణచౌదరి, చలమశెట్టి సీతారామయ్య, బొర్రు రామారావు, గరిగంటి సాయిబాబు, బొప్పన సుబ్బారావు, పఠాన్ ఫిరోజ్ఖాన్, షేక్ బాజిసాహెబ్, యరసాని శ్రీరామమూర్తి, కత్తుల రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకన్న ఖిద్మత్ టీమ్

## --విశాలాంధ్ర మాజీ జర్నలిస్టు చిమ్మన నాగభూషణం తనయునికి అంత్యక్రియలు

**మంగళగిరి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** నగరానికి చెందిన ఖిద్మత్ టీమ్ సభ్యులు మరోమారు మానవత్వాన్ని చాటుకున్నారు.అంధుడైన మాజీ జర్నలిస్టు తనయునికి అంత్యక్రియలు పూర్తిచేశారు.వివరాల్లోకి వెళితే...మంగళగిరి నగరానికి చెందిన సీపీఐ పార్టీ ప్రధాన కార్యదర్శి,చేనేత విభాగం నాయకులు,విశాలాంధ్ర దినపత్రిక మాజీ జర్నలిస్టు చిమ్మన నాగభూషణం తనయుడు చిమ్మన రామలింగేశ్వరరావు(55) రెండు రోజుల క్రితం అనారోగ్యానికి గురి కాగా ఖిద్మత్ టీమ్ సభ్యులు చికిత్స నిమిత్తం విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా సోమవారం తెల్లవారుజామున మృతిచెందాడు.బంధువులు ఎవరు అతనికి అంత్యక్రియలు నిర్వహించేందుకు ముందుకు రాలేదు.దీంతో సమాచారం అందుకున్న ఖిద్మత్ టీమ్ సభ్యులు విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకొని రామలింగేశ్వరరావు భౌతికకాయాన్ని మంగళగిరి స్మశాన వాటికకు తరలించి అంత్యక్రియలు పూర్తిచేశారు.కాగా మాజీ జర్నలిస్టు తనయునికి అంత్యక్రియలు నిర్వహించిన ఖిద్మత్ టీమ్ సభ్యులను పలువురు అభినందించారు.

# సూర్యలంక తీర ప్రాంతంలో చిరుతపులి సంచారం.,,

**బాపట్ల,ఫిబ్రవరి6,ప్రభాతవార్త :**

బాపట్ల మండల పరిదిలోని సూర్యలంక సముద్రతీర ప్రాంతంలోగల అడివిలో చిరుత పులి సంచరిస్తున్నట్లు ప్రచారం.ఈ ప్రచారంతో బాపట్ల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. చిరుత పులి సంచరిస్తున్నట్లు వస్తున్న పలు ప్రచారాలతో ఫారెస్టు అధికారులు ఉదయం నుంచి అటవీప్రాంతంలో గాలింపు చర్యలు చెపట్టారు.ఎక్కడా పులి సంచరిస్తున్నట్లు అనవాళ్లు కూడా కనిపించలేదని అదికారులు తెలిపారు.ఫారెస్టు ప్రాంతంలో ఎక్కువగా జంగుపిల్లులు తిరుగుతుంటాయని రాత్రి సమయంలో వాటిని చూసి పులి అనుకున్నారేమోనని అధికారులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.అసలు పులి బాపట్ల ఫారెస్టుకు వచ్చే అవకాశం లేదని ఎది ఏమైన ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఫారెస్టు అదికారులు తెలియజేసారు.

# అశీర్వాదం మృతి తీరని లోటు

**బాపట్ల,ఫిబ్రవరి6,ప్రభాతవార్త :** బొడ్డు అశీర్వాదం మృతి తీరనిలోటని శాసన సభ్యులు కోనా రఘుపతి అన్నారు.మండల పరిదిలోని చుండూరు పల్లి గ్రామానికి చెందిన విశ్రాంత అర్టీసీ కండెక్టర్,ఏఈఎల్సి బోడిపాలెం ప్యారీస్ డెలిగేట్ బోడ్డు అశీర్వాదం సంతాప సభను సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న శాసనసభ్యులు కోనా రఘుపతి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు కోకి రాఘవరెడ్డి,ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు వడ్డిముక్కల డేవిడ్,బొడ్డు ప్రకాశం,రాజు,కనకయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి జనసైనికుడు కుటుంబానికి భరోసా జనసేన అధినేత పవన్కళ్యాణ్

**కర్లపాలెం,ఫిబ్రవరి6,ప్రభాతవార్త :**

బాపట్ల నియోజకవర్గంలో కర్లపాలెం మండల దమ్మన్నవారి పాలెంలో మనజనసైనికుడు గుర్రపు శాల భరత్చంద్ర రోడ్డుప్రమాదానికి గురైయ్యాడు.ఈ విషయం తెలుసుకున్న జిల్లా అద్యక్షులు గాదే వెంకటేశ్వరరావు అతను జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకొని ఉన్నందున అతనికి హాస్పటల్ ఖర్చుల



నిమిత్తం రూ.50వేల రూపాయల చెక్కును రాష్ట్ర అధ్యక్షులు పవన్కళ్యాణ్ పంపించటం జరిగింది.ఈ నగదు చెక్కునుజిల్లా అధ్యక్షులు గాదే వెంకటేశ్వరరావు దమ్మన్నవారిపాలెం కు వచ్చి బాధితుడికి నగదు చెక్కును అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అడపా మాణిక్యాలరావు, నారదాసు రామచంద్రప్రసాద్,తులసీకుమారి,శివన్నారాయణ,మేకల రామయ్యయాదవ్,అప్పారావు, మండలఅధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ,మండల ఉపాధ్యక్షులు చిలకల సురేంద్రబాబు,గ్రామ అధ్యక్షులు మడసాని బాలాజి,దమ్మన్నవారిపాలెం గ్రామ పెద్దలు,మహిళలు,జనసైనికులు,పాల్గొన్నారు.

# నేడు మండల పరిషత్ సమావేశం

**పొన్నూరు, ఫిబ్రవరి 6,ప్రభాతవార్త:**

పొన్నూరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో మంగళవారం ఉదయం 10.30గంటలకు జరుగుతుందని ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు, ఆయా శాఖలకు సంబంధించిన పూర్తి సమాచారంతో హాజరుకావాలని కోరారు. సమావేశంలో అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపిటీసి సభ్యులు పాల్గొనాలని ఆమె కోరారు.

# న్యాయం చేయండయ్యా....!!

**పొన్నూరు, ఫిబ్రవరి 6,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని జడవల్లి గ్రామానికి చెందిన పిల్లి అరుణ తన ప్రహరీ గోడను దురుద్దేశంతో కూల్చేందుకు సర్పంచి, కార్యదర్శి సిద్ధమయ్యారని తనకు న్యాయం చేయాలంటూ తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో అర్జీ అందజేశారు. నా భర్త స్వర్గస్థులైనందున మా మామ గారి నుండి వచ్చిన ఉమ్మడి ఆస్తిని నేను, నా బావగారైన పిల్లి సంసోను ఇరువురం చెరి సమానంగా 10నెలల క్రితం పంచుకొన్నట్లు తెలిపారు. నా వాటాకు వచ్చిన ఆస్థిలో రెండున్నర గజాలు వదలివేసి ప్రహరీగోడ నిర్మాణం చేసుకొన్నట్లు తెలిపారు. ప్రస్తుతం నా బావ కుమారుడు సర్పంచి కావడంతో సెక్రటరీ ఇరువురు కలిసి ప్రహరీగోడ కింద కాలువ తీయాలి గోడ పడగొట్టాలని మొన్న నా ఇంటికి మార్కింగ్ ఇచ్చారు. దీని వల్ల నాకు నష్టం జరుగుతున్నది. ఈ విషయంలో తనకు న్యాయం చేయాలని పిల్లి అరుణ స్పందనలో తహశీల్దార్కు వినతిపత్రం అందజేసింది.

**నెల రోజుల క్రితమే నోటీసులిచ్చాం: ఈఓపిఆర్డీ శివ సుబ్రహ్మణ్యం**

రోడ్డుకు ఇరువైపులా కాలువలు నిర్మాణం చేసేందుకు మార్కింగ్ ఇవ్వడంతోపాటు నోటీసులు కూడా ఇచ్చామని, పిల్లి అరుణ ప్రహరీగోడ పంచాయితీ స్థలంలో ఉన్నందున తొలగించేందుకు అవసరమైన ప్రక్రియను పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. నెల రోజుల నుంచి సమయాన్ని వృధా చేసి ప్రస్తుతం అడ్డుపడడం సరైన విధానం కాదు.

# పేదలకు దుప్పట్లు పంపిణీ

## -పీపుల్స్ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ ఛైర్మన్ గూడవల్లి

**పొన్నూరు, ఫిబ్రవరి 6,ప్రభాతవార్త:** పేదలను ఆదుకొనేందుకు ప్రతి ఒక్కరూ ముందకు రావాలని పీపుల్స్ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ ఛైర్మన్ గూడవల్లి గంగాధరరావు కోరారు. నిడుబ్రోలు షాలోమ్ మందిరంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పేదలను, ఆపదలో వున్నవారిని,అవసరార్ధులను ఆదుకోవడం మానవ ధర్మమన్నారు. ప్రతి ఒక్కరూ సంపాదించిన సొమ్ములో కొంత భాగాన్ని దానధర్మాలకు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు వినియోగించాలన్నారు. పేదలకు సేవ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మిక్కిలి సత్య, శ్రీరామ్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్రంలో ఎన్నికల యుద్ధం మొదలైంది...

# వైకాపా ప్రభుత్వ పతనం ప్రారంభమైంది

## - మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** రాష్ట్రంలో యుద్ధం మొదలైందని..ఇక జగన్ ప్రభుత్వ పతనం ప్రారంభమైందని మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు విమర్శించారు. జాతీయ తెదేపా ప్రధాన కార్యదర్శి నారా లోకేష్బాబు యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ సోమవారం సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ళ గ్రామం నుండి నకరికల్లు మండలం నర్సింగపాడు గ్రామంలోని శివాలయం వరకు నియోజకవర్గ తెదేపా శ్రేణులతో కలిసి వై.వి.ఆంజనేయులు సంఘీభావ పాదయాత్ర ప్రారంభించారు. ముందుగా అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్థానిక శివాలయం గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు, తెలుగు మహిళలు గుమ్మడికాయలతో దిష్టి తీసి అనంతరం పాదయాత్రగా ముందుకు సాగారు. పాదయాత్రలో మహిళలు అడుగడుగునా హారతులిచ్చి వీర తిలకం దిద్దుతూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వై.వి.ఆంజనేయులు మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు జగన్రెడ్డి పాదయాత్ర సమయంలో అందరిని ఉద్ధరిస్తానంటే నమ్మి ఓట్లేశారని అవసరం తీరి అధికారంలోకి వచ్చాక ఎడా పెడా పన్నులు వడ్డిస్తూ పేద ప్రజలను నిలువు దోపిడి చేస్తున్నారన్నారు. మూడున్నర సంవత్సరాల్లో ఒక్క కంపెనీ అయినా జగన్ రెడ్డి తెచ్చాడా ?, జాబ్ క్యాలెండర్ ఒక్కటైనా ప్రకటించాడా ?, ఏపిలో ఉన్న కంపెనీలన్నీ జే ట్యాక్స్ కట్టలేక పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు మూడున్నరేళ్ళుగా ఈ రాష్ట్రంలో బ్రతకలేమని, ఎప్పుడు ఈ ప్రభుత్వం ముగుస్తుందోనని ఎదురు చూస్తున్నారన్నారు. లోకేష్బాబు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించేందుకు యువగళం పాదయాత్ర చేస్తుంటే అడుగడుగునా ప్రభుత్వం పోలీసులతో ఆటంకాలు సృష్టిస్తున్నారన్నారు. ఇలాంటి చీకటి జీవో-1ను తెచ్చి ప్రతిపక్షాల గొంతు నొక్కాలని, ఆ జీవో వల్ల యువగళం ఆగదన్నారు.



లోకేష్ యువగళం పాదయాత్రకు ఉవ్వెత్తున ఎగిసిపడుతూ నిరంతరంగా కొనసాగుతోందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తుల వెంకటస్వామి, గాదిదపాటి చిన్నబ్బాయి, బైరా తిరుపతిరావు, లింగిశెట్టి సూరిబాబు, ఉన్నం శ్రీను, చిమటా అనీల్, పోట్ల వెంకటేష్, చిలకా రాజేంద్ర, చిలక పూర్ణ, బద్దుల హనుమంతరావు, రాయుడి అప్పారావు, రాయుడి శ్రీను, నల్లబోతు రాములు, రాయుడి కోటయ్య, ఒర్సు గురవయ్య, వల్లెపు బ్రహ్మయ్య, బోరుపోతు సామియేలు, చల్లా కుటుంబరావు, ఒర్సు ఆంజనేయులు, రావిపాటి దేవేంద్రరావు, సర్పంచ్లు చంద్రశేఖర్, యల్లమంద, పోట్ల ఆంజనేయులు, రామమోహన్రావు, మల్లేశ్వరరావు, స్వామి, కబ్బయ్య, వెంకటరావు, కిరణ్, ప్రసాద్, సత్తెనపల్లి రూరల్, పట్టణ, రాజుపాలెం, ముప్పాళ్ళ, నకరికల్లు మండలాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టిడ్కో గృహాలకు మాష్టర్‌ప్లాన్ ప్రకారం డ్రైనేజి నిర్మాణం ఎందుకు చేయడంలేదు

**చిలకలూరిపేట,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:** తెలుగుదేశం ప్రభుత్వం హయంలో నిర్మించిన 5వేల టిడ్కో గృహాలకు నాడు పెండింగ్‌లో ఉన్న డ్రైనేజి కాలువను నాలుగేళ్లు గడుస్తున్నా ఇంతవరకు మాష్టర్‌ప్లాన్ ప్రకారం నిర్మించకుండా లబ్దిదారులకు వైసిపి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుందని మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు, టిడిపి కౌన్సిలర్లు విమర్శించారు. సోమవారం ఆ గృహాలను పరిశీలించడానికి టిడిపి కౌన్సిలర్లు, పార్టీ నాయకులు టిడ్కో గృహాల వద్దకు వెళ్లారు. కాగా వారిని పట్టణ సిఐ జి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో పట్టణ ఎస్ఐలు మోహన్, ఫిరోజ్‌లు అడ్డుకున్నారు. ఎందుకు అడ్డుకుంటున్నారని వారు పోలీసు అధికారులను ప్రశ్నించారు. అప్పటికే లోపల మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, వైసిపి కౌన్సిలర్లు ఉన్నారని వారు వచ్చిన తరువాత



లోనికి వెళ్లమని పోలీసు అధికారులు తెలిపారు. ఈ విషయంపై పోలీసులకు, టిడిపి కౌన్సిలర్లకు కొంచెంసేపు వాగ్వివాదం జరిగింది. మున్సిపల్ కౌన్సిలర్లగా ప్రజలచేత ఎన్నుకోబడిన తమకు ప్రజలకోసం నిర్మించిన గృహాలను పరిశీలించే అధికారం ప్రజలిచ్చారని, వైసిపి కౌన్సిలర్లు ఉన్నా మీకు ఇబ్బంది ఎమిటని ప్రశ్నించారు. ఈ సమయంలో విషయం తెలుసుకున్న మున్సిపల్‌ఛైర్మన్ బయటకు వచ్చి టిడిపి కౌన్సిలర్లను తోడ్కొని గృహాలలోపలికి తీసుకువెళ్లారు అనంతరం టిడిపి కౌన్సిలర్లు గృహాలను, డ్రైనేజి పరిస్ధితులను. విద్యుత్ సౌకర్యం, గృహాలలో ఫ్లోరింగ్, ఇంటిచుట్టూ పెరిగిఉన్న పిచ్చిచెట్లు, చెదలుపట్టిన దర్వాజాలు దర్శనమిచ్చాయని వారు ఆరోపించారు. కొన్ని ప్లాట్లులలో ఫ్లోరింగ్ పూర్తిగా దెబ్బతిన్నదన్నారు. ఇప్పటికైనా మాష్టర్‌ప్లాన్ ప్రకారం డ్రైనేజి నిర్మాణం చేపడితేనే ఆ గృహాలలో నివాసం ఉండేవారికి డ్రైనేజి ఇబ్బందిలేకుండా ఉంటుందని టిడిపి కౌన్సిలర్లు తెలిపారు. మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు నిర్మించిన టిడ్కో గృహాలను అప్పుడే ప్రజలకు ఇస్తే ఆయనకు పేరు వస్తుందన్న దురుద్దేశంతో ఇప్పటివరకు మూడున్నర సంవత్సరాలపాటు లబ్దిదారులకు ఇవ్వకుండా, కనీస మౌళిక వసతులు కల్పించకుండా స్ధానిక శాసనసభ్యురాలు,మంత్రి తాత్సారం చేశారని వారు ఆరోపించారు. టిడిపి నేతలను నిలువరించే తెలివితేటలు డ్రైనేజి కాలువకట్టటానికి ఉపయోగించాలని వైసిపి నాయకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బొప్పూడిలో పొగాకు బ్యారన్ దగ్ధం

**-5లక్షల ఆస్తి నష్టం**

**చిలకలూరిపేట,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:** మండలంలోని బొప్పూడి గ్రామంలో ఆదివారం రాత్రి గ్రామానికి చెందిన పూసలసీతమ్మ పుగాకు బ్యారన్‌లో అగ్నిప్రమాదంజరిగింది. బ్యారన్‌లో నిండుగా పుగాకు కట్టిన కర్రలు పంటకోసం ఉన్నాయి. బ్యారన్‌ను గొట్టాలద్వారా బొగ్గువేసి ఆ వేడితో పుగాకును క్యూరింగ్ చేస్తుంటారు. ఈ క్రమంలో కొన్ని కర్రలు జారి వేడిగా ఉన్న గొట్టాలమీద పడటంతో మంటలు అంటుకొని లోపల ఉన్న 2లక్షల రూపాయిలు విలువచేసే పుగాకు కాలిపోయింది. అదేవిధంగా ఆ వేడికి 3లక్షల విలువచేసే బ్యారన్‌గోడలు కూడా పూర్తిగా కాలి పడిపోయాయి. చిలకలూరిపేటకు చెందిన ఫైర్ అధికారులు విషయం తెలిసిన వెంటనే సంఘటనా స్ధలానికి వచ్చి మంటలను ఆర్పటానికి పూర్తిగా ప్రయత్నించారు. అయిప్పటికి లోపల ఉన్న పుగాకు పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది. కాగా జరిగిన విషయాన్ని రూరల్ పోలీసులకు, పుగాకు బోర్డ్ అదికారులకు బ్యారన్ యజమాని పూసల సీతమ్మ ఫిర్యాదుచేసింది. తనను ఆదుకోవాలని, జరిగిన నష్టపరిహారం వచ్చే విధంగా చూడాలని పుగాకు బోర్డు అధికారులను అభ్యర్ధించింది.

# బేస్‌బాల్ పోటీలలో సిఆర్ కళాశాల విద్యార్ధులకు ప్రధమ బహుమతి

**నాదెండ్ల,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:** నాగార్జున యూనివర్సిటిలో ఈ నెల 3,4తేదీలలో జరిగిన అంతరకళాశాల బేస్‌బాల్ టోర్నమెంట్‌లో చుండి రంగనాయకులు కళాశాలకు చెందిన జట్టు ప్రదమస్ధానాన్ని సాధించింది. ఈ జట్టులో పాల్గొన్న బి సతీష్, యం సతీష్, బి సాగర్‌బాబు, యం వేణు, ఎ కుమార్‌బాబులు ఆలిండియా ఇంటర్ యూనివర్సిటి టీమ్‌కు ఎంపిక అయ్యారు. కాగా వీరందరిని సోమవారం సాయంత్రం కళాశాలలో జరిగిన ప్రత్యేక సమావేశంలో కళాశాల పాలకవర్గ అధ్యక్షులు చుండి వేణుగోపాల్, కళాశాల ప్రిన్సిపల్ మానం శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ చైతన్య, వ్యాయామ ఉపాధ్యాయులు నాగేంద్ర, అధ్యాపక బృందం అభినందించారు.




# జనసేన పార్టీ కార్యక్రమాలలో వీరమహిళల పాత్ర కీలకమైనది

**చిలకలూరిపేటటౌన్,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:** జనసేన పార్టీ కార్యక్రమాలలో వీరమహిళల పాత్ర కీలకమైనదని జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా ఉపాధ్యక్షురాలు బి మల్లిక అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ భవనంలో జరిగిన జనసేన చిలకలూరిపేట నియోజకవర్గ వీరమహిళ సమావేశంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయ్యేంతవరకు ప్రతిఒక్కరూ కష్టపడి పార్టీకోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి రాజారమేష్ మాట్లాడుతూ పార్టీలో మహిళలకు సముచిత స్దానం అందిస్తున్న ఏకైక పార్టీ జనసేన అన్నారు. మహిళలందరూ కలిసికట్టుగా పార్టీ కార్యక్రమాలలో పాల్గొని 2024 ఎన్నికలకు సిద్ధం కావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శులు జ్ఞాన, జ్యోతి, రావి రమ, అనురాధ, జి కోమలి,గుంటూరు నగర కార్యదర్శి కె విజయలక్ష్మి, కవిత, ఊటుకూరి విజయలక్ష్మి, పట్టణ మహిళా నాయకులు పెద్దింటి సుమలత, కె కోటేశ్వరమ్మ, షేక్ హసీనా, ఎ ఎల్లమ్మ, శ్రావణి, తోట భూలక్ష్మి, జనసేన పార్టీ నాయకులు షేక్ సుభాని, పఠాన్ ఖాదర్‌భాష, ఎ బ్రహ్మస్వాములు, మునీర్‌హసన్, లీలాకిషోర్, స్టిల్ అంజి, వెంకటస్వామి, తోట రామాంజనేయులు, కరిముల్లా, హేమలేశ్వరరావు, పసుపులేటి సాయి,జానీభాష తదితరులు పాల్గొన్నారు.



# 10వ తరగతి విద్యార్ధులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**చిలకలూరిపేట,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:** పోటి ప్రపంచంలో నెగ్గాలంటే ప్రతిపరీక్షను ఎదుర్కోవాలని జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఛైర్మన్ షేక్ జాన్‌సైదా అన్నారు. సోమవారం మండలంలోని వేలూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్ధులకు స్టడి మెటిరియల్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్ధులకు మెటీరియల్ పంపిణీచేశారు. పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్ధులు ఆత్మస్థైర్యం కలిగిఉండాలని తెలిపారు. జాన్‌సైదా చేస్తున్న సేవా కార్యక్రమాలు నేటిసమాజంలో ఎంతోమందికి ఆదర్శమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కిషోర్ అన్నారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, గొంటు శ్రీనివాసరెడ్డి, శ్రీకాంత్, మానుకొండ శేషిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్ధిని, విద్యార్ధులు పాల్గొన్నారు.



# 771మంది లబ్దిదారులకు టిడ్కో గృహాలను మంత్రి అదేశాలతో అందచేశారు

**చిలకలూరిపేట,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:** 52 ఎకరాలలో నిర్మించిన టిడ్కో గృహాలలో 771మంది లబ్దిదారులకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ఆదేశాల మేరకు అన్ని వసతులతో గృహాలను అందచేశామని మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని తెలిపారు. సోమవారం వైసిపి కౌన్సిలర్లు, వైసిపి నాయకులతో కలిసి టిడ్కో గృహాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, వైసిపి మైనారిటి సెల్ అధ్యక్షుడు బేరింగ్ మౌలాలి, వైసిపి కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# వైకాపాలో పలువురు చేరిక

**రొంపిచర్ల, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** మండలంలోని కర్లకుంట గ్రామానికి చెందిన వంద కుటుంబాల వారు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామం పుట్టిన నాటి నుండి తెలుగుదేశంపార్టీలోనే బిసి కాలనీకి చెందిన కొన్ని కుటుంబాల వారు సాంప్రదాయంగా కొనసాగుతున్నారని తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావం నాటి నుండి ఎన్నోసార్లు వారిని పార్టీలోకి రావాలని ఆహ్వానించడం జరిగిందన్నారు. అయితే కొన్ని కారణాల వలన ఆయా కుటుంబాల వారు టిడిపిలోనే కొనసాగుతున్నారని తెలిపారు. ఇటీవల గ్రామ పెద్దలతో పాటు మండల పార్టీ నాయకులు వారిని కలిసి పార్టీలోకి ఆహ్వానించారని, వారి కోరిక మేరకు బత్తుల వెంకటేశ్వర్లు, అక్కయ్య, కోటేశ్వరరావు, ఏడుకొండలు పెద్దిరాజు, రామాంజనేయులు, కొండయ్య తదితరుల నాయకత్వంలో ఆయా కుటుంబాల వారు పార్టీలోకి రావడం జరిగిందన్నారు. గ్రామ పార్టీ నాయకులుగా ఉన్న అక్కయ్య పార్టీలోకి వారిని తీసుకురావడానికి ఎంతో కృషి చేశారని వారు తెలిపారు. అందరూ ఐకమత్యంతో పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జెడ్పీటీసీ పిల్లి ఓబుల్‌రెడ్డి, మండల పార్టీ నాయకులు ఉన్నారు.



# ఏపిజెఎంఏ జిల్లా నూతన కార్యవర్గం

**నరసరావుపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా ఏపి జూనియర్ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. వరుసగా మూడవ సారి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా కొల్లి బ్రహ్మయ్య ఎన్నికయ్యారు. ఆయనతో పాటు జిల్లా సెక్రటరీగా డాక్టర్ జి.వెంకటేశ్వర్లు, కోశాధికారి కె.కిరణ్‌కుమార్, గౌరవ అధ్యక్షునిగా మైనీడి శ్రీనివాసరావు, అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా రాయల శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా కె.అనూష, అంబటి శ్రీనివాసరావు, జి.వెంకటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీగా జి.శ్రీనివాసరెడ్డి, వై.శ్రీనివాసశర్మ, ఈసి మెంబర్స్‌గా లలితాబాబు, రమణయ్య, ఇ.వెంకటేశ్వరరెడ్డి, బి. అప్పారావులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్టేట్ ప్రెసిడెంట్ వి.వి.ప్రసాద్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజశేఖర్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం జూనియర్ కళాశాలలకు ఇస్తున్న గుర్తింపు ఏడాది నుండి పది సంవత్సరాలకు పొడిగించాలన్నారు. అదే విధంగా ప్రభుత్వం గుర్తింపు ఇచ్చే సమయంలో ఉన్నటువంటి నిబంధనలను సడలించాలని ఈ సందర్భంగా వారు కోరారు.



# సౌత్ జోన్ తైక్వాండోలో ఏపీఆర్‌జేసీ విద్యార్ధికి రజతం

**మాచర్ల, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** జాతీయస్థాయిలో నిర్వహించిన తైక్వాండో పోటీల్లో స్థానిక ఏపీఆర్‌జేసీ విద్యార్థి షమిత్ రజత పతకం సాధించాడు. హైదరాబాద్‌లోని కోట్ల విజభాస్కరరెడ్డి స్టేడియంలో నిర్వహించిన పోటీల్లో ఈ ఘనత సాధించాడు. ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో ప్రిన్సిపాల్ రంగాచార్యులు, అధ్యాపకులు గోపయ్య, దొరైస్వామి, శరత్‌బాబు, హేమంబరరెడ్డి తదితరులు షమిత్‌ను అభినందించారు.



# ఎంపీడీవో కోటేశ్వరరావుకు సన్మానం

**మాచర్ల, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** మాచర్ల ఎంపీడీవోగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కోటేశ్వరరావును సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా దుశ్శాలువలు, పూలమాలలతో కోటేశ్వరరావును సన్మానించి అభినందనలు తెలిపారు.



# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గడప గడపకు మన ప్రభుత్వం

**యడ్లపాడు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మైదవోలు గ్రామంలో సోమవారం సాయంత్రం వైద్య ఆరోగ్య శాఖా మాత్యులు విడదల రజని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో రెండవ రోజు కార్యక్రమం ప్రారంభించారు. తొలుత గ్రామంలోని శివాలయం, పోలేరమ్మ అమ్మవారి దేవాలయాలలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం గడచిన మూడున్నర సంవత్సరాల కాలంలో అందజేస్తున్న వివిధ రకాల పథకాలు వివరిస్తూ ప్రస్తుతం అందిన పథకాల వివరాలను తెలుపుతూ గ్రామంలోని సమస్యలు ఉంటే వెంటనే పరిష్కారమే లక్ష్యంగా మన సీఎం జగన్‌మోహనరెడ్డి గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. లబ్దిదారులు ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరంచేయటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డు అధ్యక్షులు తోట రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు మానుకొండ వీరారెడ్డి, గ్రామ సర్పంచ్ గౌరి లక్ష్మయ్య, గౌరి హనుమంతరావు, పిడతల సాగర్, అలోకం వెంకటనారాయణ గ్రామ, మండల స్దాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నేడు వంకాయలపాడు సచివాలయం ప్రారంభం

**యడ్లపాడు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామంలోని నూతన సచివాలయాన్ని వైద్య ఆరోగ్య శాఖా మాత్యులు విడదల రజని ప్రారంబించటం జరుగుతుందని వంకాయలపాడు సర్పంచ్ వడ్డేపల్లి నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ నూతనంగా నిర్మితమైన సచివాలయ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం సాయంత్రం నిర్వహించటం జరుగుతుందని, అనంతరం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం బోయపాలెం గ్రామంలో నిర్వహించటం జరుగుతుందని, కావున ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని అయన కోరారు.

# కాపు యువసేన పల్నాడు జిల్లా అధ్యక్షునిగా మహీపతి లక్ష్మీనారాయణ

**నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** కాపు యువసేన పల్నాడు జిల్లా అధ్యక్షునిగా మహీపతి లక్ష్మీనారాయణ సోమవారం నియమితులయ్యారు. అదే విధంగా ఈయనతో పాటు నరసరావుపేట మండల యువసేన అధ్యక్షునిగా ఆవుల శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావులు మాట్లాడుతూ కాపు సామాజిక వర్గ సమస్యల పరిష్కారానికి చొరవ చూపి కులస్తులకు ఎప్పుడు అందుబాటులో ఉంటామన్నారు. వారి అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తామన్నారు. జిల్లాలోనూ, మండల పరిధిలోనూ కమిటీలను ఏర్పాటు చేసి ముందుకు వెళ్తామన్నారు. తమ నియామకానికి సహకారం అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు కర్ణా శ్రీనివాసరావుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.




# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

**నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** డిసిసి అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్ ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్‌పార్టీ నిరసన ర్యాలీ నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పోరేట్ మాఫియాకు బిజెపి రెడ్‌కార్పెట్ పరిచిందన్నారు. ప్రైవేటీకరణ పేరుతో ఆదానీ వంటి కార్పోరేటర్లకు దేశ సంపదను దోచి పెడుతున్నారన్నారు. బ్యాంక్‌లపై ఒత్తిడి తెచ్చి కార్పోరేట్ శక్తులకు బలవంతంగా రుణాలిప్పించి తర్వాత అప్పులు ఎగొట్టేందుకు వారికి అవకాశం కల్పిస్తున్నారని విమర్శించారు. బిజెపిని సాగనంపాలని అలెగ్జాండర్ సుధాకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ, భరత్, కిషోర్, కొండలు తదితరులు పాల్గొన్నారు.



# లోకేష్ పాదయాత్ర అంటే వైకాపాకు భయం

**: డాక్టర్ అరవింద్‌బాబు**

**నరసరావుపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర అంటే వైఎస్సార్‌సీపీకి భయం అని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. సోమవారం నాల్గవ వార్డు పనసతోటలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. లోకేష్ పాదయాత్రతో రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు పూర్తిగా మారుతున్నాయన్నారు. దీంతో వైకాపా ప్రభుత్వం పోలీసుల సహాయంతో ఆ పాదయాత్రను అడ్డుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. అదే విధంగా వివేకానందరెడ్డి హత్య కేసు దృష్టి మరల్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం బ్రహ్మాండంగా సాగుతుందన్నారు. ప్రజల ఇంటి వద్దకు వెళ్ళిన సమయంలో వారు స్పందించి తమ దృష్టికి అనేక సమస్యలను తీసుకొస్తున్నారని తెలియజేశారు. పోలీసుల సహాయంతో పాలన చేస్తున్నారని విమర్శించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా పాదయాత్ర కొనసాగుతుందన్నారు. ప్రజా వ్యతిరేక పాలనపై పోరాటం చేస్తామన్నారు. పాదయాత్ర చేసే వారిపై ఏ విధంగా కేసులు నమోదు చేస్తారని ప్రశ్నించారు. అదే విధంగా మాజీమంత్రి వివేకానందరెడ్డి హత్య కేసును సిబిఐ వేగంగా దర్యాప్తు చేస్తుండటంతో ప్రజల దృష్టి మరల్చేందుకు సైతం ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆత్మహత్యాయత్నం

**నరసరావుపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం రెహమాన్ అనే వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. ఎలుకల మందు తాగి తాను ఆత్మహత్య చేసుకుంటానని ఆందోళన చేశాడు. స్థానిక బస్టాండ్ ఎదుట దుకాణం నడుపుకుంటున్నట్లు తెలిపారు. అయితే అధికారపార్టీకి చెందిన వారు తన దుకాణాన్ని తొలగించేందుకు కారణమయ్యారని ఆయన తెలిపారు. తనకు కాంగ్రెస్‌పార్టీ హయాంలో అక్కడ దుకాణం పెట్టుకునేందుకు అవకాశం కల్పించారన్నారు. తనకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్పందన కార్యక్రమానికి వచ్చిన టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అక్కడి నుండి రెహమాన్‌ను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ బాధితునికి న్యాయం చేయాలని కోరారు.




# క్రికెట్ క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ

**నరసరావుపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** ఎస్ఎస్ఎన్ కళాశాల క్రికెట్ క్రీడాకారులకు కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తాలు క్రీడా దుస్తులను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ నెల 10వతేదీన బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల క్రికెట్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఎస్ఎస్ఎన్ కళాశాల టీం పాల్గొంటుందన్నారు. కళాశాల టీంలోని క్రీడాకారులకు నూతన క్రీడా దుస్తులను ప్రతి ఏడాది సాంప్రదాయంగా అందిస్తున్నామన్నారు. తమ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్నారని వారు తెలియజేశారు. క్రికెట్ ఛాంపియన్‌షిప్ పోటీలలో విజేతలుగా నిలవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. క్రీడాకారులతో పాటు పాల్గొన్న అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తా, ప్రిన్సిపాల్ మల్లయ్య, వ్యాయామ అధ్యాపకులు వై.మధుసూదనరావు విద్యార్థులను ఈ సందర్భంగా కప్పు సాధించాలని పిలుపునిచ్చారు.



# పెద్దచెరువులో ఇద్దరు కుమారులతో సహా తల్లి బలవన్మరణం

**నరసరావుపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** పట్టణంలోని పెద్దచెరువు మహాలక్ష్మినగర్‌లో నివాసం ఉంటున్న దొండేటి శివలింగేశ్వరి (27) తన ఇద్దరి కుమారులతో బలవన్మరణానికి పాల్పడింది. డిఎస్పీ సి.హెచ్.విజయభాస్కరరావు ఆధ్వర్యంలో సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబసభ్యుల నుండి వివరాలు తీసుకొని మాట్లాడారు. ఏడు సంవత్సరాల క్రితం దొండేటి ఇంద్రసేనారెడ్డికి శివలింగేశ్వరితో వివాహం జరిగింది. వారికి చరణ్‌సాయిరెడ్డి (8), జితిన్‌రెడ్డి (4) కుమారులు ఉన్నారు. ఇంద్రసేనారెడ్డి ట్రాక్టర్ మెకానిక్‌గా జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో గత కొన్నేళ్ళ నుండి భార్యా భర్తల మధ్య మనస్పర్ధలు నెలకొన్నాయి. ఇంద్రసేనారెడ్డికి వేరొక మహిళతో వివాహేతర సంబంధం ఉన్నట్లు చెప్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఇరువురి మధ్య ఘర్షణ జరుగుతుందని తెలిపారు. సోమవారం ఉదయం కూడా మృతురాలు శివలింగేశ్వరి పిల్లలను పాఠశాలలో వదిలి వెళ్ళాలని భర్తను కోరింది. ఈ విషయమై ఇరువురి మధ్య ఘర్షణ జరిగింది. ఇంద్రసేనారెడ్డి ఇంటి నుండి బయటకు వెళ్ళగా శివలింగేశ్వరి అత్త, మామలు సైతం బయటకు వెళ్ళారు. పిల్లలతో ఒంటరిగా ఉన్న శివలింగేశ్వరి ఇద్దరి చిన్నారులకు ఉరివేసి తాను కూడా ఉరి వేసుకొని మృతిచెందింది. శివలింగేశ్వరి మామ బయట నుండి ఇంటికి వచ్చి ముగ్గురు మృతిచెందిన విషయాన్ని గుర్తించారు. సంఘటనపై స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# ఆర్డినెన్స్ 3 పట్ల హర్షం

**దుర్గి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** దేవాలయాల పాలకమండలిలో నాయిబ్రాహ్మణులకు స్థానం కల్పిస్తూ ఆర్డినెన్స్ 3 జారిపట్ల దుర్గి మండల నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అనాదిగా దేవాలయ కేశఖండనశాలలో, భజంత్రీలుగా అరకొర వేతనాలతో బ్రతుకులు వెల్లదీస్తున్న నాయిబ్రాహ్మణులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆర్డినెన్స్ 3ని జారీ చేసి పాలక మండలిలో స్థానం కల్పించటం హర్షణీయమన్నారు. ఆర్డినెన్స్ జారీకి కృషి చేసిన నాయిబ్రాహ్మణుల కార్పొరేషన్ చైర్మన్ సిద్ధవటం యానాదయ్యకి, కార్పొరేషన్ డైరెక్టర్లకు, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో కన్నదారి కోటేశ్వరరావు, నరేష్, చెన్నకేశవులు, రావిపూడి వెంకటేశ్వరరావు, గండికోట శ్రీహరి, శ్రీకాంత్, చెన్నకేశరావులు ఉన్నారు.

# 'రావణసుర' నుంచి థీమ్ సాంగ్

మాస్ మహారాజా రవితేజ , క్రియేటివ్ డైరెక్టర్ సుధీర్‌వర్మ హై-ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్ రావణాసుర.. షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టీ టీమ్‌వర్క్స్‌తో కలిసి ఈచిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. అభిషేక్ నామా , రవితేజ నిర్మాతలు.. సోమవారం ఈచిత్రం నుంచి థీమ్‌సాంగ్‌ను విడుదల చేశారు. హర్షవర్ధన్ రామశ్వర్ ఈ థీమ్‌సాంగ్‌ను హైలీ



ఎనర్జిటిక్‌గా కంపోజ్‌చేశారు. ఇప్పటికే గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. సుధీర్‌వర్మ ఈసినిమాలో రవితేజను లాయర్ పాత్రలో మునుపెన్నడూ లేనివిధంగా హై యాక్షన్‌లోప్రజెంట్ చేస్తున్నారు.. సుశాంత్ కీలకపాత్రలోకన్పించనున్నారు.. అను ఇమ్మాను యేల్, మేఘా ఆకాష్, ఫిరియా అబ్దుల్లా, దీక్షానగార్కర్,పూజితపొన్నాడ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 7న థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్‌కానుంది..

# నా మనసుకి ఎంతో దగ్గరైన మూవీ 'శ్రీదేవి శోభన్‌బాబు': సుసిత్మ కొణిదెల

సంతష్‌శోభన్, గౌరి జి.కిషన్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం శ్రీదేవి శోభన్ బాబు.. ప్రశాంత్‌కుమార్ దిమ్మల దర్శకత్వం వహిస్తున్నారు. గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని సుస్మిత కొణిదెల, విష్ణుప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈసినిమాను ఈనెల 18న



విడుదల చేస్తున్నారు. ఈసందర భంగా హైదరాబాద్‌లోమీడియాతోమాట్లాడారు.. నిర్మాత సుస్మిత కొణిదెల మాట్లాడుతూ, ఈచిత్రం నామనసుకు దగ్గరైన సినిమా అన్నారు. సంతోష్, ప్రశాంత్‌ని అనుకోకుండా ఓ కాఫీ షాప్‌లో కలిశానని, అలా స్టార్ట అయిన మా ప్రయాణం ఇక్కడిదాకా వచ్చిందన్నారు. చిన్న ఆలోచనతో ప్రారంబమైన ఈసినిమా కోసం అందరం మనసుపెట్టి పనిచేశామని తెలిపారు. సిటీలోపుట్టిపెరిగిన సంతోష్‌లాంటి హీరో ఇలాంటి విలేజ్ బ్యాక్‌డ్రాప్ పాత్రను అద్భుతంగా చేశాడని అన్నారు. గౌరికి తెలుగు రాకపోయినా, నాతో కూర్చుని తమిళంలో అర్థం తెలుసుకుని దాన్నితెలుగులో నేర్చుకుని నటించిందన్నారు.. కమ్రాన్ అద్భుతమైన సంగీతం అందించారని తెలిపారు. నిర్మాత విష్ణు ప్రసాద్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 18న రిలీజ్ అవుతుందన్నారు. ఆడియెన్స్ సరదాగా ఎంజాయ్ చేస్తారన్నారు. కార్యక్రమంలో సంతోష్ శోభన్, దర్శకుడు ప్రశాంత్ కుమార్ దిమ్మల , ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శరణ్య పొట్ల , గౌరి జి.కిషన్, ఎడిన్ శశి, మహబూబ్ బాషా, మెయిన్, డాలీ, సిద్ధార్థ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.నారాయణమూర్తి 'యూనివర్సిటీ' టైటిల్ లోగో ఆవిష్కరణ

ఆర్.నారాయణమూర్తి నటించిన తాజాచిత్రం టైటిల్ లోగోను తాజాగా పద్మశ్రీ బ్రహ్మానందం విడుదల చేశారు.అసంతరం ఆయన మాట్లాడారు.. నారాయణమూర్తిగారు గత 35 సంవత్సరాల అపుడు ఎలా ఉన్నారో ఇపుడూ అలాగేఉన్నారన్నారు.. స్నేహచిత్ర పిక్చర్స బ్యానర్ పెట్టి ఎన్నో అద్భుతమైన సినిమాలు నిర్మించారని అభినందించారు.. ఎపుడూ సినిమా సినిమానే



ప్రాణం ఆయనకుఅన్నారు. కళా దర్శకుడు అని పేర్కొన్నారు. నారాయణమూర్తి నిజంగా అరుదైన వ్యక్తి అన్నారు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం పాటుపడే వ్యక్తి అన్నారు. ఆర్,నారాయణమూర్తి మాట్లాడుతూ, 40 ఏళ్లుగా సినిమాలు తీస్తున్నానని, యూనివర్సిటీ అనే ఈసినిమా తనకు 30వ సినిమా అన్నారు. ఒక జ్ఞాని, ఒక ప్రొఫెసర్ అయిన బ్రహ్మానందం వారు రావటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఎడ్యుకేషన్ పై ఈసినిమాను తీయటం జరిగిందన్నారు.. విజయనగరం పార్లకిమిడి పరిసరప్రాంతాల్లో షూటింగ్ చేశామని, సహకరించిన ఎపి మంత్రం బొత్స సత్యనారాయణకు ధన్యవాదాలు అన్నారు. భారతదేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈచిత్రాన్ని తీయటం జరిగిందన్నారు.

# 'ఊ అంటావా మావా ఊఊ అంటావా మావ'



యశ్వంత్, రాకింగ్ రాకేష్, అనన్య, హిందోలా చక్రవర్తి, పూజ, సిమ్రాన్ ముఖ్యతారలుగా రేలంగి నరసింహారావు దర్శకత్వంలో తెరకెక్కతున్న కామెడీ హారర్ మూవీ ఊ అంటావా మావా ఊఊ అంటావా మావ... తుమ్మల ప్రసన్నకుమార్‌నిర్మిస్తున్నారు. ఈచిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 18న విడుదలకానుంది.. నిర్మాత తుమ్మల మాట్లాడుతూ, ఈసినిమాను కాశ్మీర్ , హైదరాబాద్ పలుచోట్ల షూటింగ్ జరిపామన్నారు. ఫస్ట్ కాపీ చూశామని మంచి అద్భుతమైన కంటెంట్ వచ్చిందన్నారు. రేలంగి నరసింహారావు గురించి చెప్పాల్సిన అవసరం లేదన్నారు. తను ఇప ్పటి వరకు సినిమా ఇండ్రస్టీకి 76 సూపర్ హిట్స్ ఇచ్చారన్నారు. అలాంటి ఆయన దర్శకత్వంలో వస్తున్న ఈచిత్రం కూడ బిగ్ హిట్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 18న రిలీజ్ చేస్తున్నామని తెలిపారు.

# మెగాస్టార్‌చే 'వసంత కోకిల' ట్రైలర్



మధుర ఫిలింస్ ఫ్యాక్టరీ, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై జాతీయ అవార్డు గ్రహీత, విలక్షణ నటుడు బాబీ సింహా హీరోగా రమణన్ దర్శకత్వంలోవస్తున్న చిత్రం వసంత కోకిల.. ఇందులో బాబీ సింహా సరసన కశ్మీర హీరోయిన్‌గా నటిస్తోంది. నలభై ఏళ్ల క్రితం కమల్‌హాసన్, శ్రీదేవి నటించిన సూపర్‌హిట్ మూవీ వసంతకోకిల టైటిల్‌లో ఈసినిమారూపొందుతోంది.. ఈ సినిమాను తెలుగులో రామ్ తల్లూరి నిర్మిస్తున్నారు. తెలుగు, తమిల, కన్నడ భాషల్లో రూపొందుతోంది.. ఈచిత్రం ట్రైలర్‌ను అధికారికంగా విడుదల చేశారు. ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంటోంది.. బాబీ సింహా, కశ్మీర పరదేశి లవ్‌ట్రాక్‌తోపాటు వారి చుట్టూ జరిగే సస్పెన్స్ ఎలిమెంట్స్‌తో సినిమా సాగనున్నట్టు ట్రైలర్‌ను చూస్తే చెబుతోంది.. మిస్టరీ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతోంది.. ఈచిత్రంలో బాబీ సింహా రుద్రపాత్రలోకన్పించనున్నారు. ప్రముఖ నటుడు ఆర్య కూడ కీలకపాత్రలోనటిస్తున్నారు. రమణన్ పురుషోత్తమ్ దర్శకత్వం వహిస్తున్నారు. రేష్మి సిన్హా, రజనీ తల్లూరి , రామ్ తల్లూరి నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 10న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

# పాన్‌ఇండియా కాదు. గ్లోబల్ 'కబ్జ' చేస్తున్నాం: ఉపేంద్ర

ఇండియన్ రియల్ స్టార్ ఉపేంద్ర హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'కబ్జ'... పాన్‌ఇండియా రేంజ్‌లో కన్నడ, తెలుగు, హిందీ, మలయాళ, తమిళ భాషల్లో ఈచిత్రం మార్చి 17న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఆర్ చంద్రు దర్శక, నిర్మాణంలో రూపొందిన ఈచిత్రం తెలుగులో ప్రముఖ నిర్మాత ఎస్.సుధాకర్ రెడ్డి సమర్పికుడిగా వ్యవహరిస్తున్నారు.. హీరో నితిన్ సొంత బ్యానర్స్ రుచిలా ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్‌సినిమాస్ పతాకాలపై తెలుగులో రిలీజ్ అవుతోంది.. ఈసినిమా టైటిల్ సాంగ్‌ను తాజాగా హైదరాబాద్‌లో విడుదల చేశారు. ఉపేంద్ర, శ్రియాశరణ్, ఆర్. చంద్రు తోపాటు యూనిట్ సభ్యులు పాల్గొ న్నారు.. ఉపేంద్ర మాట్లాడుతూ, కబ్జ చిత్రం తర్వాత నా టీం గురించి నేను మాట్లాడు తానని అన్నారు. ఇపుడు చంద్రు గురించి మాత్రమే మాట్లాడగలనని అన్నారు. ఈసినిమా స్టార్ట్ అయిన తర్వాత కరోనా కూడ వచ్చిందని, అయితే చంద్రు వెనక్కి తగ్గలేదన్నారు.. మూడే ళ్లు ఇష్టపడి భగీరధుడిలా సినిమాను ఇక్కడి దాకా తీసుకొచ్చా రన్నారు.. శ్రియశరణ్ ఇపుడు తనతో యాక్ట్ చేయటం ఆనందంగా ఉందన్నారు. అలాగే జానీమాస్టర్, నేను తెలుగు ఇండస్ట్రీని చూసి నేర్చుకుని, రాసుకుని సినిమాలు చేశానని అన్నారు. అందరి సహకారానికి ధన్యవాదాలు అన్నా రు. మార్చి 17న ఇండియానే కాదు గ్లోబల్‌ను కబ్జ చేయబోతు న్నామని అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, నా కెరీర్‌లో పాన్‌ఇండియా మూవీని ఉపేంద్రగారితో చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇంత పెద్ద సినిమా చేస్తానని ఊహించలేదన్నారు. కార్యక్రమంలో



నిర్మాత సాయినాథ్ మాట్లాడుతూ, థియేటర్లలో అందరి అంచనాలకు మించి సిని మా ఉంటుందన్నారు. ఉపేంద్రగారు అద్భుతంగా నటించార న్నారు. దర్శకుడు చక్కగా తెరకెక్కించారని అన్నారు. కార్యక్రమం లో నిర్మాత హనుమంతారెడ్డి, అలంకార్, శ్రియాశరణ్, విశ్వక్‌సేన్, డివివి దానయ్య, వరదరాజులు, రైటర్ చంద్రబోస్, లగడపాటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.




# 'సంగీత శిఖరం కృంగిపోయింది'

సంప్రదాయ కళలైన సంగీతాన్ని, నృత్యాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చిన మహానుభావుడు కె. విశ్వనాథ్ అని తెలంగాణ రాష్ట్రటూరిజమ్ కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. తాజాగా వసస్థలిపురంలోని హిల్ కాలనీలో ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలోప్రముఖ దర్శకుడు కె.విశ్వనాథ్, ప్రముఖ గాయనీమణి వాణీజయరామ్‌సంస్మరణ సభను నిర్వహించారు.. ముఖ్యఅతిగా శ్రీనివాస్ గుప్తా మాట్లాడారు.. తొలుత విశ్వనాథ్,



వాణీజయరామ్‌చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.. విశ్వనాథ్‌గారి సినిమాల్లో మానవ సంబంధాలకు పెద్దపీట వేసేవారన్నారు. జాతీయస్థాయిలో ఆయన ప్రతి చిత్రం ఏదో ఒక అవార్డును పొందిందని అనానరు.. మరో సంప్రదాయ గాయనీ వాణీ జయరామ్ మనల్ని విడిచి వెళ్లిపోవటం బాధాకరమని అన్నారు. విశ్వనాథ్, వాణీజయరామ్ నిష్క్రమణతో సంగీత శిఖరం క్రుంగిపోయిందన్నారు.. కార్యక్రమంలో కేంద్ర ఫిల్మ్ సెన్సా ర్‌బోర్డు సభ్యుడు సిరిపురం అప్పారావు మాట్లాడారు. ఆకృతి సుధాకర్ అధ్యక్షత వహించారు.. శంకర్, శివ , షిప్పింగ్ కార్పొరేషన్ మాజీ అధికారి సుబ్రహ్మణ్యంతోపాటు పలువురు సంగీతాభిమానులు పాల్గొన్నారు.

# 'రైటర్ పద్మభూషణ్' యూనిట్‌కు సూపర్‌స్టార్ అభినందన

రైటర్ పద్మభూషణ్ చిత్రాన్ని సూపర్‌స్టార్ మహేష్ బాబు వీక్షించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, హార్ట్‌చార్మింగ్ ఫిల్మ్ అన్నారు.. చాలా బాగా ఎంజాయ్ చేశానని తెలిపారు. ఫ్యామిలీస్



తప్పనిసరిగా చూడాల్సిన సినిమా అన్నారు. సినిమాలో సుహాస్ నటన నచ్చిందన్నారు. ఘనవిజయం సాధించిన శరత్ , అనురాగ్‌రెడ్డి, షణ్ముఖ ప్రశాంత్, టీంకు అభినందనలు అని అన్నారు. అలాగే సుహాస్, దర్శకుడు, నిర్మాతలతో కలిసి ఉన్న ఫొటోను ఆయన షేర్ చేశారు. ఈచిత్రం బాక్సాఫీసువద్ద అద్భుతాలు చేస్తూ అందరి ప్రశంసలు అందుకుంటోంది.

# ట్విన్స్ హీరోలుగా కొత్త సినిమా

కవలలు హీరోలుగా ఓ కొత్త సినిమా రాబోతోంది.. టిఎస్ఆర్ మూవీ మేకర్స్ బ్యానర్ ప్రారంభోత్సవం సందర్భంగా తిరుపతి శ్రీనివాసరావు నిర్మాణంలో ప్రొడక్షన్ నెం1 చిత్రానికి శ్రీకారం చుట్టారు.. ఈసందర భంగా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. నిజజీవితంలోని కవలలు రామకృష్ణ, హరికృష్ణ హీరోలుగా నటిస్తున్నారు.. ఈసంరద్భంగా నిర్మాత మాట్లాడుతూ, టాలీవుడ్ ఇండస్ట్రీలో



మా కంటూ ఓస్థానం ఏర్పరచుకునేందుకు టిఎస్ఆర్ మూవీ మేకర్స్ సంస్థను ప్రారంభిస్తున్నామని అన్నారు. ఈసందర్భంగా ప్రొడక్షన్ నెం1కు శ్రీకారంచుట్టినట్టు తెలిపారు. మా పిల్లలు రామకృష్ణ, హరికృష్ణ ఇద్దరినీ ఈసినిమాద్వారా ఇండస్ట్రీకి పరిచయం చేస్తున్నామని తెలిపారు. అందరూ వీరిద్దరినీ ఆదరించాలని కోరుతున్నానని అన్నారు. కార్యక్రమంలో స్టంట్ మాన్ బద్రీ, బస్‌స్టాప్ కోటేశ్వరరావు, హీరోలు రామకృష్ణ, హరికృష్ణ, ప్రముఖ నిర్మాత కుప్పిలి శ్రీనివాస్ ప్రసంగించారు. మీలో ఒక్కడు సినిమా నిర్మాత కుప్పిలి శ్రీనివాసరావు, అశోక్‌కమార్, బస్టాప్ కోటేశ్వరరావు, రచ్చరవి, అరుందతి శ్రీనివాస్, టివి5 వి.వెంకటేశ్వర్లు, నటుడు విజయభాస్కర్, గబ్బర్‌సింగ్ బ్యాచ్ పాల్గొన్నారు.

# 'ఐపిఎల్' ప్రీరిలీజ్ ఈవెంట్

బీరం వరలక్ష్మీ సమర్పణలో అంకిత మీడియా హౌస్ బ్యానర్‌పై విశ్వకార్తికేయ, శరణ్, అవంతిక, అర్చన గౌతమ్ హీరోహీరోయిన్లుగా , సురేష్ లంకపల్లి దర్శకత్వంలో బీరం శ్రీనివాస్ నిర్మిస్తున్న చిత్రం ఐపిఎల్. ఫిబ్రవరి 10న విడుదల కానుంది. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ప్రసాద్




ల్యాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు,. హీరో విశ్వకార్తికేయ మాట్లాడుతూ, నేనెపుడూ మా అమ్మ నాన్నలకు కృతజ్ఞతలు చెప్పుకుంటానని, ఒక మూవీ పూర్తిచేయటం ఒక టాస్క్ అన్నారు. అది 200 థియేటర్లలో రిలీజ్ చేస్తున్నారని అన్నారు. సంగీత దర్శకుడు వేంగి అందించారన్నారు. క్రికెట్‌ను, ఉగ్రవాదాన్ని మిక్స్‌చేసి దర్శకుడు బాగా తెరకెక్కించారన్నారు.. కార్యక్రమంలో నిర్మాత డిఎస్‌రావు, కొరియోగ్రాఫర్ గణేష్‌మాస్టర్, ఉదయ భాస్కర్., విక్రమాదిత్య , నిర్మాత బెక్కం వేణుగోపాల్, రచ్చ రవి, నిర్మాత బీరం శ్రీనివాస్, రాహుల్‌సిప్లిగంజ్, సంగీత దర్శకుడు వేంగి సుధాకర్, దర్శకుడు సురేష్ లంకలపల్లి, హీరోయిన్ అవంతిక, హీరో నితిన్ నాష్ తదితరులు ప్రసంగించారు.

# అదానీ గ్రూప్‌నకు షాకిచ్చిన యుపి విద్యుత్ పంపిణీ సంస్థ

## రూ.5400 కోట్ల టెండర్ రద్దు



**లఖ్నో, ఫిబ్రవరి 6:** ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన విద్యుత్ పంపిణీ సంస్థ మధ్యాంచల్ విద్యుత్ విత్రన్ నిగమ్(ఎంవివిఎన్‌ఎల్) అదానీ గ్రూప్‌నకు షాకిచ్చింది. 75 లక్షల స్మార్ట్ మీటర్ల సరఫరాకు ఉద్దేశించిన రూ.5400 కోట్ల టెండర్‌ను రద్దు చేసింది. స్మార్ట్ మీటర్ల కోసం అదానీ గ్రూప్ కనిష్ఠ మొత్తానికి బిడ్ దాఖలు చేసినప్పటికీ..అనివార్య కారణాల వల్ల టెండర్ రద్దు చేస్తున్నట్లు డిస్కమ్ పేర్కొంది.తాజాగా మరోసారి బిడ్లను ఆహ్వానించింది.

యుపిలోని వేర్వేరు ప్రాంతాలకు విద్యుత్ పంపిణీ చేస్తున్న డిస్కమ్‌లు మొత్తం 2 కోట్ల 50 లక్షల స్మార్ట్ మీటర్ల కోసం టెండర్లు ఆహ్వానించాయి. అందుకోసం అదానీ గ్రూప్‌తోపాటు జిఎంఆర్, ఎల్ అండ్ టి, ఇంటెల్లి స్మార్ట్ ఇన్‌ఫ్రా కంపెనీలు బిడ్లు దాఖలు చేశాయి. వీటిలో అదానీ గ్రూప్ మిగతా కంపెనీలకన్నా తక్కువ మొత్తానికి బిడ్ దాఖలు చేసింది. ఒక్కో స్మార్ట్ మీటర్‌కు రూ.10 వేల చొప్పున అందించేందుకు సిద్ధమైంది. అయితే, ఒక్కో స్మార్ట్ మీటర్‌కు రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ రూ.6 వేలుగా పేర్కొంది. దాంతో, పోలిస్తే అదానీ గ్రూప్ దాఖలు చేసిన మొత్తం చాలా అధికమని పవర్ ఇంజినీర్స్ ఫెడరేషన్ పేర్కొంది.ఈనేపథ్యంలో స్మార్ట్ మీటర్ల టెండర్‌ను ఎంవివిఎన్‌ఎల్ రద్దు చేసింది. కాగా, బిడ్లు దాఖలు చేసిన నాలుగు కంపెనీలకు ఇప్పటివరకు స్మార్ట్ మీటర్లు తయారు చేసిన అనుభవం లేకపో వడం గమనార్హం. ఈ కంపెనీలు ఓవేళ టెండర్లు దక్కించుకుంటే.. స్మార్ట్ మీటర్ల సరఫరా కోసం ఇతర తయారీదారీ సంస్థలపై ఆధార పడాల్సిందే. దాంతో, మిగిలిన కంపెనీలు సైతం టెండర్లు దక్కించుకునే అవకాశాలులేవనే అర్థమవుతోంది. స్మార్ట్‌మీటర్ల టెండర్ల విషయంలో యుపి విద్యుత్‌వినియోగదారుల ఫోరం ఆగ్రహంవ్యక్తం చేస్తోంది. దొడ్డిదారిన విద్యుత్ సంస్థలను ప్రైవేట్‌కు కట్టబెట్టే కుట్ర అని విమర్శిస్తోంది. ఈ రకం టెండర్లను యుపి ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ ముందు ఛాలెంజ్ చేసింది.



# త్రిపురలో కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల

## పాత పింఛన్ స్కీం, 50 వేల ఉద్యోగాలకు హామీ

**అగర్తల, ఫిబ్రవరి 6:** త్రిపుర అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ మేనిఫెస్టోను విడుదల చేసింది. ఎన్నికల ప్రణాళికలో పలు హామీలను చేర్చింది. 20 అంశాలతో కూడిన మేనిఫెస్టోను ఆ రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నేత, ఆ పార్టీకున్న ఒకే ఒక్క ఎమ్మెల్యే సుదీప్‌రాయ్ బర్మన్ విడుదల చేశారు. తమ పార్టీ అధికారం చేపట్టే.. వచ్చే ఐదేళ్లలో యువతకు 50,000 ప్రభుత్వ ఉద్యోగాలు కల్పి స్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. పాత పింఛన్ పథకం అమలు చేస్తామని, ధరల సూచీకి అనుగుణంగా వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలను పెంచుతామని, కుటుంబానికి 150 యూనిట్ల విద్యుత్తును ఉచితంగా అంది స్తామని హామీ ఇచ్చింది. ఉద్యోగులకు యేడాదికి రెండుసార్లు డిఏ పెంచుతా మని తెలిపింది. మైనార్టీలు, గిరిజనుల అభివృద్ధికి ప్యాకేజీలు ప్రకటిస్తామని తెలిపింది. మొత్తం 60 మంది సభ్యులుండే త్రిపుర అసెంబ్లీలో 13 స్థానాల నుంచి కాంగ్రెస్ పోటీ చేస్తోంది. మిగతా స్థానాల్లో వామపక్షాల అభ్యర్థులకు మద్దతు ఇవ్వనున్నది. సిపిఐ(ఎం) నేతృత్వంలోని వామపక్ష కూటమితో కాంగ్రెస్ సీట్ల ఒప్పందం చేసుకున్న విషయం గమనార్హం. ఫిబ్రవరి 16న త్రిపురలో పోలింగ్ నిర్వహిస్తారు. మార్చి 2న కౌంటింగ్ జరగనున్నది.



# ఐఎన్ఎస్ విక్రాంత్‌పై మొదటిసారి ఓ యుద్ధ విమానం ల్యాండింగ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** భారత మొదటి స్వదేశీ విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ కీలక మైలురాయి చేరుకుంది. నౌకాదళానికి చెందిన స్వదేశీ తేలికపాటి యుద్ధ విమానం(ఎల్‌సిఎ) ఒకటి ఐఎన్ఎస్‌పై తొలిసారి ల్యాండ్ అయింది. ఓ ఫిక్స్‌డ్ వింగ్ ఎయిర్‌క్రాఫ్ట్ ఈ నౌకపై ల్యాండ్ కావడం ఇదే మొదటిసారి అన్నది గమనార్హం. ఐఎన్ఎస్ విక్రాంత్‌పై తేలికపాటి యుద్ధ విమానాన్ని నావికాదళ పైలట్లు విజయవంతంగా ల్యాండ్ చేశారు. దీంతో, ఆత్మనిర్భర్ భారత్ దిశగా నౌకాదళం మరో చారిత్రక మైలురాయిని దాటిందని భారత నౌకాదళం ఓ ప్రకటనలో తెలిపింది. స్వదేశీ విమాన వాహక నౌకలు, యుద్ధ విమానాల రూపకల్పన, నిర్మాణం, నిర్వహణ విషయంలో భారత్ సామర్థ్యాన్ని ఇది ప్రదర్శిస్తుందని ఆ ప్రకటన పేర్కొంది. రూ.20 వేల కోట్ల వ్యయంతో నిర్మించిన ఐఎన్ఎస్ విక్రాంత్‌ను గతేడాది సెప్టెంబర్‌లో నౌకాదళంలో ప్రవేశపెట్టారు. 262 మీటర్ల పొడవు, 62 మీటర్ల వెడల్పుతో 45,000 టన్నుల బరువున్న ఐఎన్ఎస్ విక్రాంత్..భారత్‌లో నిర్మించిన అతిపెద్ద యుద్ధ నౌక. మిగ్..29కె ఫైటర్ జెట్లు, హెలికాప్టర్లతోసహా 30 యుద్ధ విమానాలను ఇది మోసుకెళ్లగలదు. ప్రస్తుతం ఈ యుద్ధ నౌకపై ఏవియేషన్ ట్రయల్స్ నిర్వహిస్తున్నారు.

## తెలంగాణ కొత్త సచివాలయంలో సబ్ స్టేషన్ ప్రారంభం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి6:** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆదేశాల మేరకు సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నూతన సెక్రెటేరియట్‌కి విద్యుత్ సరఫరా కోసం ఏర్పాటు చేసిన 11 కెవి సామర్థ్యం గల సబ్ స్టేషన్‌ను రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు.

## చంద్రాయిన్‌పల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం

### ముగ్గురు మృతి, మరో ఇద్దరి పరిస్థితి విషమం

**మద్దూరు,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా మద్దూరు మండలంలోని చంద్రాయిన్‌పల్లి సమీపంలో ఘోరరోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా ఒక్కరు తీవ్రగాయాల పాలయ్యారు.సిఐ కృష్ణమోహన్ కథనం ప్రకారం సంద్రాలగడ్డతాండ గ్రామ పంచాయితీ చెందినవారు అమన్‌గల్లు లో ఓ కార్యక్రమంలో పాల్గొని తిరుగు ఆటో ప్రయాణంలో చంద్రాయిన్‌పల్లి సమీపంలో ట్రాక్టర్ ఆటోను ఢీకొనడం అమన్‌గల్లు మండలంలోని సుద్దగుట్టకు చెందిన విజిత్యా శాంతి(45) సంద్రాలగడ్డ తాండకు చెందిన నేనావత్ వల్య (35) నేనావత్ అభి(6) అక్కడికక్కడే మృతి చెందారు.మృతి చెందిన శాంతి భర్త బిక్యా సంద్రాలగడ్డ తాండకు చెందిన శారదల పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. మృత దేహాలను కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. గాయపడిన వారిని హైదరాబాద్‌కు తరలించారు.

# ఇంధన రంగంలో భారత్ అవకాశాలు పుష్కలం

## బెంగళూర్‌లో 'ఇండియా ఎనర్జీ వీక్ 2023'ను ప్రారంభించిన ప్రధాని మోడీ



**బెంగళూర్, ఫిబ్రవరి 6:** ప్రధాని నరేంద్రమోడీ సోమవారం బెంగళూర్‌లో ' ఇండియా ఎనర్జీ వీక్ 2023'ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. బెంగళూర్ నగరం సాం కేతికతకు, టాలెంట్‌కు, నవకల్పనలకు నిలయ మని అన్నారు. జి 20 అధ్యక్ష బాధ్యతలు స్వీక రించిన తర్వాత ఎనర్జీపై మొదటి భారీ కార్యక్రమం ఇదేనన్నారు. ఇండియా ఎనర్జీ వీక్‌కు ప్రతి ఒక్కరినీ ఆహ్వానిస్తున్నానని ప్రధాని అన్నారు. ఎనర్జీ సెక్టార్‌లో భారత్‌కు అపారమైన అవకాశాలున్నాయన్నారు. బయటి పరిస్థితులు ఎలా ఉన్నా..అంతర్గతంగా భారత్ అన్ని సవాళ్లనూ అధిగమించిందని ప్రధాని అన్నారు. నిర్ణయాత్మక ప్రభుత్వం వల్లనే సుస్థిరమైన సంస్కరణలతో స్థిరంగా ముందుకు వెళ్తున్నామని ప్రధాని అన్నారు. సామాజిక,ఆర్థిక సాధికారతను కిందిస్థాయి వరకూ తీసుకువెళ్తున్నామన్నారు.

**పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ దిశగా ముందుకు..** పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్‌ను కలిపి వాడే లక్ష్యం దిశగా భారత్ ముందుకు వెళ్తోందని ప్రధాని అన్నారు. హరిత హైడ్రోజన్, సౌరశక్తి, రోడ్డు సెక్టార్ల కోసం 2023..24 బడ్జెట్‌లో రూ.10 లక్షల కోట్లు కేటాయించినట్లు ప్రధాని తెలిపారు. 21వ శతాబ్దంలో నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ దేశానికి నూతన మార్గాన్ని చూపుతుందని ప్రధాని అన్నారు. బెంగళూర్‌లో ఇండియా ఎనర్జీ వీక్‌ను ఈ నెల 6 నుంచి 8 వరకు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పెట్రోలియం, సహజవాయువుశాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పూరీ, కర్నాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్, సిఎం బసవరాజ్ బొమ్మై పాల్గొన్నారు. త్వరలో ఎన్నికలు జరగనున్న కర్నాటకలో ప్రధాని మోడీ నెల రోజుల్లోగానే మూడోసారి పర్యటించారు. జనవరి 12న హుబ్బలిలో జాతీయ యువజన ఉత్సవాన్ని ప్రారంభించిన ప్రధాని, జనవరి 19న యాదగిరి, కాలబురగి జిల్లాల్లో పర్యటించారు.

# మూడోరోజూ పార్లమెంట్ వాయిదా

## అదానీ అంశంపై చర్చకు పట్టు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** హిండెన్‌బర్గ్ సంస్థ నివేదిక, అదానీ కంపెనీల షేర్ల భారీ పతనం అంశాలపై చర్చ జరపాల్సిందేనని విపక్షాలు పట్టుబట్టడంతో వరుసగా మూడోరోజు పార్లమెంట్ స్తంభించింది. ప్రతిపక్షాల ఆందోళనలతో ఎలాంటి చర్చ జరగకుండానే మరో రోజుకు వాయిదా పడింది. సోమవారం ఉదయం 11 గంటలకు ఉభయసభలు ప్రారంభం కాగానే ఈ అంశాలపై చర్చించాలంటూ ప్రతిపక్ష సభ్యులు పట్టుబట్టారు. అందుకోసం వాయిదా తీర్మానాలు ఇవ్వగా, ఉభయ సభల సభాధ్యక్షులు తిరస్కరించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ జరిపేందుకు విపక్షాలు సహరించాలని సభాపతులు సూచించారు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనలకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విపక్షాల ఆందోళనలతో ఎటువంటి చర్చ లేకుండానే లోక్‌సభ, రాజ్యసభ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడ్డాయి. ఆ తర్వాత ఉభయ సభలు తిరిగి ప్రారంభమైనప్పటికీ, పరిస్థితుల్లో ఎలాంటి మార్పు రాలేదు. వాయిదా తీర్మానాలపై చర్చ జరపాల్సిందేనని విపక్షాలు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. దీంతో వరుసగా మూడోరోజూ పార్లమెంట్‌లో ఎలాంటి కార్యకలాపాలు సాగలేదు. ఆందోళనల నేపథ్యంలో ఉభయ సభలను మంగళ వారానికి వాయిదా వేశారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలను అదానీ వ్యవహారం కుదిపేస్తోంది. ఫిబ్రవరి 1వ తేదీన ఆర్థిక మంత్రి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాత, 2వ తేదీ నుంచి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ జర పాల్సి ఉంది. అయితే అదానీ షేర్లపతనం అం శంపై చర్చ చేపట్టాల్సిందేనని విపక్షాలు డిమాండ్ చేయడంతో గత మూడు రోజులుగా ఉభయ సభలు దద్దరిల్లుతున్నాయి. అదానీ సంస్థ తన షేర్లలో అవకతవకలకు పాల్పడుతోందని, ఖాతా ల్లో మోసాలు చేస్తోందంటూ గత వారం అమెరికాకు చెందిన పెట్టుబడుల పరిశోధనా సంస్థ హిండెన్ బర్గ్ రీసెర్చ్ ఇచ్చిన నివేదిక మార్కెట్ వర్గాల్లో తీవ్ర దుమారానికి దారితీసిన విషయం విదితమే. ఈఆరోపణలను అదానీ గ్రూప్ తీవ్రంగా ఖండించింది. అయితే ఈ మొత్తం వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ లేదా సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరిపించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

# అదానీ గ్రూప్‌పై చర్చకు కేంద్రం భయపడుతోంది

## ఆ సంస్థ వెనకాల ఉన్న శక్తులెవరో ప్రజలకు తెలియాలి: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** అదానీ గ్రూప్‌పై వచ్చిన ఆరోపణలపై చర్చ జరగాల్సిందేనని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. రూ.లక్షల కోట్ల అవినీతి ఆరోపణలు వచ్చినందున ఈ వ్యవహారంలో నిజానిజాలు దేశ ప్రజలకు తెలియాలని రాహుల్ అన్నారు. అదానీపై వచ్చిన ఆరోపణలపై పార్లమెంట్‌లో చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తున్న తరుణంలో రాహుల్ ఈ డిమాండ్ చేశారు. గత రెండేళ్లుగా తాను ఈ విషయం చెబుతూనే ఉన్నానని రాహుల్ అన్నారు. దేశంలో రూ.లక్షల కోట్ల అవినీతి జరిగిందని, దేశ మౌలిక సదుపాయాలను ఒక వ్యక్తి హైజాక్ చేశారని రాహుల్ విమర్శించారు. అదానీ గ్రూప్ వెనకాల ఉన్న శక్తుల గురించి ప్రజలకు కచ్చితంగా తెలియాలి. కేంద్రం భయపడుతోంది. అందుకే చర్చకు అంగీకరించడంలేదని రాహుల్ అన్నారు. అదానీపై చర్చ జరగకుండా ప్రధాని మోడీ అన్ని ప్రయత్నాలూ చేస్తారు అని రాహుల్ విమర్శించారు. అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ..ప్రధాని మోడీకి అత్యంత సన్నిహితుడన్న విషయం గమనార్హం.

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలను అదానీ వ్యవహారం కుదిపేస్తోంది. ఫిబ్రవరి 1న ఆర్థికమంత్రి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. 2వ తేదీ నుంచి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ జరగాల్సి ఉంది. అయితే, అదానీ షేర్ల పతనంపై చర్చ చేపట్టాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేయడంతో గత మూడు రోజులుగా పార్లమెంట్ ఉభయసభలు ఎలాంటి చర్చ లేకుండానే వాయిదా పడుతూ వస్తున్నాయి. అదానీ సంస్థ తన షేర్లలో అవకతవకలకు పాల్పడుతోందని, ఖాతాల్లో మోసాలు చేస్తోందని గతవారం అమెరికాకు చెందిన పెట్టుబడుల పరిశోధనా సంస్థ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఇచ్చిన నివేదిక మార్కెట్ వర్గాల్లో దుమారం రేపింది. అదానీ గ్రూప్‌పై వచ్చినఆరోపణలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ(జెపిసి) లేదా సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరిపించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

# ఢిల్లీ మేయర్ ఎన్నిక మూడోసారి వాయిదా

## ఇంత ఆలస్యం ఢిల్లీ చరిత్రలో మొదటిసారి



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** ఢిల్లీ మేయర్ ఎన్నికకు సంబంధించి ఆమ్ ఆద్మీ పార్టీకి భంగపాటు తప్పడం లేదు. ఎన్నికల్లో గెలిచినా మేయర్ పదవి ఊరిస్తూనే వస్తోంది. తాజాగా మేయర్ ఎన్నిక జరగకుండానే ఎంసిడి హౌజ్‌ను సోమవారం వాయిదా వేస్తున్నట్లు ప్రిసైడింగ్ ఆఫీసర్ సత్యశర్మ ప్రకటించారు. దీంతో ముచ్చటగా మూడోసారి ఎన్నిక వాయిదా పడినట్లయింది. ఢిల్లీ చరిత్రలోనే మేయర్ ఎన్నిక ఆలస్యం కావడం ఇదే తొలిసారి. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (డిఎంసి) యాక్ట్ 1957 ప్రకారం, మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక ఫలితాలు వెలువడిన నెలలోపే అదీ తొలి సెషన్‌లోనే జరిగిపోవాలి. అది జరుగుతూ వస్తోంది కూడా. కానీ ఈ సారి ఆ ఆనవాయితీకి బ్రేక్ పడినట్లయింది. ఫలితాలు వెలువడి రెండు నెలలు గడుస్తున్నా ఇంకా మేయర్ ఎన్నికపై సస్పెన్స్ కొనసాగుతోంది. లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా నామినేట్ చేసిన పది మంది కౌన్సిలర్లను మేయర్ ఓటింగ్‌కు ప్రిసైడింగ్ ఆఫీసర్ సత్య శర్మ అనుమతించారు. దీంతో సోమవారం హౌజ్ ప్రారంభమైన కాసేపటికే సభలో గందరగోళం చెలరేగింది. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ యాక్ట్ ప్రకారం, నామినేట్ సభ్యులుగానీ, పెద్దల కోటాలో ఎన్నికైన సభ్యులు గానీ మేయర్ ఎన్నికలో ఓటేయడానికి వీల్లేదు. కానీ ప్రిసైడింగ్ ఆఫీసర్ సత్య శర్మ మాత్రం ఎల్జీ నామినేట్ చేసిన పది మందిని ఓటింగ్‌కు అనుమతించడం ద్వారా బిజెపికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ ఆప్ సభ్యులు మండిపడ్డారు. ఈ తరుణంలో ఆప్, బిజెపి సభ్యుల మధ్య తోపులాట, పోటాపోటీ నినాదాలతో వాగ్వాదం చోటు చేసకుంది. దీంతో సభను వాయిదా వేస్తున్నట్లు సత్య శర్మ ప్రకటించారు. ఇదిలా ఉండగా, జనవరి 6, జనవరి 24వ తేదీల్లో సభ్యుల ఆందోళన వల్ల నెలకొన్న గందరగోళం నేపథ్యంలో రెండుసార్లు మేయర్ ఎన్నిక వాయిదా పడింది. సోమవారం మూడోసారి కూడా వాయిదా పడింది. పదిహేనేళ్ల తర్వాత బిజెపి ఢిల్లీ మేయర్ ఎన్నికల్లో ఓడిపోగా, విజయం సాధించిన ఆప్ మేయర్, డిప్యూటీ మేయర్ పదవులపై గంపెడాశలు పెట్టుకుంది. ఢిల్లీ మేయర్‌ను ఎన్నికల్లో నెగ్గిన మున్సిపల్ కౌన్సిలర్లు, ఢిల్లీ పరిధిలోని ఏడుగురు లోక్‌సభ ఎంపీలు, ముగ్గురు రాజ్యసభ ఎంపీలు, వీళ్లతో పాటు ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ నామినేట్ చేసే 14 మంది ఎమ్మెల్యేలు ఎన్నుకుంటారు. తొలిదఫాలో ఏ పార్టీ అయినా సరే మహిళా అభ్యర్థికే ఢిల్లీకి మేయర్ పీఠం కట్టబెడుతారు. ఢిల్లీ మేయర్ పదవి, ఐదేళ్లలో యేడాది చొప్పున మారుతుంటుంది. మొదటి యేడాది మహిళలకు రిజర్వ్ చేశారు. రెండో యేడాది ఓపెన్ కేటగిరీ కింద అభ్యర్థిని ఎంపికచేస్తారు. మూడో యేడాదిలో రిజర్వ్ కేటగిరీ కింద, ఆ తర్వాత రెండేళ్లకు ఓపెన్ కేటగిరీ కింద మేయర్ అభ్యర్థిని ఎన్నుకుంటారు.

# మోడీ బడ్జెట్..పేదలపై నిశ్శబ్దదాడి

## కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** ఇటీవల కేంద్రం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్..పేదలపై మోడీ ప్రభుత్వం చేసిన నిశ్శబ్ద దాడి అని కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ విమర్శించారు. యుపిఎ హయాంలో అందరికీ చేరువయ్యేలా తెచ్చిన హక్కుల చట్టాలను మోడీ ప్రభుత్వం నాశనం చేసిందని ఆమె మండిపడ్డారు. మరోవైపు తమ ప్రియమైన వ్యాపారవేత్తలపై ఆర్థిక కుంభకోణం ఆరోపణలు వస్తున్నప్పటికీ..విశ్వగురు, అమృత్‌కాల్ అంటూ ప్రధాని మోడీ, ఆయన మంత్రులు నినాదాలు చేస్తూ పొంగి పోతున్నారని ఆమె విమర్శించారు.

పేదలు, మధ్యతరగతి ప్రజల డబ్బుతో కొందరు మిత్రుల ప్రయోజనం కోసం రూపొందిస్తున్న విధానాలు క్రమంగా దెబ్బతీస్తున్నాయన్నారు. నోట్ల రద్దు నుంచి మొదలు, అత్యంత చెత్తగా రూపొందించిన జిఎస్‌టి వల్ల చిన్న వ్యాపారులకు నష్టం జరిగిందన్నారు. మూడు వ్యవసాయ చట్టాలు విఫలం కావడంతోపాటు వ్యవసాయ రంగం అలక్ష్యానికి గురైందన్నారు. ' ప్రైవేటీకరణ పేరుతో జాతీయ సంపదను కొందరు ప్రైవేట్ వ్యక్తులకు చౌకగా కట్టబెడు తున్నారు. దాంతో, నిరుద్యోగం పెరగడంతోపాటు ఎస్సీ,ఎస్టీల పరిస్థితి మరింత దిగజారుతోంది' అంటూ సోనియా విమర్శించారు.

' కోట్లాది పేదలు, మధ్యతరగతి ప్రజలు ఎల్ఐసి, ఎస్‌బిఐలలో పొదుపు చేసుకున్న నగదును సన్నిహితుల కంపెనీల్లో పెట్టుబడిగా పెట్టారు. ప్రధానికి నచ్చిన ఆయన ప్రియ మిత్రుల ఆర్థిక కుంభకోణాలు బయట పడుతున్నప్పటికీ..ప్రధాని, ఆయన మంత్రులు మాత్రం విశ్వగురు, అమృత్‌కాల్ అంటూ నినాదాలు చేస్తున్నార్ను అని సోనియా ఎద్దేవా చేశారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, సంపాదన తగ్గిపోవడంలాంటి సమస్యలతో అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఆమె అన్నారు. 2004..2014 మధ్య కాలంలో యుపిఎ ప్రభుత్వం రూపొందించిన చట్టాలను మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కిందని, తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలపై పడిన పిడుగు అని ఆమె అభివర్ణించారు.



# ప్రమాణం చేసిన 'సుప్రీం' న్యాయమూర్తులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** దేశ సర్వోన్నత న్యాయస్థానంలో కొత్తగా ఐదుగురు న్యాయమూర్తులు చేరారు. తెలుగు వ్యక్తి జస్టిస్ పులిగోరు వెంకట సంజయ్ కుమార్‌తోపాటు జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అసనుద్దీన్ అమానుల్లా, జస్టిస్ మనోజ్ మిశ్ర సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా ప్రమాణస్వీకారం చేశారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ వీరితో ప్రమాణం చేయించారు. దీంతో సర్వోన్నత న్యాయస్థానంలో న్యాయమూర్తుల సంఖ్య 32కి చేరుకుంది. ఇక రెండే ఖాళీలు ఉన్నాయి. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని కొలీజియం గతేడాది డిసెంబరు 13న ఈ అయిదుగురి పేర్లను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఈ ప్రతిపాదనల విషయంలో సుప్రీం, కేంద్రానికి మధ్య ఇటీవల అభిప్రాయబేధాలు తలెత్తిన విషయం విదితమే. ఈక్రమంలోనే ఈ సిఫార్సులకు ఎట్టకేలకు కేంద్రం ఆమోదముద్ర వేసింది. గత శనివారం నోటిఫికేషన్ జారీచేసింది. కాగా మిగిలిన రెండు ఖాళీలకు కూడా కొలీజియం గత నెల సిఫార్సులు పంపించింది. ఈ ప్రతిపాదనలపై కేంద్రం ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుతం సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా పనిచేస్తున్న జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ తర్వాత సర్వోన్నత న్యాయస్థాన ధర్మాసనంపై కూర్చోబోతున్న రెండో తెలుగు వ్యక్తి జస్టిస్ పులిగోరు వెంకట సంజయ్ కుమార్. సుదీర్ఘకాలం ఎపి అడ్వకేట్ జనరల్‌గా సేవలందించిన ఆయన తండ్రి పి.రామచందారెడ్డిది చిత్తూరు జిల్లా. జస్టిస్ సంజయ్ కుమార్ 1963 ఆగస్టు 14న హైదరాబాద్‌లో జన్మించారు. అక్కడే విద్యాభ్యాసం కొనసాగించారు. హైదరాబాద్ నిజాం కాలేజీలో డిగ్రీ, ఢిల్లీ విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రం చదివారు. 1988లో న్యాయవాదిగా వృత్తి జీవితం ప్రారంభించారు. 2000 నుంచి 2003 వరకు ఉమ్మడి ఏపి హైకోర్టులో ప్రభుత్వ న్యాయవాదిగా సేవలందించారు. 2008 ఆగస్టు 8న అక్కడే అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2010 జనవరి 20న శాశ్వత న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2019 అక్టోబర్ 14న పంజాబ్-హరియాణా హైకోర్టుకు బదలీ అయ్యారు. 2021 ఫిబ్రవరి 12న మణిపుర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు.



# యాత్ర దరఖాస్తుకు రుసుం లేదు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** ముస్లింల పవిత్ర స్థలం మక్కా యాత్రకు హాజ్‌కు వెళ్లేందుకు ఈ యేడాది దరఖాస్తు చేసుకునే వారికి శుభవార్త. ఈ సంవత్సరం హాజ్ యాత్రీకులు దరఖాస్తుతో ఎటువంటి ఫీజు చెల్లించనవసరం లేదని మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సోమవారం తెలిపింది. అలాగే ఈసారి యాత్రీకులు బయలుదేరే ప్రదేశాలను 10 నుంచి 25కు పెంచారని ఆ వర్గాలు తెలిపాయి. తాము బయలుదేరే ప్రదేశాలను ఎంపిక చేసుకునేందుకు హాజ్ యాత్రీకులు రెండు ఆప్షన్‌లు ఇవ్వనున్నారు. అయితే గత యేడాది.. దేశంలోని హాజ్ కమిటీ హాజ్ యాత్రకు వెళ్లే వారు 65 యేళ్ల లోపు ఉండాలని నిబంధన విధిస్తూ సర్క్యులర్‌ను విడుదల చేయడంతో వేలాది మంది దరఖాస్తుదారులు హాజ్‌యాత్రకు వెళ్లలేకపోయారు. అయితే ఈ యేడాది.. 2023 హాజ్ సీజన్ కోసం కోవిడ్ నిబంధనలను తొలగించాలని సౌదీ అరేబియా నిర్ణయించింది. ఈ మేరకు గత నెలలో హాజ్ కింగ్‌డమిస్ మంత్రిత్వ శాఖ, ఉమ్రాహ్ ప్రకటించింది. అయితే కోవిడ్‌కు ముందు సంవత్సరం.. 2.6 మిలియన్ యాత్రీకులు హాజ్ యాత్ర చేయగలిగారు. అయితే గత సంవత్సరం మళ్లీ విదేశీ యాత్రీకులకు సౌదీ అరేబియా దేశం స్వాగతం పలికింది. సాలీనా హాజ్‌ను సందర్శించే యాత్రీకుల సామర్థ్యం 30 మిలియన్లకు పెంచాలనేది సౌదీ అరేబియా రాజు మహమ్మద్ బిన్ సల్మాన్ ఉద్దేశం. తద్వారా 2030 నాటికల్లా దేశానికి 50 బిలియన్ రియాల్స్ ఆదాయం సమకూర్చుకోవాలని నిర్ణయించారు. ఈ సారి హాజ్ యాత్ర సీజన్ జూన్ 26 నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉందని మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ వర్గాలు తెలిపాయి.

# గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో ఆగిన వందేభారత్ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్



**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమంలో భాగంగా దేశంలో ప్రతిష్టాత్మకంగా ఉత్పత్తి చేస్తూ ప్రస్తుతం దేశవ్యాప్తంగా అందరి నోటా వినిపిస్తున్న వందే భారత్‌హై స్పీడ్ ఎక్స్ ప్రెస్ రైలు సోమవారం గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో ఆకస్మికంగా దర్శనం ఇవ్వడం చర్చనీయాంశమైంది.ఈ విషయమై రైల్వే అధికార వర్గాలతో ప్రస్తావించగా చెన్నైలోని ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో తాజాగా ఉత్పత్తి చేసిన వందేభారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును ఫార్మేషన్‌ను రైల్వే శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, సెంట్రల్ రైల్వే ప్రధాన కేంద్రమైన ముంబైకు పంపే క్రమంలో దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్, రేణిగుంట-గుంతకల్లు-వాడిల మధ్య గుంతకల్లు డివిజన్‌కు చెందిన లోకో పైలట్లు, రైల్వే మేనేజర్లు విధులు నిర్వహించాల్సి ఉండటంతో, వందేభారత్ హై స్పీవడ్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును రేణిగుంట క్ర్యూ గుంతకల్లు వరకు, గుంతకల్లు క్ర్యూ, వాడి వరకు విధుల నిర్వహణ క్రమంలో పనిచేయాల్సి ఉన్నందున వందే భారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలు గుంతకల్లులో ఆపాల్సి వచ్చిందని వివరించారు.

# విద్యాశాఖ కేటాయింపులపై తెలంగాణ విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాల పెదవి విరుపు

## కనీసం 7 శాతం కూడా కేటాయించ లేదని మండిపాటు

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సోమ వారం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయించిన నిదులు సంతృప్తికరంగా లేవని ఇటు విద్యార్థి సంఘాలతోపాటు.. అటు ఉపాధ్యాయ సంఘాలు విమర్శిస్తున్నాయి. విద్యా రంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 7 శాతం నిదులను కూడా కేటాయించలేదని విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు మండిపడుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయింపులు సంతృప్తికరంగా లేవని టీఎస్ యూటీఎఫ్ అభిప్రాయపడింది. విద్యా రంగాన్ని అభివృద్ధి చేయడానికి ఈ కేటాయింపులు ఏమాత్రం సరిపోవన్నారు. ఇంగ్లీష్ మీడియం కోసం ప్రత్యేకంగా ఉపాధ్యాయులు, మౌలిక వసతుల కోసం కేటాయింపులు లేవని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భారీ బడ్జెట్‌లో మరొకసారి విద్యా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని భారత విద్యార్థి ఫెడరేష న్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ విమర్శించింది. మొత్తం బడ్జెట్‌లో విద్య రంగానికి కేవలం 6.57 శాతం(రూ. 19,093 కోట్లు) మాత్రమే కేటాయిం చిందని సంఘం రాష్ట్ర కార్యదర్శి నాగరాజు తెలిపారు. విద్యారంగానికి కనీసం 10 శాతం కూడా నిధులను కేటాయించలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరించిందని పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ విమర్శించింది.

# మండలిలో బడ్జెట్ ప్రవేశ పెట్టిన మంత్రి ప్రశాంత్‌రెడ్డి

## గంట 45 నిమిషాలపాటు ప్రసంగాన్ని చదివిన మంత్రి

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన 2023-24 సంవత్సర రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను శాసనమండలిలో ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు తరపున రోడ్లు భవనాలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి



వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రవేశ పెట్టారు. సోమవారం ఉదయం 10.30 గంటలకు సభ ప్రారంభం కాగానే వార్షిక బడ్జెట్‌ను ప్రవేశ పెట్టాలని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మంత్రిని ఆదేశించారు. దీంతో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను మంత్రి ప్రశాంత్‌రెడ్డి సభలో ప్రవేశ పెట్టారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ. 2,90,396 కోట్ల వ్యయాన్ని ప్రతిపాదిస్తున్నట్టు మంత్రి తెలిపారు. అందులో రెవెన్యూ వ్యయం రూ. 2,11,685 కోట్లు కాగా క్యాపిటల్ వ్యయం రూ. 37,525 కోట్లుగా బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. గంట 45 నిమిషాల పాటు మంత్రి ప్రశాంత్‌రెడ్డి బడ్జెట్‌లోని వివరాలను సభ్యులకు చదివి వినిపించారు. మంత్రి బడ్జెట్ ప్రసంగం ముగిసిన వెంటనే సభను బుధవారానికి వాయిదా వేస్తున్నట్టు చైర్మన్ సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు.

## రెవెన్యూ రాబడి రూ.2,16,566 కోట్లు

### రెవెన్యూ వ్యయం రూ,2,11,685 కోట్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 5:** సాధించిన దానికి సంతృప్తి చెంది అక్కడే ఆగిపోకుండా సరికొత్త లక్ష్యాలతో ముందడుగు వేస్తామని భారీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి హరీశ్‌రావు.... మొత్తం బడ్జెట్‌లో రెవెన్యూ రాబడి రూ. 2,16,566 కోట్లు, మూలధన రాబడి రూ. 55,278 కోట్లుగా ప్రతిపాదించారు. రెవెన్యూ రాబడిలో పన్నుల ద్వారా రూ. 1,31,028 కోట్లు, పన్నేతర ఆదాయం రూ. 22,808 కోట్లు వస్తుందని అంచనా వేశారు. కేంద్ర పన్నుల్లో వాటా రూ. 21,470 కోట్లు,గ్రాంట్ల ద్వారా రూ. 41,259 కోట్లు వస్తాయని తెలిపారు. రుణాల ద్వారా రూ. 46,317 కోట్లు సమకూర్చుకుంటామని స్పష్టం చేశారు.
మొత్తం ఆదాయంలో రెవెన్యూ వ్యయం రూ. 2,11,685 కోట్లుగా ఉంటుందున్న సర్కార్... మూలధన వ్యయం రూ. 37,525 కోట్లని పేర్కొంది. రుణాలు,అడ్వాన్సుల చెల్లింపులకు రూ. 28,479 కోట్లు, మూలధన పంపిణీ రూ. 12,606 కోట్లని ప్రతిపాదించారు.
ఖర్చులు పోనూ రెవెన్యూ మిగులు రూ. 4881 కోట్లుగా ఉంటుందని ప్రతిపాదించిన సర్కార్,ద్రవ్య లోటు రూ. 38,234 కోట్లుగా అంచనా వేసింది. రాష్ట్ర తలసరి ఆదాయం 2022-23లో రూ. 3,17,115 ఉండవచ్చన సర్కారు... ఇది జాతీయ సగటు అయిన రూ. 1,70,620 కంటే 86శాతం ఎక్కువని స్పష్టం చేసింది.

# విద్యకు స్వల్పంగా పెరిగిన బడ్జెట్

- గతేడాది 6.24 % కాగా, ఈసారి 6.57 % కేటాయింపు
- మన ఊరు- మన బడికి పెంచని నిధులు
- మహిళా యూనివర్సిటీకి రూ. 100 కోట్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో విద్య శాఖకు గత ఏడాది కంటే స్వల్పంగా నిధులను పెంచారు. గత ఏడాది రూ. 16,043 కోట్లు కేటాయించగా.. ఈ ఏడాది ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో రూ. 19,093 కోట్లను కేటాయించినట్టు ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రకటించారు. గత ఏడాది బడ్జెట్‌లో 6.24 శాతం నిధులు కేటాయించగా.. ఈ ఏడాది మొత్తం బడ్జెట్‌లో 6.57 శాతం నిధులను కేటాయించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది రూ. 3050 కోట్లు ఎక్కువగా కేటాయించారు. మొత్తం బడ్జెట్ నిధుల్లో శాతంగా చూస్తే గత ఏడాది కంటే స్వల్పంగా పెరిగింది. అయితే విద్యా శాఖకు కేటాయింపులపై విద్యార్థి సంఘాలతోపాటు అధ్యాపక సంఘాలు పెదవి విరుస్తున్నాయి. విద్యారంగానికి కనీసం 20 నుంచి 30 శాతం నిధులను కేటాయించాల్సి ఉండగా.. కనీసం 7 శాతం నిధులను కూడా కేటాయించలేదని సంఘాలు మండిపడు తున్నాయి. గత ఏడాది 2022-23లో విద్యాశాఖకు రూ. 16,043 కోట్లు కేటాయించగా.. ఈ ఏడాది 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ. 19,093 కోట్లు కేటాయించారు. గత ఏడాది కంటే 0.33 శాతం అదనంగా నిధులు కేటాయించారు. అయితే రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా మన ఊరు- మన బడి కార్యక్రమాన్ని ప్రత్యేక పథకంగా ప్రారంభించి కొనసాగస్తున్నారు. గత ఏడాదిలోనే ఇందుకోసం రూ. 3497 కోట్లను కేటాయించారు. రాష్ట్రంలోని 26వేల ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం రూ. 7297 కోట్లను కేటాయిస్తున్నట్టు గత ఏడాది ప్రకటించారు. అయితే ఈ ఏడాది ఎంత మేరకు నిదులను ఖర్చు చేస్తారనే విషయాన్ని బడ్జెట్‌లో స్పష్టం చేయలేదు. గత ఏడాది 9123 పాఠశాలలకు రూ. 3497 కోట్లను కేటాయించారు. మిగిలిన వాటిని వివిధ దశల్లో అభివృద్ధి చేయాలని.. ఇందుకోసం మొత్తంగా 7297 కోట్లను కేటాయించినట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఏడాది మహిళా యూనివర్సిటీ కోసం రూ. 100 కోట్లు కేటాయించారు. గత ఏడాది కూడా కేటాయించినప్పటికీ ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. ఈ ఏడాది మరోసారి రూ. 100 కోట్లను కేటాయిస్తున్నట్టు బడ్జెట్‌లో ప్రకటించారు. ఈ ఏడాది విశ్వవిద్యాలయాల్లో మౌలిక వసతుల కల్పనకు రూ. 500 కోట్లను ప్రత్యేకంగా కేటాయిస్తున్నట్టు ప్రకటించారు. రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీకి రూ. 20 కోట్లను కేటాయించారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల భవనాల కోసం రూ. 9 కోట్లను కేటాయించారు. ప్రభుత్వ పరీక్షల నిర్వహణ కోసం రూ. 30 కోట్లను కేటాయించగా.. టెక్స్ట్ బుక్స్ ప్రెస్‌కు రూ. 73 కోట్లను కేటాయించారు. ఈ ఏడాది విద్యా శాఖకు రూ. 19,093 కోట్లను కేటాయించారు. పాఠశాల విద్యకు 16,092 కోట్లు.. ఉన్నతవిద్యకు రూ. 2,541 కోట్లు.. సాంకేతికవిద్యకు రూ. 459 కోట్లు కేటాయించారు. సోమవారం ప్రకటించిన బడ్జెట్‌లో పాఠశాల విద్యకు 5.54 శాతం నిధులను కేటాయించగా.. ఉన్నత విద్యకు 1శాతమే నిధులను కేటాయించారు.



# మాజీ ఎమ్మెల్యే భీంరెడ్డి విగ్రహావిష్కరణ

## హాజరైన మంత్రులు, ఎమ్మెల్యేలు

**గుంతకల్లు టౌన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, స్వర్గీయ భీంరెడ్డి విగ్రహావిష్కరణ అట్టహాసంగా జరిగింది. అనంతపురం జిల్లా గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో పట్టణ శివారులోని కొనుకొండ్ల రోడ్డులో సోమవారం ఏర్పాటు చేసిన కార్య క్రమానికి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. భీంరెడ్డి విగ్రహాన్ని రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భగనులశాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆవిష్కరించారు.

అనంతరం ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగసభను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ భీంరెడ్డితో తనకు పరిచయం లేకపోయినా ఎమ్మెల్యేగా హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కలిస్తే ఆప్యాయంగా పలకరించేవారన్నారు. ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం ఆనందంగా వుందన్నారు. భీంరెడ్డి కుటుంబం నుండి ముగ్గురు ఎమ్మెల్యేలు, ఒక శాసన మండలి సభ్యులు వుండడం అరుదుగా కనిపించే విషయమన్నారు. పంచ పాండవుల్లాగా ఉన్నతమైన రాజకీయం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరుతుందన్నారు. ప్రస్తుత వైకాపా పాలనలో గతంలోలాగా జన్మభూమి కమిటీలు లేవని అవినీతికి అవకాశం లేకుండా పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో తాము పనిచేస్తుండడం గర్వంగా వుందన్నారు. రెండు సంవత్సరాలు కరోనాతో రాష్ట్రం అతలాకుతలమైనా ఎక్కడా సంక్షేమ పథకాలు ఆపలేదని ఆయన పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి భీమాపార్కును ప్రారంభించారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన లబ్దిదారులకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా అసైన్డ్ భూముల పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికశాఖామంత్రి గుమ్మనూరు జయరాం, హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్, ఎంఎల్‌సిలు శివరామిరెడ్డి, వెన్నపూస గోపాల్‌రెడ్డి, ఎమ్మెల్యేలు సాయిప్రసాద్‌రెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గిరిజమ్మ, వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, నియోజకవర్గంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


భీంరెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

# సిఎస్ అధ్యక్షతన స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ కమిటి సమావేశం

**సచివాలయం. ఫిబ్రవరి 6. ప్రభాతవార్త.** స్టేట్ ఇన్వెస్ట్మెంట్ ప్రమోషన్ కమిటి సమావేశం సోమవారం సచివాలయంలోని సిఎస్ సమావేశ మందిరంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రధానంగా రాష్ట్రంలో పరిశ్రమలు, కంపెనీలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన వివిధ కంపెనీలకు ప్రభుత్వ పరంగా సమకూర్చాల్సిన భూములు, వివిధ రాయితీలు, ఇతర ప్రోత్సహకాల కల్పన అంశాలపై విస్తృతంగా చర్చించడం జరిగింది. ముఖ్యంగా పరిశ్రమల శాఖలో ప్రత్యేక ప్యాకేజీ ఇన్సెంటివ్‌లకు సంబంధించి ఎనిమిది అజెండా అంశాలతో పాటు విధాన నిర్ణయాలకు చెందిన అంశాలపై కమిటి సమీక్షించింది. ఐటి, ఇంధన శాఖలకు సంబంధించిన అజెండా అంశాలపై సమావేశంలో చర్చించి పరిశ్రమలు, కంపెనీలకు అందించాల్సిన ప్రోత్సహకాలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించి విధాన పరమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు కరికల వలవన్, కె.ప్రవీణ్ కుమార్, ఎస్ఎస్ రావత్ పాల్గొనగా దృశ్య మాధ్యమం ద్వారా ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పాల్గొనారు. అలాగే ఈ సమావేశంలో ఐటి శాఖ కార్యదర్శి సౌరవ్ గౌర్, ఎంఎయుడి కమీషనర్ ప్రవీణ్ కుమార్, పరిశ్రమల శాఖ కమీషనర్ సృజన, ఎపి మారిటైమ్ బోర్డ్ సిఇఒ షన్మోహన్‌లతో పాటు తదితర ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 'హోం'కు రూ.9,599 కోట్ల బడ్జెట్

- గత యేడాదితో పోలిస్తే రూ.284 కోట్లు అదనం
- పోలీసుల పనితీరును ప్రశంసిస్తూ అసెంబ్లీలో ఆర్థిక మంత్రి హరీశ్‌రావు ప్రసంగం

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో 2023..2024 ఏడాదికిగానూ హోం శాఖకు 9,599 కోట్ల రూపాయలను సర్కారు కేటాయించింది. గత ఏడాదితో పోలిస్తే ఈ కేటాయింపులు 284 కోట్ల రూపాయలు అదనంగా వుండడం గమనార్హం. ఈ కేటాయింపులపై ఆర్థిక మంత్రి హరీష్ రావు శాసనసభలో సోమవారం మాట్లాడుతూ పోలీసు శాఖ పనితీరును ప్రశంసించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు బేషుగ్గా వున్నాయని, ఇందుకు పోలీసుల కృషి కారణమని అభినందించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు నిరంతరం మెరుగ్గా వుండాన్నదే సిఎం కెసిఆర్ లక్ష్యమని, ఈ క్రమంలోనే పోలీసు శాఖకు తెలంగాణ ఏర్పడ్డ తొలినాళ్లలోనే అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందని ఆయన వెల్లడించారు. ఆర్తులను రక్షించడంతో పాటు ధూర్తులను శిక్షించాలన్నదే తమ సిద్దాంతమని మంత్రి హరీష్ రావు తెలిపారు. రాష్ట్రంలో మత ఘర్షణలు లేకుండా చేయడంలో తమ సర్కారు విజయం సాధించిందని, ఇదే సమయంలో మాదకద్రవ్యాలపై యుద్ధం ప్రకటించిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు సవ్యంగా వుండడంతో తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ అంతకంతకూ పెరుగుతుందని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడులు వస్తున్నాయని హరీష్ రావు తెలిపారు. పోలీసు శాఖను పటిష్టం పరచడంలో భాగంగా హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లలో మెగాసిటీ పోలీసింగ్‌గా పరిగణించి మరింత బలో పేతం చేయాలని తమ సర్కారు నిర్ణయించిందని హరీష్ రావు తెలిపారు, ఇందుకోసం ఈ మూడు కమిషనరేట్లలో కొత్తగా 56 శాంతి భద్రతల పోలీసు స్టేషన్లు, ఐదు శాంతి భద్రతల డివిజన్లు, 19 ట్రాఫిక్ పోలీసు స్టేషన్లు, నాలుగు ట్రాఫిక్ ఎసిపి డివిజన్లు, రెండు ట్రాఫిక్ డిసిపి జోన్లు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.
ఇదే సమయంలో రాష్ట్రంలో మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో, సైబర్ నేరాల భరతం పట్టేందుకు సైబర్ సేఫ్టీ బ్యూరోలను ఏర్పాటు చేశామని హరీష్ రావు వెల్లడించారు. బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన అధునాతన కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను గత ఏడాది ఆగస్టు నెలలో ప్రారంభించామని, ఇందులో అధునాతన వ్యవస్థలు వున్నాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో నిఘా వ్యవస్థను పటిష్టం చేసేందుకు 9.80 లక్షల సిసి కెమెరాలను ఏర్పాటు చేశామని, గత ఏడాదితో పోలిస్తే వీటి సంఖ్య మరో లక్ష పెరిగిందని, దేశంలో ఇంతటి స్థాయిలో సిసి కెమెరాలు మరే రాష్ట్రంలోనూ లేవని ఆయన వెల్లడించారు. ఇదే సమయంలో ప్రభుత్వ కొత్తగా 31,198 పోలీసు ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందని, పోలీసు నియామకాల్లో 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ క్రమంలోనే తెలంగాణ పోలీసు శాఖకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక అవార్డులు అందాయని, రాష్ట్ర పోలీసు శాఖ ప్రస్తుతం దేశానికి రోల్ మాడల్‌గా వుందని హరీష్ రావు తెలిపారు. విపత్తుల సమాయ నిర్వహణ విభాగం (అగ్నిమాపక శాఖ) మరింత పటిష్టంగా వుండేందుకు గత ఏడాది కొత్తగా 18 ఫైర్ స్టేషన్లను ఏర్పాటు చేశామని, దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో ఫైర్ స్టేషన్లు వున్నట్లయ్యిందని ఆయన తెలిపారు. అగ్నిమాపక శాఖ జారీచేసే లైసెన్సులను ఆన్‌లైన్ ద్వారానే ఇచ్చేలా వెబ్ పోర్టల్ ఏర్పాటు చేశామని మంత్రి వెల్లడించారు.

### హోం శాఖ కేటాయింపుల్లో భీముని వాటా పోలీసు శాఖదే

ఇదిలావుండగా ఈసారి బడ్జెట్‌లో హోం శాఖకు జరిగిన కేటాయింపులు 9599 కోట్ల రూపాయలు వున్నాయి. హోం శాఖ పరిధిలోకి వచ్చే పోలీసు, జైళ్లు, అగ్నిమాపక విభాగం, ఎస్‌పిఎఫ్, జువనైల్ హోం విభాగాలకు ఈ నిధులను కేటాయిస్తారు. అయితే మొత్తం బడ్జెట్‌లో భీముని వాటా పోలీసు శాఖకే కేటాయింపులు జరుగుతాయనడం తెలిసిందే. హోం శాఖలో పెద్దదైన విభాగం పోలీసు శాఖ కావడంతో ఈ విభాగానికి కేటాయింపులు కూడా భారీగానే వుంటాయి. ఇక పోలీసు శాఖకు జరిగే కేటాయింపుల్లో ఎక్కువగా హైదరాబాద్ సిటీ పోలీసు కమిషనరేట్‌కు, ఆ తరువాత సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లకు కేటాయింపులు వుంటాయి. ఆ తరువాత నిఘా విభాగం, డిజిపి కార్యాలయం తదితర విభాగాలకు కేటాయింపులు వుంటాయి. ఈసారి పోలీసు శాఖలో కొత్తగా డిసిపి, ఎసిపి స్థాయి పోస్టులు, శాంతి భద్రతల పోలీసు స్టేషన్లు, ట్రాఫిక్ పోలీసు స్టేషన్లు రావడంతో పోలీసు శాఖకు అదనపు కేటాయింపులు జరగడం విశేషం. ఇదే సమయంలో అగ్నిమాపక శాఖకు కూడా ఈసారి కేటాయింపులు గతంతో పోలిస్తే కొంతమేర పెరిగాయని చెబుతున్నారు. కొత్తగా 18 ఫైర్ స్టేషన్లను ఏర్పాటు చేయడంతో కేటాయింపులు పెరిగాయి.



# పట్టణ, పల్లె ప్రగతి నిధులు నేరుగా స్థానిక సంస్థల ఖాతాల్లోకి

## పంచాయతీరాజ్ శాఖకు రూ.31,426 కోట్లు

### స్థానిక సంస్థలకు మరో శుభవార్త తెలిపిన ఆర్థిక మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖకు అత్యధికంగా బడ్జెట్‌ను కేటాయించింది. రూ. 31,426కోట్ల రూపాయలను ప్రతిపాదించారు. తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థలకు మరో శుభవార్తను



తెలిపింది. ఈ ఆర్థిక సంవత్సరం నుంచి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే పట్టణ ప్రగతి, పల్లె ప్రగతి నిధులతో పాటు, ఫైనాన్స్ కమిషన్ నిధులను కూడా స్థానిక సంస్థల ఖాతాల్లోకి నేరుగా బదిలీ చేయాలని సీఎం కెసిఆర్ నిర్ణయించినట్లు ఆర్థిక మంత్రి హరీష్‌రావు వెల్లడించారు. ఈ సంస్కరణ వల్ల స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ఫైనాన్స్, ట్రెజరీలు ఆమోదం కోసం వేచి చూడకుండా, స్వతంత్రంగా నిధులు వినియోగించుకునే అవకాశం కలుగుతుంది. 2022-23లో స్వచ్ఛ భారత్ మిషన్‌లో తెలంగాణ గ్రామాలు 13 జాతీయ అవార్డులు దక్కించుకుందన్నారు.
తెలంగాణ ఏర్పాటు అయనప్పటి నుంచి రూ. 4209కోట్లతో 8160కిలోమీటర్ల మేర రహదారులను అభివృద్ధి చేశామన్నారు. వీటాఇలో 6075 రోడ్లు పంచాయతీరాజ్ శాఖకు సంబంధించినవి . దెబ్బ తిన్న పంచాయతీరాజ్ పాత రోడ్ల మరమత్తులు, నిర్వహణ కోసం రూ. 2000కోట్ల కేటాయించారు.


2023-24 ఆర్థిక సంవత్సర బడ్జెట్ ప్రతుల బ్యాగ్‌ను సిఎం కెసిఆర్‌కు అందజేస్తున్న మంత్రి హరీశ్‌రావు

# ఆసరా పెన్షన్లకు రూ.272కోట్లు అదనపు కేటాయింపులు

## రూ.12000 కోట్లు కేటాయింపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఆసరాల పెన్షన్లకు గత యేడాది కంటే రూ. 272కోట్లు అధికంగా కేటాయింపులు చేసింది. గత బడ్జెట్‌లో ఆసరా పెన్షన్లకు రూ. 11,728కోట్లు కేటాయింపులు చేయగా, ప్రస్తుతం 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ. 12000కోట్లను కేటాయింపులు చేసింది.
దాదాపు గత బడ్జెట్‌లో కేటాయించిన దానికంటే ప్రస్తుతం సంవత్సరం రూ. 272కోట్లు అదనంగా కేటాయింపులు చేసింది. తెలంగాణ ప్రభుత్వం రూ. 2016, రూ. 3016 రూపాయల పెన్షన్ ఇస్తుంది. 2014లో పెన్షన్ దారుల సంఖ్య 29,21, 828 మందికి రూ. 861 కోట్లు ఖర్చు అయ్యేవి. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత 44,12,882 మందికి పెంచారు. దీని కోసం రూ. 11,626 కోట్లు కేటాయించిది. ఇక 57సంవత్సరాలు నిండి తరువాత పెన్షన్ ఇస్తున్నారు. 2022లో కొత్తగా 8,96,592 మందికి మంజూరు చేశారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి రూ. 54,989 కోట్ల రూపాయలను ఆసరా పెన్షన్ లబ్దిదారులకు అందించారు.

# పురపాలక శాఖకు రూ.11,372 కోట్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** రోజురోజుకు పట్టణీకరణ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల అవసరాల కోసం పట్టణాలను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకుని వెళ్తున్నట్లు, అందులో భాగంగానే పురపాలక శాఖకు రూ. 11,372కోట్ల రూపాయలను ప్రతిపాదించారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు, హైదరాబాద్‌తో సహా ఇతర మున్సిపల్ కార్పోరేషన్‌లకు ఇప్పటి వరకు ప్రభుత్వం రూ. 3855కోట్ల రూపాయలను నిధులను ఇచ్చింది. ఈ పథకం ద్వారా పట్టణాల్లో పారిశుధ్య, పచ్చదనం,మెరుగైన పౌరసలు అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అన్ని మున్సిపాలిటీలు, కార్పోరేషన్‌లో 144 సమీకృత వెజ్, నాన్‌వెజ్ మార్కెటల నిర్మాణాల రూ. 522 కోట్లతో చేపట్టింది. పనులు శరవేగంగా జరుగుతున్నాయి. శ్మశానాలకు ఆధునిక వసతులను వైకుంఠదామలుగా మార్చేందుకు ఇప్పటికే రూ. 346కోట్ల కేటాయించడం జరిగింది.
ఎస్ఆర్‌డిపి పనులలో భాగంగా 42కీలక రహదారులు, ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, ఆర్ఓబిలను అభివృద్ధి చేపట్టింది. రూ. 275కోట్ల లింక్ రోడ్డు నిర్మాణాలను పూర్తిచేసింది. విమానశ్రయంలో సంవత్సరానికి 4కోట్ల మంది ప్రయాణం చేసిన సరిపడే విధంగా విమానశ్రయ విస్తరణ పనులు రూ. 7500కోట్లు జరుగుతున్నాయన్నారు. రాయదుర్గం నుంచి శంషాబాద్ వరకు 31 కిలోమీటర్ల మేర రూ. 6250కోట్లతోపనులు చేపట్టింది. ఈ ప్రాజెక్టు పనులను రాష్ట్ర ప్రభుత్వం సొంత నిధులతో వచ్చే మూడుసంవత్సరాలలో పూర్తిచేయనుందన్నారు.
ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఉన్న జనాభాకు తాగునీటి సరఫరా చేసే ప్రాజెక్టు పనులు హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్ సంస్థకురూ. 1956 కోట్లు పనులు చేపట్టింది. జిహెచ్ఎంసి పరిధిలో ఇండ్లనిర్మాణాలు జరుగుతున్నాయి. జాతీయ స్థాయిలో స్వచ్ఛత లీగ్‌లో కోరుట్ల, ఆలంపూర్, ఫిర్యాదిగూడ అవార్డు గెలుచుకుంది. దేశంలో పట్టణాభివృద్ధిలో అవార్డులు అందుకున్న రాష్ట్రాల్లో తెలంగాణ రెండో స్థానంలో నిలిచింది. పురపాలక శాఖకు ప్రస్తుత బడ్జెట్‌లో రూ. 11,372కోట్లను కేటాయింపులు చేసినట్లు తెలిపారు.

# ఐటీ, పరిశ్రమల శాఖకు రూ.4,037 కోట్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులకు స్వర్గదామంగా మారిందని ఆర్థిక మంత్రి హరీష్‌రావు వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన టిఎస్ఐపాస్ చట్టం విప్లవాత్మకమైన మార్పులను తీసుకుని వచ్చింది. పరిశ్రమల స్థాపనకు సంబంధించిన అనుమతుల ప్రక్రియ అత్యంత సులభతరంగా మారిందన్నారు. 24గంటల విద్యుత్, మెరుగైన, శాంతి భద్రతలు, స్థిరమైన, సమర్ధవంతమైన పరిపాలన నెలకొన్నందున జాతీయ, అంతర్జాతీయ స్థాయి దిగ్గజ సంస్థల తెలంగాణకు తరలివస్తున్నాయి. టిఎస్ ఐపాస్ ద్వారా ఇప్పటి వరకు 22,110 పరిశ్రమలకు అనుమతులు లభించాయి. గత ఎనిమిదిన్న రేండ్లుగా ఐటి, ఇతర పారిశ్రామిక రంగాలలో 40బిలియన్ యుఎస్‌డిపైగా పెట్టుబడులను ఆకర్షించింది. 22లక్షల 35వేల ఉద్యోగాలు కలిగాయన్నారు. ఐటి రంగాన్ని ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం వరంగల్, కరీంనగర్, ఖమ్మంలలో ఐటి టవర్లను నిర్మించింది. వినూత్న ఆవిష్కరణలో ముందుకు వచ్చే ఔత్సాహికయువ పారిశ్రామిక వేత్తలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. వారి ఆలోచనలను ఆవిష్కరణలుగా మలచుకొనేందుకు, సామాజికంగా ఉపయోగపడే ఉత్పత్తుల రూపలక్పనకు టి హబ్, వీహబ్, టీ వర్క్స్, రీచ్ సంస్థల ద్వారా అండదండలు అందిస్తుంది. సూక్ష్మ, మధ్యతరగతి పరిశ్రమలకు సంబంధించి దండుమల్కాపూర్‌లో గ్రీన్ పార్కును 570 ఎకరాల్లో ఏర్పాటు చేయడం జరిగింది. పరిశ్రమల శాఖకు ఈ బడ్జెట్‌లో రూ. 4037కోట్ల రూపాయలను ప్రతిపాదించినట్లు ఆర్థిక మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు.



# ప్రభుత్వం చెప్పేవన్నీ మాయమాటలే

## ● సిఎల్పీ నేతీ భట్టి విక్రమార్క



**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** తెలంగాణ బడ్జెట్‌లో మంత్రి హరీశ్‌రావు అంకెల గారడి, మాయమాటలు తప్ప ఏమిలేవని సిఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. ప్రజలను మరోసారి మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయం వచ్చేసరికి హామీలతోనే కాలం వెళ్లదీస్తున్నారని చెప్పారు.గత బడ్జెంట్ హామీలే ఇప్పటికీ అమలు కాలేదని భట్టి విక్రమార్క గుర్తుచేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో బలహీన వర్గాలకు ఒరిగిందేమీ లేదన్న భట్టి 8 ఏళ్లుగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పడుతున్నాయని ఆరోపించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రుణమాఫీ ఎక్కడ అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సందర్భంగా వచ్చిన ప్రతిసారి అధికార పార్టీ నేతలు 24 గంటల కరెంట్ ఇస్తున్నామని చెబుతూన్నరని, కానీ 5 గంటలు కూడా కరెంట్ రావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో లిక్కర్ ఆదాయం ఒక్కటే భారీగా కనిపిస్తోందని, నిరుద్యోగ భృతి, గిరిజన బంధు ఏమైనాయని భట్టి నిలదీశారు. నీళ్లు, నిధులు, నియామకాలు ఎక్కడ అని ప్రశ్నించారు. కృష్ణా జలాలకు సంబంధించి ప్రాజెక్టుల మాటే లేదని, ఎవరో అధికారులు రాసిస్తే దాన్ని హరీశ్‌రావు చదివారని భట్టి ధ్వజమెత్తారు. విద్యార్థులను గాలికి వదిలేశారన్నారు. ఇక రుణమాఫీ నిధులు ఏమయ్యాయని ప్రభుత్వంపై భట్టి ప్రశ్నల వర్షం కురిపించారు.

**బడ్జెట్‌లో చెప్పేదానికి, వాస్తవానికి పొంతనలేదు:**

**ఎమ్మెల్యే ఈటల రాజేందర్**



తెలంగాణ బడ్జెట్ కేటాయింపులపై బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ స్పందించారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ..బడ్జెట్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'బడ్జెట్‌లో చెప్పేదానికి వాస్తవానికి పొంతన లేదు. విద్యా, వైద్య రంగానికి సరైన కేటాయింపులు లేవు. విద్యావాలంటీర్లకు జీతాలు ఇవ్వలేని దుస్థితి ఉంది. మన ఊరు-మన బడి రంగులత కల, ఆరోగ్యశ్రీ కింద వైద్యం అందించలేమని ప్రైవేటు ఆసుపత్రుల యాజ మాన్యాలు చెబుతున్నాయి. ఆరోగ్యశ్రీ డబ్బులను ఆసుపత్రులకు ప్రభుత్వం ఇవ్వడంలేదు. కాంట్రాక్టర్లకు రెండు, మూడేళ్లైనా డబ్బులు రావడంలేదు. తెలంగాణలో ఎక్సైజ్ శాఖ ఆదాయం 10వేల కోట్ల నుంచి 45వేల కోట్లకు పెరిగింది' అంటూ కామెంట్స్ చేశారు. రైతాంగానికి రుణమాఫీ నాలుగేళ్లు అయినా చేయలేదని తెలిపారు. రైతు రుణమాఫీపై ఊసే లేదని..చేస్తారా లేదా స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు వేతనాలు మొదటి తేదీ రాకపోవడంతో ఈఎంఐలు సమయానికి చెల్లించలేకపోతున్నారన్నారు. మధ్యాహ్నం భోజనం వండే వారికి వెయ్యి రూపాయలతు ఇస్తున్నారని..అవి కూడా రెండేళ్ళకు ఓసారి ఇస్తున్నారని విమర్శించారు. కెసిఆర్ కిట్‌కు ప్రభుత్వం బిల్లులు చెల్లించడం లేదనాన నరు. అంగన్‌వాడీలకు డబ్బు సరిగా ఇవ్వడంలేదన్నారు.బాసర ట్రిబుల్ ఐటీలో ప్రభుత్వ నిర్లక్ష్యంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు. గురుకులలో సరైన వసతులు లేవని.. విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. విద్యావాలంటరీలకు, విదేశీ విద్యకు వెళ్లే వారికి సరైన సమయానికి స్కాలర్‌షిప్ డబ్బు రావడం లేదని తెలిపారు.కాంట్రాక్టర్‌లకు ఏ శాఖలోనూ సమయానికి బిల్లులు రాక ఆత్మహత్య చేసుకున్నారని ఈటల రాజేందర్ అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. చివరి బడ్జెట్‌లోనూ సిఎం కెసిఆర్ అన్ని వర్గాలను దారుణంగా మోసం చేసిందని ఫైర్ అయ్యారు. హామీలతోనే కెసిఆర్ ప్రభుత్వం కాలం వెళ్లదీస్తోందన్నారు.అంతా వట్టిదే..డబ్బా బడ్జెట్ అంటూ వ్యాఖ్యనించారు.

**గత బడ్జెట్‌నే రిపీట్ చేసింది:**

**ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

కెసిఆర్ ప్రభుత్వం గత బడ్జెట్‌నే రిపీట్ చేసిందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ..రుణమాఫీని ఇప్పటివరకు పూర్తి చేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితబంధులో కేటాయింపులు పెంచలేదని, హౌసింగ్ బోర్డును ఎత్తేశారని మండిపడ్డారు. స్వయం ఉపాధిపై భరోసా కల్పించలేకపోయారని పేర్కొన్నారు. ఉద్యోగాలత భర్తీ, నిరుద్యోగ భృతి సరిగ్గా చేయడం లేదన్నారు. ఉత్తర తెలంగాణ గల్ఫ్ బాధితులు పెరుగుతున్నారని, గల్ఫ్ సహాయనిధి పెంచాలని జీవన్‌రెడ్డి సూచించారు. గల్ఫ్‌లో మృతి చెందినవారి కుటుంబాలకు సాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.



## వైద్య శాఖకు రికార్డుస్థాయి కేటాయింపులు

సిఎం కెసిఆర్,

మంత్రి హరీశ్‌రావుకు ధన్యవాదాలు

పబ్లిక్‌హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్ర చరిత్రలోనే వైద్య, ఆరోగ్య శాఖకు రికార్డు స్థాయిలో రూ. 12,161 కోట్లను కేటాయించి



నందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి టి హరీష్ రావుకు పబ్లిక్‌హెల్త్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత ఏడాదితో పోల్చితే రూ. 721 కోట్లు అధికంగా కేటాయింపులు జరిగాయ న్నారు. తాజా బడ్జెట్‌లో కేటాయిం పులు ఆరోగ్య తెలంగాణ సాదన దిశగా మరింత దోహదం చేయనున్నాయని చెప్పారు. వైద్య రంగంలో మరిన్ని విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతున్నాయని జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో వాటికి అనుబంధంగా నర్సింగ్ కాలేజీలను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించడం హర్షణీయమన్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలో వైద్య విద్యను మెరుగుపరచడంతోపాటు తెలంగాణ బిడ్డలకు ఉపాధి కల్పనకు బాటలు వేస్తుందన్నారు. గర్భిణుల్లో ఎనీమియా నివా రణకు 9 జిల్లాల్లో ప్రారంభించిన కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ల పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరిం చడం గొప్ప విషయమన్నారు. దీని ద్వారా గర్భిణీలోలన రక్తహీనతను నివారిం చడంతోపాటు .. మాతాశిశు మరణాలను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుం దన్నారు. ఇందుకోసం రూ. 200 కోట్లను కేటాయించడం పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మరో 100 బస్తీ దవఖానాలను ప్రారంభించనున్నట్టు ప్రకటించడంతో బస్తీ ప్రజలకు వైద్యం మరింత చేరువ కానుందన్నారు. సీఎం కేసీఆర్ ఆశయానికి అనుగుణంగా కృషి చేసి ఆరోగ్య తెలంగాణ లక్ష్యం సాకారం చేస్తామని శ్రీనివాసరావు ప్రకటించారు.

## దేశ ఆర్థిక వ్యవస్థకు పునాదుల్లా కేంద్ర బడ్జెట్

### అవగాహన సదస్సులో ప్రొఫెసర్ కృష్ణారెడ్డి



**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** దేశ ఆర్థిక వ్యవస్థకు పునాదులు వేసే విధంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ఉందని హెచ్ఎస్‌యు అసిస్టెంట్ ప్రొఫెసర్ చిట్టేడి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం కొత్తపేట డివిజన్ కుశాల్ కన్వెన్షన్ సెంటర్లో 2023-24 యూనియన్ బడ్జెట్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశంతో పాటు ప్రపంచంలోనే అనేక దేశాలు అనుసరించే విధంగా ఉందన్నారు. విద్యా, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతను ఇస్తూ బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. డిజిటల్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు గ్రీన్ బడ్జెట్‌కు పునాదులు వేసే విధంగా బడ్జెట్ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొప్పుల నరసింహారెడ్డి, ప్రేమ్‌మహేశ్వర్ రెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గం బిజెపి కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, పలువురు మేధావులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులు ఘనం : సిపిఎం

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** ఆ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కేటాయింపుల్లో ఘనంగా ఉందని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ విమర్శించింది. ఖర్చులు మాత్రం నామ మాత్రంగా ఉన్నాయని పేర్కొంది. సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశం సోమవారం జరగగా.. అందులో బడ్జెట్‌పై చర్చించినట్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. 2023-24 బడ్జెట్‌ను రూ. 2,90,396 కోట్లతో ప్రవేశ పెట్టారని తెలిపారు. బడ్జెట్‌లో వడ్డీ మాఫీ క్రింద రూ. 22,407 కోట్లఉ, అప్పు చెల్లింపుల కింద రూ. 28,480 కోట్ల చెల్లింపులు ఉన్నాయన్నారు. ఈ చెల్లింపుల మొత్తం బడ్జెట్‌లో 18 శాతానికి పైగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

గృహ నిర్మాణానికి కేటాయించినట్టు ప్రకటించిన రూ. 12వేల కోట్లఉ బడ్జెట్‌లో చూపలేదనానరు. రాష్ట్రంలో విద్యారంగానికి రూ. 19,093 కోట్లు మాత్రమే కేటాయించారని గుర్తు చేశారు. వైద్య, ఆరోగ్య రంగానికి రూ. 12,161 కోట్లు చూపించినప్పటికీ నేటికీ అనేక మంది ఆరోగ్యానికి దూరంగా ఉన్నారని తెలిపారు. విద్య, వైద్యానికి అదనపు నిధులు కేటాయించాలని.. కేటాయించిన నిధులను పూర్తిగా అభివృద్ధికి ఖర్చు చేయాలని తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు.

### కేటాయింపులను పూర్తిగా అమలు చేయాలి: సిపిఐ

బడ్జెట్‌లో చేసిన కేటాయింపులను పూర్తి ఖర్చు చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కోరారు. నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వా లనానరు. గిరిజనులకు గిరిజన బంధు అమలు చేయాలన్నారు. 80వేల ఉద్యోగాల ఖాళీలను భర్తీ చేయడం సంతోషమే కానీ.. నియామక ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం నిరుద్యోగులకు రూ. 3000 నిరుద్యోగ భృతిని ఇవ్వాలన్నారు. వ్యక్తి కేంద్రీకరణగా నిదులు కేటాయించాలన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, మరుగుదొడ్ల నిర్మాణంకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు.

## శుష్క వాగ్దానాలు - శూన్య హస్తాలు

● బడ్జెట్ అంతా డొల్ల.. ఎలక్షన్ స్టంట్‌ను తలపిస్తుంది

● బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్



**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు ప్రవేశపెట్టిన బడ్జెట్ అంతా డొల్ల అని, ఎలక్షన్ స్టంట్‌ను తలపిస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు బడ్జెట్‌పై బండి సంజయ్ ఒక ప్రకటన విడుదలచేశారు. శుష్కవాగ్దా నాలు, శూన్య హస్తాలే, ఆత్మస్తుతి-పరనింద అన్నట్లుగా ఉందన్నారు. కేంద్రాన్ని తిట్టడం,కెసిఆర్ ప్రభుత్వాన్ని పొగడటం తప్ప ఏమీలేదన్నారు.ఎస్సీ, ఎస్టీ,బిసి, ఈబిసి సహా అన్ని వర్గాలను పూర్తిగా వంచించేలా బడ్జెట్ రూపొందించారన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో వివిధ సందర్భాల్లో కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామిలన్నింటినీ చివరి యేడాదైన నెరవేరుస్తారని ఆశించిన ప్రజలకు ఈ సారి కూడా ప్రభుత్వం మొండిచేయి చూపించిందన్నారు. బడ్జెట్‌లో 50శాతం నిధులను ఖర్చుచేయని కెసిఆర్ ప్రభుత్వ తీరును చూస్తుంటే మాటలు కోటలు దాటుతున్నాయ్, చేతలు గడప దాటం లేదనే సామెతకు అద్దంపడుతుందన్నారు. రూ.లక్షలోపు రైతులకు రుణామాఫీకి రూ.19,700కోట్లు నిధులు అవసరం ఉందని, కానీ ఈ సారి బడ్జెట్‌లో రూ.6285కోట్లు కేటాయింపులు చేశారు. దళితబంధు విషయంలో దగా చేశారని, గత యేడాది రూ.17,700కోట్లు కేటాయిస్తే సగం కేటాయించలేదన్నారు. విద్యా, వైద్య రంగాలను ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. బడ్జెట్‌లో విద్యను ఏడు శాతం, వైదానికి నాలుగు శాతం లోపు మాత్రం నిధులు కేటాయించడాన్ని చూస్తుంటే పేద, మద్య తరగతి ప్రజలపై మరింత భారం మోపేలా బడ్జెట్ కేటాయింపులు ఉండటం దారుణం అన్నారు. రాష్ట్ర ఆదాయానికి, కేటాయింపులకు, ఖర్చులకు ఏమాత్రం పొంతన లేని బడ్జెట్, ఉద్యోగులకు ప్రతినెల ఏ రోజు జీతాలిస్తారో చెప్పలేని ప్రభుత్వం బడ్జెట్ పేరుతో చేస్తున్న అంకెల గారడిని చూపి జనం నవ్వుకుంటున్నారన్నారు.

రూ.2,90,396 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ప్రభుత్వం ఆదాయం మాత్రం రూ.1.31లక్షల కోట్లుగానే చూపింది. మిగిలిన రూ.1.60లక్షల కోట్లు ఎక్కడి నుంచి సమకూరుస్తారో చెప్పకపోవడం సిగ్గుచేటు అన్నారు. గ్రాంట్లు, పన్నుల వాటా రూపేణా ఈ బడ్జెట్‌లో రూ.62వేల కోట్లకు పైగా చెల్లిస్తోందన్నారు. ఇవిపోగా మిగిలిన ఆదాయాన్ని కెసిఆర్ ప్రభుత్వం, మద్యం, భూముల అమ్మకంతోపాటు అప్పుల ద్వారా, ప్రజలపై భారత మోపడం ద్వారా మాత్రమే సకూర్చుకునేందుకు కుట్ర చేస్తుందన్నారు. కెసిఆర్ సర్కారు డొల్ల బడ్జెట్‌ను బిజెపి పక్షాన ప్రజల్లో ఎండగడతామన్నారు.

## ఎంఐఎం నేత అక్బరుద్దీన్‌తో కాంగ్రెస్ నేతల భేటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** ఎంఐఎం నేత అక్బరుద్దిన్ ఓవైసితో కాంగ్రెస్ నేతలు భేటి అయ్యారు. రాష్ట్రంలోని 50 నియోజకవర్గాలలో నిజంగా పోటీచేస్తారా? అంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అడిగగా, ఖచ్చితంగా పోటీచేస్తామంటూ అక్బరుద్దన్ చెప్పారు. బిజెపి బి టీమ్ అని ప్రచారం చేస్తున్నారని, కానీ మేము ప్రజాస్వామ్య యుతంగా ముందుకు వెళ్తున్నామన్నారు. దేశం, రాష్ట్రంలో బిజెపి చేసే అరాచకాలు పెరిగిపోతున్నాయన్నారు. బిజెపి పూర్తిగా ఓటు బ్యాంక్ పోలరైజ్ చేస్తుందన్నారు. మేము తమ వర్గానికి అండగా ఉంటామన్నారు. ఇలా అయితే ఎంఐఎం చేస్తుంది ఏమిటని శ్రీధర్‌బాబు ప్రశ్నించారు. మీ వర్గానికి అంటే బిజెపి ఏజెండా కూడా అదే కదా అన్ని ప్రశ్నించారు. ఎవరు ఏమనుకున్న వచ్చేఎన్నికల్లో ఎంఐఎం విస్తరిస్తుందన్నారు.



## వ్యవసాయానికి ప్రాధాన్యత ఏమీ లేదు

**కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి సుంకేట**

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వలేదని కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి సుంకేట అన్నారు.గత బడ్జెట్‌కి ఇప్పుడు పెంచి చూపిన, ఇది అంకెల గారడి అన్నారు.కేటాయింపులకు మాత్రమే పరిమితం అవుతున్నా, ప్రభుత్వం ఖర్చుపెట్టడంలో ఏమాత్రం శ్రద్ద చూపలేదన్నారు.గత నాలుగు బడ్జెట్‌లలో రుణమాఫీకి రూ.20వేల కోట్లపై కోట్లు కేటాయించిన కేవలం రూ.1200కోట్ల లోపుఖర్చుచేసిందన్నారు. ఇది అంకెల గారడి బడ్జెట్ అని, తెలంగాణలో ఎంతో ప్రాముఖ్యమైన వాణిజ్య పంట పసుపును పూర్తిగా విస్మరించారన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ది ఉంటే ఇది వరకు కేటాయించిన బడ్జెట్‌లో ఎంత ఖర్చుచేశారో చెప్పాలన్నారు.

# కేంద్రం ఆంక్షలు విధిస్తున్నా ముందుకే

≫ పెడుతున్న అంక్షలు,తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం శాసనసభలో రాష్ట్ర బడ్జెట్ ప్రతిపాదనలు ప్రవేశపెడుతున్న సందర్భంగా కేంద్రం తీరుపై విమర్శలు చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక సామర్థ్యం మేరకు రుణ పరిమితిని రూ.53,970 కోట్లుగా బడ్జెట్‌లో పొందుపరిచి, సభలో ఆమోదించుకున్నామని,కానీ కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా రూ.15,033 కోట్లు కోత పెట్టి ఈ పరమితిని రూ.38,937 కోట్లకు తగ్గించిందని, ఈ నిర్ణయం పూర్తిగా అసంబద్ధమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సంఘం చేసే సిఫార్సులను యథాతథంగా అమలుపరిచే సత్సంప్రదాయానికి తిలోదకాలిచ్చిందని పేర్కొన్నారు. పన్నుల వాటాలో తెలంగాణకు209-20 సంవత్సరంలో ఇచ్చిన మొత్తానికి తగ్గకుండా రూ.723 కోట్లు స్పెషల్ గ్రాంట్ ఇవ్వాలని 15వ ఆర్థిక సంఘం చెప్పినప్పటికీ కేంద్రం ఇవ్వకుండా మొండి చెయ్యి చూపిందన్నారు. 2021-26 సంవత్సరాలకు గానూ 15వ ఆర్థిక సంఘం తెలంగాణ రాష్ట్రానికి రూ.5,374 కోట్లు గ్రాంటుగా వ్వాలని సిఫారసు చేస్తే ఇవి కూడా ఇవ్వకుండా కేంద్రం తెలంగాణకు తీవ్రమైన అన్యాయం చేసిందన్నారు. దేశ చరిత్రలో ఏ ప్రభుత్వమూ ఈ విధంగా ఆర్థిక సంఘం సిఫార్సులను బేఖాతరు చేయలేదన్నారు.

ఆంధ్రప్రదేశ్ పునర్వవస్థీకరణ చట్టంలోని 94(1) సెక్షన్ ప్రకారం తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల్లోనూ కేంద్ర పన్నులలో రాయితీలు ప్రకటించి తద్వారా ఆర్థిక,పారిశ్రామిక,అభివద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, కానీ కేంద్ర ప్రభుత్వం నామ మాత్రపు రాయితీలతో ఉభయ రాష్ట్రాల ప్రయోజనాలను దెబ్బతీసిందన్నారు. విభజన చట్టంలోని 94(2)సెక్షన్ ప్రకారం వెనుకబడిన జిల్లాల అభివృద్ధి కోసం కేంద్రం నిధులు కేటాయించాలని, ఇందుకోసం కేంద్రం ఏడాదికి రూ.450 కోట్లు చొప్పున తెలంగాణకు ఇవ్వాల్సి ఉండగా మూడు సంవత్సరాలకు సంబంధించి రూ.1350 కోట్లు ఇవ్వనేలేదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ పథకానికి రూ.19,205 కోట్లు,మిషన్ కాకతీయ పథకానికి రూ.5000 కోట్లు ఇవ్వాలని నీతి అయోగ్ కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసినప్పటికీ కేంద్ర సర్కార్ ఒక్క పైసా కూడా ఇవ్వలేదన్నారు.

రాష్ట్రాంలో కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ,బయ్యారం స్టీల్ ప్లాంట్,గిరిజన యూనివర్సిటీని స్థాపించాలని విభజన చట్ల స్పష్టంగా పేర్కొన్నదని, కానీ ఎమిమిదిన్నరేండ్లయినా ఈ హామీలు నెరవేరలేదన్నారు. పైగా మంజూరైన ఐటిఐఆర్ ప్రాజెక్టను రాష్ట్రానికి రాకుండా చేసిందన్నారు. నదీజలాల చట్టం సెక్షన్ 3ను అనుసరించి నూతన రాష్ట్రమైన తెలంగాణకు రావాల్సిన కృష్ణా జలాల వాటాను నిర్ణయించాలని బ్రజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌కు కేంద్రం సూచించాల్సి ఉండగా, కేంద్రం అకారణమైన కాలయాపన చేస్తుందని, దీంతో తెలంగాణ ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలుగుతున్నదన్నారు. కృష్ణా నదిపై తలపెట్టిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, డిండి వంటి ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్రం ఆటంకం కలిగిస్తుందన్నారు. 2022 ఆగస్టులో కేంద్ర విద్యుత్ శాఖ బకాయిల చెల్లింపు పేరిట ఇచ్చిన ఉత్తర్వు తెలంగాణ పట్ల కేంద్రం ప్రదర్శిస్తున్న వివక్షకు మరో నిదర్శమన్నారు. విద్యుత్ సరఫరాకు సంబంధించి రూ. 3,441.78 కోట్లను అసలు కింద రూ.3,315.14 కోట్లను వడ్డీ కింద లెక్క వేసి మొత్తంగా రూ,6,756.92 కోట్లను తెలంగాణ డిస్కంలు ఏపీ జెన్‌కోకు 30రోజుల్లోగా చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర విద్యుత్ శాఖ ఆదేశాలిచ్చిందని, విద్యుత్ వినియోగానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ నుంచి మన రాష్ట్రానికి రావాల్సిన రూ.17,828 కోట్ల బకాయిలు ఇప్పించాలని కేంద్ర ప్రభుత్వానికి,కేంద్ర హోంమంత్రిత్వ శాఖకు పలుమార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ కేంద్రం పట్టించుకోవడం లేదన్నారు. చివరకు కోర్టును ఆశ్రయించడం తప్ప తెలంగాణకు మరో మార్గం లేకపోయిందన్నారు. 2014-15 రాష్ట్రం ఏర్పడిన కొత్తలో కేంద్ర పథకాల కింద ఇవ్వాల్సిన రూ.495 కోట్లను కేంద్ర మంత్రిత్వ శాఖలు బాధ్యతా రహితంగా ఆంధ్రప్రదేశ్‌కు బదిలీ చేశాయని ఉద్దేశ్య పూర్వకంగానో లేక పొరపాటుననే జరిగిన ఈ అన్యాయాన్ని సవరించమని తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న విజ్ఞప్తులను కేంద్రం పెడ చెవిన పెడుతున్నదన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఖాతాలో వేసిన నిధులను తెలంగాణకు తిరిగి సర్దుబాటు చేయడంలో కేంద్రం నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నదన్నారు. సాక్షాత్తు పార్లమెంట్ ఆమోదించిన పునర్వ్యవస్థీకరణ చట్టంలో పేర్కన్న అంశాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం పూర్తిగా అప్రజాస్వామికమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం సహకారం లేకపోయినా,గత ఎనిమిదిన్నరేండ్లలో తెలంగాణ రాష్ట్రం సాధించిన గణనీయమైన ప్రగతి వివరాలను సంక్షిప్తంగా సభ ముందుంచుతున్నట్లు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంపై కక్షనూ,వివక్షనూ ప్రదర్శిస్తున్నా, అనేక ఆర్థిక ఆంక్షలు విధిస్తున్నా సంక్షేమం,అభివృద్ధిలో ఏనాడూ కొరత రానివ్వకుండా తెలంగాణ ప్రభుత్వం ప్రజా ప్రయోజనాలను కాపాడుతున్నదని పేర్కొన్నారు. దేశంలో ప్రతీఘాతక శక్తులు సామాజిక సామరస్యాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్న సందర్భంలో తెలంగాణ గంగా జమునా తెహజీబ్‌ను పరిరక్షిస్తూ శాంతి,సామరస్యాలను కంటికి రెప్పలా కాపాడుతున్నదని, ఎవెరెన్ని కుట్రలు చేసినా మా మనోబలం గానీ, మాకున్న ప్రజాబలం గానీ చెక్కుచెదరన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంపై కక్షను, వివక్షనూ ప్రదర్శిస్తున్నా, అనేక ఆర్థిక ఆంక్షలు విధిస్తున్నా సంక్షేమం, అభివృద్ధిలో ఏరోజు కొరత రానివ్వకుండా తెలంగాణ ప్రభుత్వం ప్రజా ప్రయోజనాలను కాపాడుతుందన్నారు.రానున్న రోజుల్లోనూ జాతి నిర్మాణంలో తెలంగాణ మరింత ఉజ్వల పాత్రను నిర్వహించే విదంగా పురోగతిమిస్తుందన్నారు.

దళితులు, గిరిజనులు, మైనార్టీలు, బడుగు బలహీన వర్గాల ప్రజలు, అగ్రవర్ణ పేదలు అందరి జీవితాల్లో సంపూర్ణమైన వికాసాన్ని సాధించేంత వరకు విశ్రాంతి, విరామం ఎరుగక పరిశ్రమిస్తూ ఉంటామని, ప్రగతి ప్రస్థానాన్ని కొనసాగిస్తూ ఉంటామన్నారు. దీని కోసం రాజీలేని మార్గాన్ని అనుసరిస్తామని, ఈ మహా సంకల్పానికి సంపూర్ణమైన అండదండలు అదించాలని తెలంగాణ ప్రజానీకాన్ని సవినయంగా కోరుతున్నట్లు తెలిపారు.

## బడ్జెట్ అంకెల గారడీ

బిజెపి ఎంపి డా.లక్ష్మణ్



**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశా ఎ ట్టిన బడ్జెట్ కేవలం అంకెల గారడి మాత్రమేనని బిజెపి ఎంపి లక్ష్మణ్ ఆరోపించారు. ఆడ లేక మద్దెలో ఓడినట్లు కేంద్రంపై ఆరోపణలు చేశారన్నారు. అసెంబ్లీ సమావేశాలు కేవలం మోడిని తిట్టడదనికి, బిజెపిపై నిందులు వేయడానికి మాత్రమే పెట్టు కున్నారన్నారు. అసెంబ్లీలో విపక్షాలకు అధికార పార్టీ సమయమివ్వడం లేదన్నారు. తొమ్మిది సంవత్సరాల వార్షిక బడ్జెట్‌లు ఏనుగు తొం దంలా, కేటాయింపులు మాత్ర ఎలుకంతా ఉన్నా యన్నారు. ప్రజలను భ్రమల్లోకి నెట్టే శాయన్నారు. తెలంగాణలో మహిళా సంఘాల పొదుపు చేసుకున్న సొమ్ముకు వడ్డీలేదన్నారు. రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణ నాల్గవ స్థానంలో ఉందన్నారు. కానీ ప్రభుత్వం మాత్రం ఆబ్ కి బార్ కిసాన్ సర్కార్ అంటోందన్నారు. కెటిఆర్ తమది నాలుగు కోట్ల కుటుంబ పాలన అంటున్నారని, అయితే నాలుగుకోట్ల కుటుంబంలో నలుగురికి మాత్రం మంత్రి పదవులు ఎందుకంటూ విమర్శించారు.

# రోహిత్ శర్మకు అగ్ని పరీక్ష

## అయిదు టెస్ట్‌లతో తేలనున్న భవితవ్యం!



**న్యూఢిల్లీ:** విరాట్ కోహ్లి వారసత్వాన్ని కొనసాగిస్తూ టీమిండియా పగ్గాలు అందుకున్న రోహిత్ శర్మకు అసలు సిసలు పరీక్ష ఎదురైంది. ప్రతిష్ఠాత్మక బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ అతని కెప్టెన్సీ భవితవ్యానికి పరీక్షగా మారింది. ఆసియాకప్ 2022, టీ20 ప్రపంచకప్ వైఫల్యంతో ఇప్పటికే టీ20 సారథ్య బాధ్యతలను కోల్పోయిన రోహిత్ శర్మ టెస్ట్ కెప్టెనీ కూడా కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది. ఓ వైపు టీమిండియా ప్రతిష్ఠాత్మక బోర్డర్, గవాస్కర్ ట్రోఫీ కోసం రెడీ అవుతుంటే మరోవైపు రోహిత్ శర్మ టెస్ట్ కెప్టెన్సీపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. ఈ నెల 9 నుంచి మొదలయ్యే ఈ మెగా సిరీస్‌ను గెలవడంతో పాటు ఐసిసి వరల్డ్ టెస్ట్ చాంపిన్‌షిప్ ఫైనల్లోనూ టీమిండియా విజయం సాధించి తీరాలి. అలా జరిగితేనే హిట్‌మ్యాన్ టెస్ట్ కెప్టెన్‌గా మరికొన్ని రోజులు ముందుకు సాగుతాడు. లేదంటే అతని ప్లేస్‌లో మరెవరైనా రావచ్చనే సంకేతాలు బలంగా కనిపిస్తున్నాయి. ఈ విషయాన్ని బిసిసిఐ ఇప్పటికే రోహిత్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. నాయకత్వంతో పాటు రోహిత్ బ్యాటింగ్‌తోనూ ఈ సిరీస్‌లో మెప్పించాల్సి ఉంది. కెరీర్ ప్రారంభంలో టెస్ట్‌ల్లో మిడిలార్డర్‌లో ఆడిన రోహిత్ మొదట్లో అదరగొట్టినా ఆ తర్వాత విఫలమయ్యాడు. తొలి రెండు మ్యాచ్‌ల్లో ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి శతకాలు సాధించాడు. కానీ ఆ తర్వాత మూడో శతకం కోసం మరో 19 మ్యాచ్‌ల వరకు ఎదురు చూడాల్సి వచ్చింది. ముఖ్యంగా విదేశాల్లో పేలవ ప్రదర్శన చేశాడు. స్వదేశంలో 2019 సౌతాఫ్రికాతో సిరీస్‌లో టెస్టుల్లోనూ ఓపెనర్‌గా మారడంతో అతని దశ తిరిగింది. విశాఖలో ఓపెనర్‌గా తొలి టెస్టులోనే రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ సెంచరీలు చేశాడు. మూడో మ్యాచ్‌లో ఏకంగా ద్విశతకం బాదేశాడు. 2021 ఇంగ్లాండ్ సిరీస్‌లోనూ రాణించాడు. కానీ గాయాల కారణంగా ఇటీవల అతని టెస్టు కెరీర్ సజావుగా సాగడంలేదు. టీమిండియా ఆడిన గత 10 టెస్టుల్లో 8 మ్యాచ్‌లకు దూరంగానే ఉన్నాడు. చివరగా నిరుడు మార్చిలో శ్రీలంకతో రెండు టెస్టుల్లో కలిపి 90 పరుగులు మాత్రమే చేశాడు. ఈ నేపథ్యంలో అతను బ్యాట్‌తోనూ రాణించి సహచరుల్లో స్ఫూర్తి నింపాల్సిన అవసరం ఉంది. డబ్ల్యుటిసి ఫైనల్‌తో 2021,23 సైకిల్ పూర్తవుతున్న నేపథ్యంలో కొత్త కెప్టెన్ హయాంలో 2023,25 సైకిల్‌ను మొదలుపెట్టాలని బిసిసిఐ భావిస్తోంది. కెప్టెన్సీ మార్పు గురించి చర్చించలేదు. కానీ కొత్త సైకిల్‌లోనూ కెప్టెన్‌గా కొనసాగాలంటే ఖచ్చితంగా ఫలితాలు చూపెట్టాలి. ఆ రిజల్ట్స్‌ను బట్టే సారథిని కొనసాగించాలా? వద్దా? అనేది డిసైడ్ అవుతుంది అని బిసిసిఐ అధికారి పేర్కొన్నాడు. 2013కు ముందు భారత్ చివరిసారి ఐసిసి ట్రోఫీని నెగ్గింది. ఆ తర్వాత 2018లో ఆసియా కప్‌ను సొంతం చేసుకుంది. రోహిత్ కెప్టెన్ అయ్యాక టీమిండియా వన్డే, టి20ల్లో నంబర్‌వన్ ర్యాంక్‌ను సాధించింది. టెస్ట్‌ల్లోనూ టాప్ ర్యాంక్‌కు చేరువవుతోంది. కానీ రోహిత్ ఒక్క ఐసిసి ట్రోఫీని మాత్రం సాధించిపెట్టలేకపోతున్నాడు. అందుకే బిసిసిఐ కూడా ఐసిసి ట్రోఫీ కోసం ఆతృతగా వెయిట్ చేస్తోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో మరో ఐసిసి ట్రోఫీని కోల్పోలేం. ఈ విషయాన్ని రోహిత్‌కు తెలిపాం. మనం వరల్డ్‌కప్ గెలవకపోతే ద్వైపాక్షిక సిరీస్‌లో ఎన్ని విజయాలు సాధించినా వృథాయే. అందుకే ఈ సారి ఆ కరువు నుంచి బయటపడాలని భావిస్తున్నాం అని బిసిసిఐ అధికారి ఒకరు వ్యాఖ్యానించారు.




## బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ అంటే కోహ్లీకి పూనకాలే

**న్యూఢిల్లీ:** భారత్, ఆస్ట్రేలియా మధ్య జరగనున్న ప్రతిష్ఠాత్మక బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి మరో మూడు రోజుల్లో తెరలేవనుంది. నాగ్‌పూర్ వేదికగా గురువారం ప్రారంభం కానున్న ఈ ట్రోఫీలో పరుగుల వరద పారించడానికి ఇరు జట్ల బ్యాటర్లు నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తున్నారు. విజయం కోసం తమ వ్యూహాలను సైతం సిద్ధం చేసుకుంటున్నారు. ఈ సిరీస్‌లో వరల్డ్ బెస్ట్ టీమ్స్ తలపడుతుండటంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇప్పటికే ఈ సిరీస్‌కు సంబంధించిన చర్చలు జోరుగా జరుగుతుండగా మాజీ క్రికెటర్లు తమ అంచనాలను వెల్లడిస్తున్నారు. అభిమానులు గత రికార్డులను పరిశీలిస్తూ పరుగుల వరద పారించిన ఆటగాళ్ల వివరాలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ నిలిచాడు. ఈ ట్రోఫీలో మొత్తం 34 మ్యాచ్‌ల్లో 65 ఇన్నింగ్స్‌లు ఆడిన సచిన్ 56.24 సగటుతో 3262 పరుగులు చేశాడు. ఇందులో 9 సెంచరీలు, 16 హాఫ్‌సెంచరీలున్నాయి. సచిన్ రిటైర్మెంట్ ప్రకటించి 9 ఏళ్లు అవుతున్నా ఈ రికార్డు చెక్కు చెదరలేదు. ఆ తర్వాత రికీ పాంటింగ్, వివిఎస్ లక్ష్మణ్, రాహుల్ ద్రావిడ్, మైకేల్ క్లార్క్ ఉన్నారు. ప్రస్తుతం క్రికెట్ ఆడుతున్న ఆటగాళ్లలో చతేశ్వర్ పుజారా అగ్రస్థానంలో ఉండగా స్టీవ్ స్మిత్, విరాట్ కోహ్లి తర్వాతి స్థానంలో ఉన్నారు. 2010,21 వరకు 20 మ్యాచ్‌ల్లో 37 ఇన్నింగ్స్‌లు ఆడిన చతేశ్వర్ పుజారా 54.08 సగటుతో 1893 పరుగులు చేశాడు. ఇందులో 5 సెంచరీలతో పాటు 10 హాఫ్ సెంచరీలు ఉండగా అత్యధిక స్కోర్ 2.4. ఇక 2013,2021 వరకు 14 మ్యాచ్‌ల్లో 28 ఇన్నింగ్స్‌లు ఆడిన స్మిత్ 72.58 సగటుతో 1742 పరుగులు చేశాడు. ఇందులో 8 సెంచరీలు, 5 హాఫ్ సెంచరీలు ఉండగా 192 అత్యధిక స్కోర్. విరాట్ కోహ్లి 20మ్యాచ్‌ల్లో 36 ఇన్నింగ్స్‌లో 48.5 సగటుతో 1682 రన్స్ చేశాడు. ఇందులో ఏడు సెంచరీలు, 5 హాఫ్ సెంచరీలు ఉండగా, అత్యధిక స్కోర్ 169. ఆసీస్‌పై ఇప్పటికే ఏడు సెంచరీలు బాదిన విరాట్ కోహ్లి తాజా సిరీస్‌లో చుక్కలుచూపిస్తాడని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. ఆస్ట్రేలియా అంటే విరాట్ కోహ్లికి పూనకాలే వస్తాయని, బౌలర్లకు చుక్కలు కనిపించడం ఖాయమని జోస్యం చెబుతున్నారు. అభిమానులే కాదు సంజయ్ బంగర్, ఆకాశ్ చోప్రా వంటి మాజీ క్రికెటర్లుసైతం ఆసీస్‌పై కోహ్లి చెలరేగుతాడని బంగర్ తెలిపాడు. టెస్ట్ ఫార్మాట్‌తో విరాట్ కోహ్లి అసలు సిసలు సత్తా బయట పడుతోంది. గత రెండున్నరేళ్లుగా అతను ఇబ్బందిపడ్డాడు. ప్రస్తుతం తనబ్యాటింగ్ అప్రోచ్ చాలా ఫ్రెష్‌గా ఉంది. టీ20, వన్డేల్లో తన బ్యాటింగ్‌ను ఆస్వాదించాడు. టెస్ట్ క్రికెట్‌లోనూ అదే ఫామ్‌ను కొనసాగించ గలడు. తన బ్యాటింగ్‌తో ఈ సిరీస్‌పై ప్రభావం చూపగలడు అని సంజయ్ బంగర్ పేర్కొన్నాడు.

## సూర్యను ఆడించడం కరెక్ట్ కాదు : బిసిసిఐ



**ముంబయి:** టీమిండియాకు కీలకమైన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి సమయం దగ్గర పడింది. రెండు జట్లు ఈ ట్రోఫీ కోసమే కాదు వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ చేరాలన్నా ఈ సిరీస్ గెలవాల్సిందే. పలువురు కీలక ఆటగాళ్లు ఈ సిరీస్‌కు దూరమవడంతో సూర్యకుమార్ యాదవ్ టెస్టు అరంగేట్రం చేస్తాడని వార్తలు వస్తున్నాయి. కానీ సూర్యను టెస్టులు ఆడించడం అంత మంచి నిర్ణయం కాదని నిపుణులు అంటున్నారు. దానికి కారణాలు ఏంటంటే సూర్యకుమార్ యాదవ్‌కు టెస్టు క్రికెట్‌లో ఎలాంటి అనుభవం లేదు. అసలు ఆడితే కదా అనుభవం వచ్చేది అనే వాదన సరైందే కానీ ఇలాంటి కీలకమైన సిరీస్‌లో చాలా ముఖ్యమైన స్థానంలో సూర్యకు అవకాశం ఇవ్వడం అంత సబబు కాదు. టీ20ల్లో అద్భుతంగా రాణించే సూర్య వన్డేల్లోపే ఆ ఫలితాలను పునరావృతం చేయలేకపోయాడు. అలాంటి వాడు టెస్టు క్రికెట్‌లో కష్టమైన స్థానంలో బ్యాటింగ్ చేస్తూ రాణించడం చాలా కష్టమనే చెప్పాలి. ఎందుకంటే ఇతర ఫార్మాట్లలో అద్భుతంగా రాణించిన చాలా మంది టెస్టుల్లో చేతులెత్తేసిన ఘట నలు చాలానే ఉన్నాయి కాబట్టి. సాధారణంగా టీమిండియాలో అరంగేట్రం చేసే ఆటగాళ్ల దేశవాళీ రికార్డులు చాలా మెరుగ్గా ఉంటాయి. అయితే సూర్యకుమార్ ఫస్ట్‌క్లాస్ రికార్డులు అంత గొప్పగా ఏం లేవు. టీమిండియాలో టెస్టు క్రికెట్ ఆడే బ్యాటర్లందరూ కూడా దేశవాళీల్లో 50పైగా సగటుతో పరుగులు చేసిన వాళ్లే. దీనికితోడు సర్ఫరాజ్ వంటి వాళ్లు కూడా భారీ సగటుతో టీమిండియాలో చోటు కోసం చూస్తున్నారు. ఇక సూర్య రికార్డు చూస్తే మొత్తం 79 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు ఆడిన అతను 44.75 సగటుతో 5549 పరుగులు మాత్రమే చేశాడు. వీటిలో 14 సెంచరీలు, 28 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ప్రస్తుతం టీమిండియాలో ఉన్న వాళ్లందరిలో ఫస్ట్‌క్లాస్ రికార్డు ఇంత ఘోరంగా ఉన్న ఆటగాడు సూర్య ఒక్కటే కావడం గమ నార్హం. అంటే అతను తనకు దక్కిన ఆరంభాలను ఉపయోగించు కోవడంలో ఏ మాత్రం సక్సెస్ కాలేకపోతున్నాడన్న మాట. శ్రేయాస్ అయ్యర్ లేకపోయినా సూర్యను జట్టులోకి తీసుకో కుండా మరొకరికి అవకాశం ఇచ్చే ఛాన్స్ కూడా టీమిండియా వద్ద ఉంది. టీమిండియాకు యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం సూపర్ ఫామ్‌లోఉన్నాడు. అతన్ని మిడిలార్డర్‌లో ఆడించాలని ఎప్పటినుంచో నిపుణులు సూచిస్తున్నారు. అయినా టీం మేనేజ్‌మెంట్ ఎప్పుడూ అతనితో ఈ ప్రయోగం చేయలేదు. అలా చేయడానికి ఇదే మంచి సమయంకూడా. ఎందుకంటే ప్రస్తుతం గిల్ ఉన్న ఫామ్‌కు ఇప్పుడయితే అతను ఏ స్థానంలో అయినా రాణించడం గ్యారంటీగా కనిపిస్తోంది. లేదంటే గిల్‌ను ఓపెనర్‌గా పంపి కెఎల్ రాహుల్‌ను మిడిలార్డర్‌లో పంపొచ్చు.

## వాళ్లు వస్తే ఎంత? రాకుంటే ఎంత?

### పాక్ మాజీ ప్లేయర్ సంచలన వ్యాఖ్యలు

**ఇస్లామాబాద్:** ఆసియా కప్ 2023 నిర్వహణ, వేదిక తదితర అంశాలపై చిక్కుముడి వీడలేదు. బహ్రెయిన్ వేదికగా జరిగిన ఆసియా క్రికెట్ కౌన్సిల్ సమావేశంలో ఈవిషయంపై మండలి ఓ నిర్ణయానికి వస్తుందని భావించినా అలాజరగలేదు. దీంతో వచ్చే నెలలో మరోసారి సమావేశమైన తర్వాత ఈ మెగా టోర్నీ ఎక్కడ జరుగుతుందన్న అంశంపై స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ ఈవెంట్ ఆడేందుకు భారత జట్టు పాక్‌కు వెళ్లదని బిసిసిఐ కార్యదర్శి, ఎసిసి అధ్యక్షుడు జైషా వ్యాఖ్యానించగా పాక్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ మాజీ కెప్టెన్ జావేద్ మియాందాద్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. భారత్ మద్దతు తమకేమీ అవసరం లేదని వాళ్లు పాకిస్తాన్‌లో ఆడకపోయినా ఫర్వాలేదని పేర్కొన్నాడు. పాక్ మీడియాతో మాట్లాడుతూ ఇండియా తనకు ఇష్టం వచ్చినట్లు చేసుకోనివ్వండి వాళ్లు వస్తే ఏంటి? రాకపోతే ఏంటి? వాళ్లతో మాకేం పనిలేదు. నిజానికి ఇక్కడ తప్పు బట్టాల్సింది ఐసిసిని. ప్రతి జట్టుకు ఒకే రకమైన నిబంధనలు ఉండాలి కదా. టీమిండియా పటిష్ట జట్టే కావచ్చు. అయినంత మాత్రాన వాళ్లొక్కటే క్రికెట్ ప్రపంచాన్ని నడిపించడం లేదు కదా. ప్రపంచం మొత్తం మీద వాళ్ల మాటే నెగ్గాటంలే కుదరదు. అయినా పాకిస్తాన్‌కు వచ్చి మీరెందుకు ఆడరు? ఒకవేళ ఇక్కడికి వచ్చి ఓడిపోతే ఆ దేశ ప్రజలు సహించరు. అందుకేనా అంటూ కవ్వింపు మాటలు మాట్లాడాడు.

## తండ్రిని మించిన కొడుకు

### డబుల్ సెంచరీ బాదిన విండీస్ క్రికెటర్!



**హైదరాబాద్:** వెస్టిండీస్ యువ ప్లేయర్, దిగ్గజ క్రికెటర్ శివ్ నరేన్ చంద్రపాల్‌తనయుడు తేజ్‌నరేన్ చంద్రపాల్ అరుదైన ఘనతను సాధించాడు. జింబాబ్వేతో జరుగుతున్న తొలి టెస్ట్‌లో తేజ్‌నరేన్ చంద్రపాల్ డబుల్ సెంచరీతో చెల రేగాడు. తేజ్‌నరేన్‌కు ఇది తొలి డబుల్ సెంచరీ కాగా ఈ ఇన్నింగ్స్‌తో అరుదైన ఘనతఖాతాలో వేసుకున్నాడు. క్రికెట్ చరిత్రలోనే డబుల్ సెంచరీలు బాదిన తండ్రీ కొడుకులుగా ఈ ఇద్దరూ నిలిచారు. క్రికెట్ చరిత్రలోనే ఏ తండ్రీ కొడుకులుకూడా ఈ ఘనతను అందుకోలేదు. భారత్‌కు చెందిన తండ్రికొడుకులు లాలా అమర్నాథ్, మొహిందర్ అమర్నాథ్, విజయ్ మంజ్రేకర్, సంజయ్‌మంజ్రేకర్, ఇఫ్తికార్, మన్సూర్ అలీఖాన్ పటౌడీ టెస్ట్‌ల్లో సెంచరీలు చేసినప్పటికీ తండ్రి కొడుకుల ఇద్దరూ డబుల్ సెంచరీలు చేయడం ఇదే తొలిసారి. అంతేకాకుండా అత్యుత్తమ వ్యక్తిగత స్కోర్ విభాగంలో తేజ్‌నరేన్ తండ్రి శివ్ నరేన్‌ను మించిపోయాడు.

# భారత్‌లోకి రష్యా ముడిచమురు

**బెంగళూరు, ఫిబ్రవరి 6:** రష్యా నుంచి మన దేశానికి క్రూడా యిల్ దిగుమతులు అంతకంతకూ పెరుగుతున్నాయి. తక్కువ ధరకే లభిస్తుండడంతో భారత్ భారీస్థాయిలో ముడి చమురును కొనుగోలు చేస్తోంది. కొన్ని నెలలుగా ఈ పరిస్థితి కొన సాగుతుండగా, జనవరి నెలలో ఎప్పుడూ లేని స్థాయికి చేరింది. ఒకప్పుడు ఒక శాతం కూడా లేని దిగుమతులు ఇప్పుడు ఏకంగా 28శాతానికి చేరినట్లు ఎనర్జీ కార్గో ట్రాకకర్ వొర్టెక్సా వెల్లడించింది. ఉక్రెయిన్‌పై సైనిక ర్యకు ముందు రష్యా నుంచి మన క్రూడాయిల్ దిగుమతులు కేవలం 0.2శాతం మాత్రమే. ఉక్రెయిన్‌పై దాడి తర్వాత పశ్చిమ దేశాలు ఆ దేశంపై ఆంక్షలు విధించాయి. దీంతో ఆదాయం కోసం ముడి చమురును డిస్కౌంట్ ధరకే ఆ దేశం అందిస్తోంది. దీంతో చైనా, భారత్ ఆ దేశం నుంచి తక్కువ ధరకే క్రూడాయిల్‌ను దిగుమతి చేసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే జనవరిలో రష్యా ముడి చమురు వాటా 28శాతానికి చేరింది. డిసెంబర్‌లో ఈ వాటా 26 శాతంగా ఉంది. రష్యా తర్వాత ఇరాక్ 20శాతం, సౌదీ అరేబియా 17శాతం, అమెరికా 9శాతం, యుఎఇ 8శాతం అత్యధికంగా మన దేశానికి క్రూడాయిల్‌ను ఎగుమతి చేస్తున్నాయి. దేశీయ అవసరాలు తీర్చుకోవడానికి ప్రపంచంలో ఎక్కడి నుంచైనా ముడి చమురును దిగుమతి చేసుకోవడానికి భారత్ సిద్ధంగా ఉందని ఇండియా ఎనర్జీ వీక్ కార్యక్రమానికి హాజరైన అధికారులు తెలిపారు. ఇరాన్, వెనిజులా మినహాస్తే రష్యా ఆయిల్‌ను దిగుమతి చేసుకున్న విషయంలో భారత్‌పై ఎలాంటి ఆంక్షలూ లేవని పేర్కొన్నారు. మరోవైపు రష్యా ఆయిల్‌పై బ్యారెల్‌కు 60డాలర్ల పరిమితిని జీ7 దేశాలు విధించగా, భారత్ అంతకంటే తక్కువకే కొనుగోలు చేస్తోందని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. రష్యా ఆయిల్‌ను చైనా, భారత్ ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్నాయి.




## 6,650 ఉద్యోగులకు డెల్ ఉద్వాసన




**ముంబై, ఫిబ్రవరి 6:** టెక్ ఉద్యోగులకు మరో చేదు వార్త. గ్లోబల్ ఆర్థిక మాంద్యం భయాలు, ఆదాయాల క్షీణత పలు టెక్ కంపెనీ వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయి. దీంతో ఖర్చుల నియంత్రణలో భాగంగా వేలాది ఉద్యోగులను తొలగిస్తున్నాయి. తాజాగా ఈ జాబితాలో కంప్యూటర్ల సంస్థ డెల్ నిలిచింది. పిసి అమ్మకాలు పడిపోవడంతో ప్రపంచవ్యాప్తంగా దాదాపు 6,650 ఉద్యోగాలను తొలగించనుంది. ఈ మేరకు కంపెనీ ఉద్యోగులను ఇ-మెయిల్ సమాచారం అందించింది. బ్లూమ్‌బెర్గ్ కథనం ప్రకారం, మొత్తం సిబ్బందిలో 5శాతం ఉద్యోగులను ఉద్వాసన పలుకుతోంది. కంపెనీ మార్కెట్ గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోందనీ ఈ అనిశ్చితి భవిష్యత్తులో కూడా కొనసాగుతుందని కో-చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ జెఫ్ క్లార్క్ ఉద్యోగులకు తెలిపారు. కొవిడ్ సంక్షోభం తర్వాత, కంప్యూటర్లు ఇతర హార్డ్‌వేర్ ఉత్పత్తుల డిమాండ్ పెరిగినప్పటికీ, 2022 నాల్గవ త్రైమాసికంలో వ్యక్తిగత కంప్యూటర్ షిప్‌మెంట్‌లు బాగా పడిపోయాయని పరిశ్రమ విశ్లేషకులు అంటున్నారు. ప్రధానంగా డెల్ కంపెనీ అమ్మకాలు భారీగా క్షీణించాయని ఐడిసి పేర్కొంది. తొలగింపుల తర్వాత డెల్ ఉద్యోగుల సంఖ్య కనీసం ఆరేళ్లలో కనిష్టంగా 1,26,300గా ఉంటుందని బ్లూమ్‌బెర్గ్ నివేదించింది. కాగా 2021లో ఇదే కాలంతో పోలిస్తే డెల్ తన పర్సనల్ కంప్యూటర్ షిప్‌మెంట్‌లలో 37శాతంతో అతిపెద్ద క్షీణతను నమోదు చేసింది. డెల్ ఆదాయం దాదాపు 55శాతం పిసిల నుంచే వస్తుంది. ప్రఖ్యాత అకౌంటింగ్ సేవల సంస్థ ప్రైస్‌వాటర్‌హౌస్‌కూపర్స్ తన సేవలను భారీగా విస్తరించాలని నిర్ణయించింది. రానున్న 5యేళ్ల కాలంలో 30వేల కోట్ల ఉద్యోగాలను కల్పించాలని నిర్ణయించింది. ప్రస్తుతం కంపెనీ తన ఉద్యోగుల సంఖ్యను 50వేల నుంచి ఈ చర్య ద్వారా 80వేలకు పెంచుకోవాలని చూస్తోంది. అనేక సంవత్సరాలుగా కంపెనీ ఇండియాలో తన వ్యాపారాన్ని క్రమంగా విస్తరిస్తూ పోతోంది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, ఫిబ్రవరి 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం ప్రతికూలంగా ప్రారంభమైన మార్కెట్లు రోజంతా అదే ధోరణిలో కొనసాగాయి. దీంతో సెన్సెక్స్‌లో ఐదు సెషన్ల వరుస లాభాలకు బ్రేక్ పడింది. అంతర్జాతీ య మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావంచూపాయి. చివరికి సెన్సెక్స్ 334.98 పాయింట్లు క్షీణించి 60,506.90 పాయింట్ల వద్ద నిలిచింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 89.45 పాయింట్లు క్షీణించి 17,764.60 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.72 వద్ద నిలిచింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐటిసి, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎన్‌టిపిసి, నెస్లే ఇండియా, ఎస్‌బిఐ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టాటా స్టీల్, ఇన్ఫోసిస్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్, ఐసిఐసిఐ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, విప్రో, రిలయన్స్, మారుతి సుజుకి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ మినహా అదానీ గ్రూప్‌నకు చెందిన మిగిలిన అన్ని షేర్లు క్షీణించాయి.

## రిటైల్ వాహనాల అమ్మకాలు రయ్..రయ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** ప్రస్తుత యేడాది జనవరి నెలలో భారత వాహన పరిశ్రమలో మెరుగైన అమ్మకాలు నమోదయ్యాయి. ముఖ్యంగా ప్యాసింజర్, ద్విచక్ర, ట్రాక్టర్ విభాగాల్లో విక్రయాలు గణనీయంగా పుంజుకోవడంతో గత నెలలో 14శాతం వృద్ధి నమోదైనట్లు ఆటోమొబైల్స్ డీలర్స్ అసోసియేసన్స్ (ఫాడా) సోమవారం ప్రకటనలో వెల్లడించింది. 2022, జనవరిలో మొత్తం 16.08 లక్షల యూనిట్లతో పోలిస్తే గత నెలలో మొత్తం 18.27 లక్షల యూనిట్ల విక్రయాలు జరిగాయి. ఇక మొత్తం అమ్మకాల్లో ప్యాసింజర్ వాహనాల విభాగం 22శాతం పెరిగి 3.40 లక్షల యూనిట్లు, ద్విచక్ర వాహనాలు 10శాతం పెరిగి 12.65 లక్షలు,త్రీ-వీలర్ రిటైల్ అమ్మకాలు 59శాతం పెరిగి 65,796 యూనిట్లకు పెరిగాయి. కమర్షియల్ వాహనాల విభాగంలో అమ్మకాలు 16శాతం వృద్ధితో 70,853 యూనిట్లుగా పెరిగాయి. ట్రాక్టర్ అమ్మకాలు గత నెలలో 8శాతం పెరిగి 73,156 యూనిట్లకు చేరాయి. గతేడాది జనరిలో మొత్తం 67,764 యూనిట్ల ట్రాక్టర్లు విక్రయించబడ్డాయి. సమీక్షించిన నెలలో మొత్తం రిటైల్ వాహనాల అమ్మకాలు గతేడాది కంటే ఎక్కువగా నమోదయ్యాయి. అయితే 2020, జనవరికి ముందు కొవిడ్ సమయంతో పోలిస్తే ఇంకా 8 శాతం తక్కువగానే ఉన్నాయని ఫాడా అధ్యక్షుడు మనీష్ రాజ్ సింఘానియా అన్నారు. మెరుగైన డిమాండ్, బుకింగ్‌లు, సానుకూల సరఫరా కారణంగా అమ్మకాలు పుంజుకున్నప్పటికీ, ఎంట్రీ-లెవల్ వాహనాలపై కొంత ప్రభావం ఉందని ఆయన తెలిపారు. ఇక ద్విచక్ర వాహనాల అమ్మకాల్లో ఇంకా ఒత్తిడి ఉందని, కానీ గతేడాది కంటే మెరుగైన అమ్మకాలు కొంత ఉత్సాహాన్నిస్తున్నాయని మనీష్ రాజ్ పేర్కొన్నారు.



## 'దమానీ' 28 లగ్జరీ హౌసింగ్ యూనిట్ల కొనుగోలు

**ముంబై, ఫిబ్రవరి 6:** ప్రముఖ ఇన్వెస్టర్ రాకేష్ ఝున్‌ఝున్ వాలా గురువు డీమార్ట్ వ్యవస్థాపకుడు రాధాకిషన్ దమానీ. ఆయన ఏం చేసినా అందుకు వెనుక పెద్ద కారణమే ఉంటుంది. పైగా ఈయన ప్రఖ్యాత స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్ కూడా. తాజాగా ముంబైలో దమానీ 28 లగ్జరీ హౌసింగ్ యూనిట్లను కొనుగోలు చేశారు. సమాచారం ప్రకారం ఇది దేశంలోనే అతిపెద్ద ఆస్తి ఒప్పందాల్లో ఒకటిగా నిలుస్తోంది. కొన్ని రోజుల కిందట కేంద్ర ప్రభుత్వం తన వార్షిక బడ్జెట్ ప్రవేశపెడుతూ లాంగ్ టర్మ్ కేపిటల్ గెయిన్స్ టాక్స్ విషయంలో మార్పులను ప్రకటించింది. దీని ప్రకారం ఏప్రిల్ 1 నుంచి లగ్జరీ ప్రాపర్టీల విక్రయం ద్వారా వచ్చే మూలధన ఆదాయాన్ని తిరిగి పెట్టుబడిగా పెట్టేందుకు గరిష్ట పరిమితిని రూ.10 కోట్లకు పరిమితం చేయడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బయటకు వచ్చిన వివరాల ప్రకారం అదానీ కుటుంబసభ్యులతో పాటు కంపెనీల పేరుపై ఈ ప్రాపర్టీలను కొనుగోలు చేసినట్లు తెలిసింది. ఈ డీల్ ద్వారా 1,82,084 చదరపు అడుగుల కార్పెట్ ఏరియాను దాదాపుగా రూ.1,238 కోట్లు ఖర్చు చేసి కొనుగోలుచేసినట్లు తెలిసింది. మార్చి 31, 2023 నాటికి ఇలాంటి మరిన్ని డీల్స్ వెలుగులోకి రావొచ్చని రియాల్టీ నిపుణులు అంచనా వేస్తున్నాయి. ఇంతకుముందు కూడా రూ.400 కోట్ల విలువైన 7 ఆస్తులను దమానీ కొనుగోలు చేశారు. దమానీ నిర్వహిస్తున్న రిటైల్ వ్యాపారం డీ-మార్ట్ దేశంలోని 11 రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో 11 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో సొంత స్టోర్లను కలిగి ఉంది. దమానీ సొంత ప్రాపర్టీల్లో స్టోర్లను ఏర్పాటు చేస్తుంటారు. ఈ క్రమంలో ఆయన బెంగళూరు, హైదరాబాద్, పుణె, ముంబై వంటి నగరాల్లో రియాల్టీ ప్రాపర్టీలను కూడా కొనుగోలు చేసినట్లు తెలిసింది.




# వాణిజ్యం

## అదానీ డాలర్ బాండ్లకు షాక్

**ముంబై, ఫిబ్రవరి 6:** క్రెడిట్ సూయిస్, సిటీ గ్రూప్ బాటలోనే మరో అంతర్జాతీయ బ్యాంకు అదానీ బాండ్లను అంగీకరించేందుకు విముఖత చూపింది. హిండెన్ బర్గ్ నివేదిక సృష్టిస్తున్న అల్లకల్లోలం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు బ్యాంకు సీనియర్ ఉద్యోగి వెల్లడించారు. బ్రిటన్‌కు చెందిన ప్రఖ్యాత స్టాండర్డ్ చార్టెడ్ బ్యాంకు తాజాగా సంచలన నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం అదానీ గ్రూప్‌కు చెందిన డాలర్ బాండ్లను అంగీకరించడాన్ని నిలిపివేసింది. అయితే ప్రస్తుతం బ్యాంకు తకునకవ ఎక్స్పోజర్ కలిగి ఉన్నట్లు తెలుస్తోంది. బ్యాంకు అదానీ బాండ్లను కొలేటరల్ సెక్యూరిటీలుగా అంగీకరించడాన్ని నిలిపివేయడం తాత్కాలిక నిర్ణయంగా తెలుస్తోంది. ప్రస్తుతం బ్యాంకు తీసుకున్న ఈ చర్యలు కేవలం రక్షణ చర్యల్ల భాగమని, దీని ద్వారా తమ బ్యాంకుతో పాటు ఖాతాదారుల ప్రయోజనాల కోసం తీసుకున్న నిర్ణయంగా తెలుస్తోంది. పరిస్థితులు ప్రస్తుతానికి ప్రతికూలంగా ఉండడంతో విదేశీ బాండ్ల ద్వారా ఫండ్స్ సేకరించాలని ఇటీవల అదానీ గ్రూప్ ఆలోచించినప్పటికీ వెనక్కి తగ్గింది. దీనికి ముందు రూ.20వేల కోట్లతో ఎఫ్‌పిఓ నిర్వ హించి పూర్తిచేసినప్పటికీ, నైతిక బాధ్యతగా వెనక్కి తీసుకుంటున్నట్లు ఇటీవల అదానీ ఒక వీడియో విడుదల చేస్తూ వెల్లడించారు. షేర్లను తాకట్టు పెట్టి తీసుకున్న రుణాల విషయంలో గౌతమ్ అదానీ సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే వీటికి సంబంధించి రూ.7000-రూ.8000 కోట్లను ముందుగానే చెల్లించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇది నిజంగా చాలా పెద్ద నిర్ణయంగా చెప్పుకోవచ్చు. రానున్న 30-45 రోజుల్లో షేర్ల తాకట్టు ద్వారా తీసుకున్న అప్పులను సున్నాకు తీసుకురావాలని అదానీ నిర్ణయించినట్లు సమాచారం. రేటింగ్ ఏజెన్సీలతో సహా అదానీ గ్రూప్ కంపెనీల్లోని పెట్టుబడిదారులు, గవర్నెన్స్ కారణాలపై ఒత్తిడి తీవ్రమవుతుందని ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో మార్కెట్లో షేర్ల ధరల స్థిరీకరణ, అధిక ఒలటాలిటీని తగ్గించేందుకు అదానీ గ్రూప్ చర్యలు చేపడుతోంది. అయితే ఈ ఒలటాలిటీకి సంబంధించిన వ్యవహారాలను నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు ఇటీవల ఆర్‌బిఐ కూడా వెల్లడించింది. సోమవారం కూడా అదానీ కంపెనీ షేర్లు నష్టాల్లోనే కొనసాగాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14